

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-7-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 170 పేజీలు: 10+4 వెల: 6.50



వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ వర్మపై అభిశంసన!

హెచ్-1 బి వీసా జారీలో సవరణలు

5






న్యూఢిల్లీలో అఖిలపక్షభేటీలో కేంద్ర మంత్రులు నడ్డా, కిరణ్ రిజిజు తదితరులు

## నేటి నుంచి వర్షాకాల పార్లమెంటు

### 8 బిల్లులు ఆమోదించే అవకాశం

### సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కేంద్ర మంత్రుల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, జూలై 20:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో ప్రతిపక్షం అధికారపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. ఇరువైపులా వాడివేడిగా విమర్శలుప్రతివిమర్శలతోనే సాగిన క్రమంలో వర్షాకాల సమావేశాలకు ప్రతిపక్షాలు సహకరించాలని మంత్రి జెపినడ్డా కోరారు. అలాగే ఈపార్లమెంటు సమావేశాల్లోనే ఎనిమిది ప్రత్యేక బిల్లులను ఆమోదింపచేసుకునేందుకు ఎన్డీయే పక్షం కసరత్తులుచేస్తుంటే విపక్షాలు మాత్రం తమ అస్త్ర శస్త్రాలను సిద్ధంచేస్తున్నాయి. ఆదివారం కేంద్ర మంత్రి బిజెపి రాజ్యసభా పక్ష నాయకుడు జెపినడ్డా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు పలు అంశాలు లేవనెత్తాయి. బీహార్‌లో కొనసా గుతున్న ఓటర్ల ప్రత్యేక పునఃపరిశీలన ప్రక్రియ >>2

## విజయవంతంగా బోనాలు వేడుకలు

### అధికారులకు సీఎం అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై20:** చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో మొదలైన బోనాల ఉత్సవాలు దేవాదాయ >>2



ఆదివారం పాతబస్తీలోని లాల్‌దర్వాజ ఆలయానికి పోటెత్తిన భక్తజనం



అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న డి.సిఎం భట్టి

## ఆలయాల అభివృద్ధికి రూ.1290 కోట్లు

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (చార్మినార్), జూలై 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల పునరుద్దరణ పనులకు ప్రభుత్వం 1290 కోట్ల రూపాయలు కేటాయించిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.హైదరాబాద్ పాతబస్తీలోని చారిత్రాత్మక లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయాన్ని ఆయన ఆదివారం సందర్శించారు.ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు సందర్భంగా ప్రభుత్వం తరుపున ఆయన అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో కమిటి సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం దేవాలయాల పునరుద్దరణ పనులు >>2



### రాహుల్ సిప్లిగంజ్‌కు కోటి నజరానా

2

మాట నిలబెట్టుకున్న సిఎం రేవంత్

## 31లోగా ఘోష్ కాళేశ్వరం నివేదిక!

### 27న హైదరాబాద్ రాక

**హైదరాబాద్,జూలై 20,ప్రభాతవార్త:** కాళేశ్వరంపై జ్యుడిషియల్ విచారణ పూర్తిచేసిన జస్టిస్ పిసి ఘోష్ ఈనెల 27న హైదరాబాద్‌కు రానున్నట్లు తెలిసింది. జూలై 31లోగా ఆయన తుది నివేదికను రాష్ట్రప్రభుత్వంకు అందజేస్తారని తెలిసింది. జస్టిస్ పిసిఘోష్ ముందు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, మాజీ నీటిపారుదలశాఖ ఆర్థిక శాఖలు నిర్వహించిన హారీష్ రావులు హాజరై వాగ్మూలం ఇచ్చారు. క్యాబినెట్ నిర్ణయం మేరకు తుమ్మడి హట్టి నుంచి మేడిగడ్డ,సుందిళ్ళ, అన్నారంకు ప్రాజెక్టు స్థలం మార్పిడి చేశామని తుమ్మడి హట్టి వద్ద వి ఆకారంలో ప్రాజెక్టును కట్టాల్సి ఉంటుందని ప్రపంచంలో ఇలా వి ఆకారంలో >>2

# వరంగల్‌కు క్రికెట్ స్టేడియం

### క్రీడాపాఠశాల కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన సిఎం రేవంత్

### కడియం శ్రీహరి నేతృత్వంలో సిఎంను కలిసి విన్నవించిన జిల్లా ఎమ్మెల్యేలు

### నగరం మరింత అభివృద్ధికి చర్యలు



ఆదివారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై20:** వరంగల్‌కు తెలంగాణ క్రీడా పాఠశాల, ప్రత్యేక క్రికెట్ స్టేడియంను వీలైనంత తొందరగా మంజూరు చేయాలని కోరుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సారథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్. నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై చర్చించారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్,తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలను స్థాపించడం ద్వారా రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడానికి, క్రీడలను ప్రోత్సహించడానికి విశేష కృషి చేస్తున్నారంటూ సిఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అంతర్జాతీయ, జాతీయ రాష్ట్రస్థాయి క్రీడలలో ప్రాతినిధ్యం వహించిన అనేక మంది క్రీడా దిగ్గజాలు ఉన్నారని, వారిలో చాలా మందికి కేంద్ర ప్రభుత్వం నుండి అర్జున, ద్రోణాచార్య అవార్డులు కూడా లభించాయని సీఎంకు వారు వెల్లడించారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉందని, ఇందులో జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడలు, ఆటలకు సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ స్టేడియం రాష్ట్ర, జిల్లా స్థాయి విద్యార్థులు/ ప్రాంతీయ క్రీడాకారులు వారి సాధారణ శిక్షణ కోసం ఉపయోగించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం వరంగల్ మహా నగరం అన్ని వైపులా విస్తరిస్తూ జనాభా పెరుగుతోందని, కావున ప్రస్తుత స్టేడియం క్రీడాకారుల అవసరాలను తీర్చలేక పోతుందని వివరించారు. అందుకోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేయవలసిన అవసరం ఉందని ఇది విద్యా అభ్యాసం, ప్రత్యేక క్రీడా శిక్షణలు, రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు, అథ్లెట్లపై దృష్టి పెడుతుందని కోరారు. క్రీడా పాఠశాల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ (కుడా) భూమి ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలోని సర్వే. నెం. 325లో 20 ఎకరాల భూమి జాతీయ రహదారి 163కి అనుకోని నగరానికి దగ్గరగా అందుబాటులో ఉందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వరంగల్ ఉత్తర తెలంగాణలో ఒక విద్యా కేంద్రంగా ఉందని, ఇక్కడ ఎన్ఐటి, కాకతీయ విశ్వవిద్యాలయం, డాక్టర్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 3 మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు వంటి అనేక విద్యా సంస్థలు ఉన్నాయని తెలిపారు. క్రీడా రంగంలో క్రికెట్ అత్యంత ప్రాముఖ్యత క్రీడ కావడంతో చాలా మంది యువత, విద్యార్థులు క్రికెట్ ఆడటానికి >>2



## రైతులకు షాక్!

### యూరియా ఉత్పత్తికి బ్రేక్

### రెండు వారాలు నిలిపివేత

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో అసలే రాష్ట్రంలో యూరికొరత రానురాను తీవ్రతరం అవుతోంది. ఇప్పటికే రైతులు యూరియా కోసం కాళ్లరిగేలా వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఆగ్రోస్, ప్రైవేటు వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఎరువుల ఫ్యాక్టరీ రైతులకు షాక్ ఇచ్చే నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతులకు ఇది ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కర్మాగారంలో యూరియా ఉత్పత్తి తాత్కాలికంగా నిలిచిపోనుంది. అమోనియా పైపులైన్‌లో లీకేజీ కారణంగా, కర్మాగారం 15 రోజుల పాటు మూతపడనుంది. దీంతో సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి దెబ్బతిననుంది, ఇది తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రైతులపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది. 15 రోజుల యూరియా ఉత్పత్తి బంద్ కావడంతో రైతులకు మరింత ఇక్కట్లు తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే పలు సవాళ్ల >>2

## హిందీని బలవంతంగా రుద్దితే సహించం

### నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం రానివ్వొద్దు

### జైపూర్‌లో చర్చా కార్యక్రమంలో కెటిఆర్



జైపూర్‌లో ఆదివారం టాక్ జర్నలిజం 9వ ఎడిషన్‌లో ప్రసంగిస్తున్న కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై20:** ఉత్తర భారత దేశ ఎంపీల సంఖ్య ఆధారంగా నిర్ణయించబడే కేంద్రప్రభుత్వం దక్షిణ భారతదేశ ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు అన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు.జైపూర్‌లో జరుగుతున్న టాక్‌జర్నలిజం 9వఎడిషన్ >>2

## 50 ప్రైవేటు డిగ్రీ కాలేజీల మూసివేత?



### 63 కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కాని వైనం

### 957 డిగ్రీ కాలేజీల్లో 1,41,590 అడ్మిషన్లు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 50 కాలేజీలకి పైగా మూతపడనున్నాయి. ఆయా కాలేజీల్లో ఈ ఏడాది డిగ్రీ మొదటి సంవత్సరంలో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదు. ఈ ఏడాది కాదు.. గత ఏడాది కూడా ఈ కాలేజీల్లో ఒక్క సీటు కూడా భర్తీ కానన్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రతి ఏడాది డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) పేరుతో అడ్మిషన్ల ప్రక్రియను చేపడుతున్నారు. గత తొమ్మిదేళ్లుగా డిగ్రీ అడ్మిషన్లను దోస్త్ ద్వారానే చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఏ కాలేజీలో ఎన్ని సీట్లు భర్తీ అయ్యాయనే విషయాన్ని దోస్త్ >>2



## రాష్ట్రవ్యాప్తంగా 2,500 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు

### ప్రభుత్వ నిర్ణయం

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా 2,500 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంటల ఆధారంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యూనిట్లను విస్తరించేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చేవారికి రుణ సదుపాయం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. సీజీటీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఒక్కో ఆగ్రో యూనిట్‌కు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. వ్యవసాయ >>2

# నిండుకుండల్లా రిజర్వాయర్లు

### శ్రీశైలం జలాశయానికి పెరిగిన వరద

### నాగార్జున సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల

### జూరాల 19 గేట్లు ఎత్తివేత



ఆదివారం జూరాల ప్రాజెక్టు 19 గేట్లను ఎత్తివేసిన దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై20:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజుల్లో శ్రీశైలం జలాశయం నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.జూరాల,సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,38,841 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 67,488 క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలంనుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీ నీవా కోసం 1,013క్యూసెక్కులను ఏపీ తీసుకుంటుండగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా1,600 క్యూసెక్కులను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతో పాటు మలప్రభ, ఘటప్రభలు వరద పోటు త్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతిపెరిగింది.ఆల్మట్టి డ్యామ్‌లోకి 94వేల క్యూసెక్కులు చేరుతుండగా.. 90వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా..1.01 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.22 లక్షలక్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. >>2



### రాజమండ్రి జైలుకు ఎంపి మిథున్‌రెడ్డి

### లిక్కర్ స్కాంలో ఆగస్టు 1 దాకా రిమాండ్

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు మిథున్ రెడ్డికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిథున్‌రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు అధికారులు తరలించనున్నారు. ఇప్పటివరకు అరెస్టైన నిందితులను సిట్ ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనుంది. మద్యం కేసులో ఇరువైపు న్యాయవాదుల వాదనలువిన్న అనంతరం న్యాయమూర్తి మిథున్ రెడ్డికి రిమాండ్ విధించారు. సిట్ తరఫున న్యాయవాది కోటేశ్వరరావు వాదనలు వినిపించగా, >>2



అఖిలపక్షభేటీ అనంతరం ఆదివారం న్యూఢిల్లీలో మీడియాతో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

# సభలో అన్నింటికి జవాబిస్తాం

## పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్‌రిజిజు

**న్యూఢిల్లీ,జూలై 20:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు కేంద్రం ప్రయతిస్తుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అందులో భాగంగా ఆపరేషన్ సింధూర్‌తో సహా ప్రతిపక్షాలు లేవనెత్తే అన్ని కీలక అంశాలకు కేంద్రం సమాధానమిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని సైతం ఈ సమావేశాల్లో ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానమిస్తుందన్నారు. పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి అంటే ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం న్యూఢిల్లీలో మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన రాజకీయ పార్టీల నేతలతో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి కిరణ్ రిజిజు విలేకర్లతో మాట్లాడుతూ ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. ఆపరేషన్ సింధూర్ నిలిపివేయడానికి తానే కారణమంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పలుమార్లు స్వయంగా ప్రకటించారు. ఈ అంశంపై సైతం సభలో చర్చిస్తామని వెల్లడించారు.

# విజయవంతంగా బోనాలు వేడుకలు

>> శాఖ, ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో నెల రోజుల పాటు జరిగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అన్నారు. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ గడ్డమీద నుంచి ప్రపంచానికి ప్రదర్శితం అవుతుందన్నారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బోనాల జాతరతో రాష్ట్రమంతటా ఆధ్యాత్మకత ఉట్టిపడిందన్నారు. గోల్కొండలో మొదటి బోనంతో ప్రారంభమైన ఆషాఢ బోనాల జాతర లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బోనం సమర్పించడంతో బోనాల ఘటం ముగుస్తుందన్నారు. బోనాల ఉత్సవాలు విజయంతం కావడానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

**నేడు అమ్మవారి ఘటం ఊరేగింపు**

హైదరాబాద్ మహానగరంలో ఆషాఢ మాస బోనాల వేడుకలు ఈ సంవత్సరం జూన్ 26న గోల్కొండ కోటలోని శ్రీ జగదంబిక అమ్మవారి ఆలయంలో బంగారు బోనంతో ప్రారంభం కాగా ఆదివారం సింహవాహిని బోన సమర్పణతో ముగిశాయి.అయితే బోనాల అనంతరం,జులై 21న హంపి నుండి తీసుకొచ్చిన లక్ష్మీఏనుగుపై అమ్మవారి ఘటం ఊరేగింపు డప్పు నృత్యాలు,పోతరాజు ప్రదర్శనలతో వైభవంగా జరగనుంది.ఇందుకోసం రాష్ట్ర దేవదాయశాఖ అధికారులు సకల ఏర్పాటు చేశారు.చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలిబోనం సమర్పించడంతో జంటనగరాల్లో మొదలైన బోనాలఉత్సవాలు దేవాదాయ శాఖ,ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో నెల రోజుల పాటు జరిగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అని ఆమె అభిప్రాయపడ్డారు.ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత,బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ గడ్డమీద నుంచి ప్రపంచానికి ప్రదర్శితం అవుతుందన్నారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బోనాల జాతరతో రాష్ట్రమంతటా ఆధ్యాత్మకత ఉట్టిపడిందనీ వివరించారు.గోల్కొండలో మొదటి బోనంతో ప్రారంభమైన ఆషాఢ బోనాల జాతర లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బోనం సమర్పించడంతో బోనాల ఘటం ముగుస్తుందనీ గుర్తు చేశారు.కాగా,బోనాల ఉత్సవాలు విజయంతం కావడానికి కృషి చేసిన దేవాదాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఇతర శాఖల అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గత సంవత్సరం కంటే ఈసారి బోనాలకు అధిక నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ ఇన్చార్జి మినిస్టర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జైలుకు ఎంపి మిథున్‌రెడ్డి

>> మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు. తొలుత వైద్యపరీక్షల అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ముందుకు వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ప్రవేశపెట్టారు. మద్యం కేసులో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు జడ్జి ముందు హాజరుపర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ అధికారులు కోర్టుకు నివేదించారు. సెక్షన్ 409, 420, 120 (బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మిథున్‌రెడ్డికి రిమాండ్ విధించాలని సిట్ తరఫు న్యాయవాదులు కోరారు. మద్యం కేసు మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదించారు.ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై గ్రౌండ్ ఆఫ్ అరెస్ట్‌లో సిట్ కీలక అంశాలు పేర్కొంది. మద్యం కేసులో మిథున్‌రెడ్డి నేరం చేసినట్టు ప్రాథమికంగా గుర్తించామని, మద్యం కేసు మొదలు నుంచి అమలు వరకు మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారు అని తెలిపింది. సత్యప్రసాద్‌కు నాన్ కేడర్ ఐఏఎస్‌గా పదోన్నతి ఇస్తామని కుట్ర అమలు చేయించారని, మద్యం కేసులో ప్రభుత్వ ఉద్యోగి సత్యప్రసాద్ ఏ3గా ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చినట్లు సిట్ వెల్లడించింది.

మద్యం స్కామ్ అమలు కోసమే సత్యప్రసాద్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారన్న సిట్, ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్‌లను మిథున్‌రెడ్డి నేరుగా ప్రభావితం చేసినట్లు సిట్ పేర్కొంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో కీలక బాధ్యతల్లో ఇద్దరు అధికారులూ ఉన్నారని, రాష్ట్ర ఆదాయానికి భారీ నష్టం చేకూరేలా మిథున్‌రెడ్డి సూచనలు చేశారని కోర్టు దృష్టికి సిట్ తీసుకొచ్చింది.

ఈ కేసులో నిందితుడు మిథున్‌రెడ్డి మూడుసార్లు ఎంపీగా, ప్యానెల్ స్పీకర్‌గానూ పనిచేశారని ఆయన తరఫు లాయర్లు వాదించారు. మిథున్‌రెడ్డి అరెస్టు విషయంలో స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదన్నారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ కోరారు. గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ న్యాయవాదులు కోరారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున సబ్ జైలులో రిమాండ్ ఇవ్వాలంటూ సిట్ లాయర్లు కోర్టుకు తెలిపారు.

# రాహుల్ సిప్లిగంజ్‌కు కోటి నజరానా

## మాట నిలబెట్టుకున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై20:** సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది.పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్.ఆర్.ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంత ర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ముఖ్యమంత్రి ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి పీసీసీ అధ్యక్షుడి హోదాలో రాహుల్ సిప్లిగంజ్ కు పది లక్షల ఆర్థిక సాయం ప్రకటిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్ ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆమేరకు ఆదివారం పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు నజరానా ప్రకటించారు.ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి రాహుల్ సిప్లిగంజ్ ధన్యవాదాలు తెలిపారు.

# కాళేశ్వరం నివేదిక!

>> ప్రాజెక్టు నిర్మాణం చేసిన విధానంలేదని వారు జస్టిస్‌కు వివరించారు. అంతేకాకుండా మహారాష్ట్రంలోవైల్డ్‌లైఫ్ అభయారణ్యం కూడా ఉండటంతో ప్రాజెక్టు స్థల మార్పిడిచేశామని వివరించారు. ప్రస్తుతం పిసిఘోష్ ఇచ్చే నివేదకిపై అందరు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

# ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు

>> ఉత్పత్తులు సమృద్ధిగా లభించే ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. రెండేండ్లలో వీటిని నిర్మించేలా ప్లాన్ చేస్తున్నారు. ఆయా జిల్లాల్లో పంటల ఆధారంగా ఆగ్రో పరిశ్రమ స్థాపనకు ఆఫీసర్లు ప్రతిపాదనలు రెడీ చేశారు. ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది సెమీఅరిడ్ ట్రాపిక్స్) సాంకేతిక సహకారంతో యూనిట్లు ఏర్పాటు చేయనున్నది. ఆగ్రో ప్రాసెసింగ్యూనిట్ల ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన ఫైల్ సీఎం రేవంత్ రెడ్డి చెంతకు చేరింది. అక్కడి నుంచి అనుమతులు రాగానే యూనిట్ల ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణతోపాటు ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ తదితర కార్యకలాపాలను నిర్వహించనుంది. ఇక్రిశాట్ సాంకేతిక సహకారంతో యూనిట్ల ఏర్పాటు, ఆధునిక ప్రాసెసింగ్ టెక్నాలజీ, నాణ్యత, ఉత్పత్తులు తదితర అంశాలపై ట్రైనింగ్ ఇవ్వనున్నారు.

## వారం - వర్జ్యం

21-07-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి ఉ.9.39
రోహిణి రా.9.07
వర్జ్యం : రా.2.19-3.49
దు.ము.12.40-1.32, 2)ము.3.16-4.08
శుభసమయం: ఉ.9.15-10.00, సా.6.45-7.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల సాయంతో పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి.

**వృషభం :** వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి. ఎంత కష్టించినా ఫలితం ఉండదు.

**మిథునం:** సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా వుంటుంది.

**కర్కాటకం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి రావు. తొందరపాటు నిర్ణయాలు వద్దు.

**సింహం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కన్య :** నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సంతానం నాకు సాంకేతికావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. కళా, రాజకీయరంగాలలో వారికి అనుకోని అవకాశాలు పొందుతారు.

**మకరం:** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**కుంభం:** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో పాల్గొంటారు. నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

**మీనం :** వాహనాల విషయాలలో మెలకువ ఉండండి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురైనా చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హిందీని బలవంతంగా రుద్దితే సహించం

>> చర్చ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మంద బలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని స్పష్టం చేశారు.దేశానికి ఒక జాతీయభాష ఉండాల్సిన అవసరం లేదు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి దేశం అద్భుతంగా పురోగమిస్తుంది. ఇప్పుడు అవసరం లేదు. మందబలం, అధికారం ఉన్నాయన్న అహంకారంతో బలవంతంగా హిందిని రుద్దుతామంటే ఒప్పుకునేది లేదు.ప్రతి 250 కిలోమీటర్లకు మనదేశంలో భాషా, సంస్కృతి,ఆహారం,వేషభాషలు మారుతాయి. ఈ విషయంలో యూరప్ కు ఇండియాకు చాలా దగ్గర పోలికలు ఉన్నాయి. మన మధ్య ఎన్ని వైరుధ్యాలు ఉన్నా మనం ఇంకా కలిసే ఉన్నాము.ప్రజలు మాట్లాడని భాషలు కాలక్రమంలో కనుమరుగు అవుతాయి ప్రపంచంలోని చాలా దేశాల్లో ఇంగ్లీష్ ని మాట్లాడుతారు. ఇంగ్లీష్ తోనే అపార అవకాశాలు దొరుకుతాయి. కేవలం హిందీ నేర్చుకొని అమెరికా ఇంగ్లాండ్ లాంటి దేశాలకు వెళ్లి మనం ఏం చేయగలం అని ప్రశ్నించారు. బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల సర్వే పై స్పందించిన కేటీఆర్, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండియాలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదు అన్నారు. బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణ ఇది మొదటిసారి కాదు. అయితే ఈసారి మాత్రం తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయని, భారత ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది? అని ప్రశ్నించారు. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన,నిరసన తెలపనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దని పేర్కొన్నారు.

ప్రతి రాష్ట్రానికి ఉన్న జనసంఖ్య ఆధారంగా పార్లమెంటులో ఆ రాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో గతంలో పునర్విభజన జరిగేది. అందుకే గతంలో ప్రతి 10 సంవత్సరాలకు జనగణన,ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగేది.అయితే జనాభా విపరీతంగా పెరగడం కారణంగా 1971 లో రాజ్యాంగ సవరణ చేసి భారత పార్లమెంటు స్థానాలను 543 దగ్గర ఫ్రీజ్ చేశారు. 30 సంవత్సరాల తర్వాత మళ్లీ నియోజకవర్గ పునర్విభజన చేస్తామన్నారు. ఈలోపు ఫ్యామిలీ ప్లానింగ్ అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దానికి అనుగుణంగా దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణలో పకడ్బందీగా అమలు చేశారు. అందుకే 1948లో 26 శాతంగా ఉన్న సౌత్ ఇండియా పాపులేషన్ 19 శాతానికి తగ్గింది. కానీ ఉత్తర భారత దేశంలో ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయకపోవడం వల్ల ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో 1950 నుంచి ఇప్పటివరకు 239 శాతం జనాభా పెరిగింది. అదే కేరళాలో 69 శాతం మాత్రమే జనాభా పెరిగింది. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యామిలీ ప్లానింగ్ ను అద్భుతంగా అమలుపరిచిన కేరళ లాంటి దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తక్కువ సీట్లు కేటాయిస్తామని అనడం అన్యాయం కాదా? అని ప్రశ్నించారు.ఉత్తరప్రదేశ్ లాంటి ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయని రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యాన్ని పెంచి దక్షిణాదికి తగ్గిస్తామనడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు.నియోజకవర్గాల పునర్విభజనలో జరుగుతున్న అన్యాయంపై తెలంగాణ కాంగ్రెస్‌తో పాటు బిఆర్ఎస్ కూడా ఒకే అభిప్రాయంతో ఉంది. మొన్న చెన్నైలో జరిగిన సమావేశంలో ఒకే అభిప్రాయాన్ని మేము వ్యక్తం చేసామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ముందుగా అందుబాటులో ఉండేది ఎమ్మెల్యేనే. అందుకే ఎమ్మెల్యే స్థానాలను పెంచాలన్నదే మా పార్టీ అభిప్రాయం.ఇప్పుడున్న ఎంపీ స్థానాలని అలానే కొనసాగించాలని చెప్పారు.

ఉత్తర భారత దేశంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ అంటే నాకు అభిమానం. దక్షిణ భారతదేశం నుంచి శశిధరూర్‌కి మంచి భవిష్యత్తు ఉంది. అయితే కొన్ని రోజుల నుంచి అతని రాజకీయాలు కొంత గందరగోళంగా ఉన్నాయి. అతను కాషాయీకరణ చెందుతున్నాడని పేర్కొన్నారు.

# 50 ప్రైవేటు డిగ్రీ కాలేజీల మూసివేత?

>> అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ ఏడాది కూడా 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దోస్త్-2025 ద్వారా అడ్మిషన్లను చేపట్టారు. మొత్తం మూడు విడతల్లో సీట్ల కేటాయింపును చేపట్టడమే కాకుండా చివరిగా ఇంట్రా కాలేజీల స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేపట్టిన తరువాత విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టింగ్ చేశారు. విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టింగ్ చేసిన తరువాత అడ్మిషన్ల ప్రక్రియను పరిశీలించిన అధికారులు.. రాష్ట్రంలోని 64 డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని ప్రకటించారు. వాటిలో 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉండగా.. ఒక్కటి మాత్రం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉంది. మొత్తం 64 డిగ్రీ కాలేజీల్లో 20,260 సీట్లు ఉన్నాయి. 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఈ ఏడాది ఒక్క అడ్మిషన్ కూడా జరగలేదు. వీటిలో సుమారు 50కి పైగా డిగ్రీ కాలేజీల్లో గత ఏడాది కూడా అడ్మిషన్లు జరగలేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఈ 50కిపైగా ప్రైవేటు డిగ్రీ కాలేజీలను మూసివేసేందుకు కాలేజీ యాజమాన్యాలు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. గత ఏడాది అడ్మిషన్లు జరగకపోవడం.. ఈ ఏడాది అడ్మిషన్లు రాకపోవడంతో 2022-23లో చేరిన విద్యార్థులు ఈ ఏడాదితో డిగ్రీ పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది నుంచి కాలేజీలను మూసివేయాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. 2014 నుంచి రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీల మూసివేత కొనసాగుతూనే ఉంది. 2014లో సుమారు 1100 వరకు ఉన్న కాలేజీలు మూతపడుతూ వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 900కి పడిపోయాయి. గత ఏడాది, ఈ ఏడాది అడ్మిషన్లు రాని కాలేజీలు మూతపడనున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న 676 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు కొనసాగుతుండగా వాటిలో సుమారు 3లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. 3 లక్షల సీట్లలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యే సరికి సుమారు 80వేల అడ్మిషన్లు పూర్తయినట్టు అధికారులుప్రకటించిన లెక్కలనుబట్టి తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలు 957 ఉన్నాయని వాటిలో 4,36,947 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 1,41,590 సీట్లు భర్తీ అయినట్టు దోస్త్ అధికారులు ప్రకటించారు.



యుపిలోని ప్రయాగ్‌రాజ్‌లో భారీ వర్షాల కారణంగా గంగా నది ఉప్పొంగడంతో ఆదివారం పాక్షికంగా మునిగిన బడే హనుమాన్ ఆలయం

# నేటి నుంచి వర్షాకాల పార్లమెంటు

>> (ఎస్ఐఆర్), పహల్గాం ఉగ్రదాడి, భారత్ పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సహా పలు అంశాలను ప్రస్తావించాయి. కాంగ్రెస్,బిజెపి, ఆప్, సహా పలు రాజకీయ పార్టీల నాయకులు హాజర య్యారు. ఈ క్రమంలో సభ సజావుగా సాగడానికి సహకరించాలని విపక్ష పార్టీలను కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. బీహార్‌లో ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) తాలుకు పోల్ స్కామ్, భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల గురించి వివరణ వంటి అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తినట్లు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికలకు మాత్రమేనని, ఆప్ సొంతంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి, బీహార్‌లో ఎస్ఐఆర్, భారత్ పాక్ మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు తదితర అంశాలను అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ లేవనెత్తిందని ఆ పార్టీ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. కాంగ్రెస్ లేవనెత్తిన కీలక అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంటులో ప్రకటన ఇవ్వాలని కోరామన్నారు. ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని బిజెడి ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు. ఒడిశాలో బిజెపి సర్కార్ శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లు కనిపిస్తోంది. అఖిల పక్ష సమావేశానికి కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గోగోయ్, కె. సురేశ్, జైరాం రమేశ్, శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే, కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్, ఎన్ సీపీ (ఎస్ పీ) ఎంపీ సుప్రియా సూలే, బీజేపీ నేత రవి కిషన్ సహా మరికొందరు నాయకులు అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఎస్ పీ, వైసీపీ, జేడీయూ, ఏఐఏడీఎంకే, సీపీఎం, డీఎంకే ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ఎంపీ మహువా మాఝి అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు.

రాబోయే వర్షాకాల సమావేశాల్లో, మణిపుర్ జీఎస్టీ (సవరణ) బిల్లు 2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఐఐఎం (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు, 2025, జియో హెరిటేజ్ సైట్స్ అండ్ జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు 2025, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు సహా పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని అధికార పక్షం యోచిస్తోంది.

# నిండుకుండల్లా రిజర్వాయర్లు

>> తుంగభద్ర డ్యామ్‌కు వస్తున్న 39,339 క్యూసెక్కుల వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు. శ్రీశైల జలాశయం ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు అధికారులు తెలిపిన లెక్కల వివరాల ప్రకారం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం జలాశయంలో 882.70 అడుగులు ఉన్నాయి. జలాశయంలో నీటి సామర్థం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో నీటి సామర్థం 202.9673 టీఎంసీలుగా నమోదయి ఉంది. విద్యుత్ ఉత్పత్తికి కుడి ఎడమల నుంచి 67,488 క్యూసెక్కుల నీటిని సాగరకు విడుదల చేస్తున్నారు. ఏపీ జల విద్యుత్ కోసం32,173 క్యూసెక్కుల నీటిని వాడుతుండగా, తెలంగాణ ప్రాంతం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కోసం వినియోగిస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్ఎస్‌పి అధికారులు ఆదివారం ఉదయం ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్ జలాశయం నీటిమట్టం 565 అడుగులకు చేరుకోవడంతో అధికారులు తాగు నీటి అవసరాల కోసం 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. క్రమంగా 2 వేల క్యూసెక్కులకు పెంచుతూ నీటి విడుదల కొనసాగించనున్నారు. ఎడమ కాలువ కింద ఆయకట్టు రైతులు నీటి విడుదల కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్నారు. తాగునీటి కోసమే కాకుండా పంటలకు సాగు నీటిని విడుదల చేయాలని ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**జూరాల 19 గేట్లు ఎత్తివేత**

జూరాల ప్రాజెక్టుకు ఎగువ జలాశయాల నుంచి భారీగా వరద వస్తుండడంతో అధికారులు ప్రాజెక్టు 19 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఆదివారం జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.07 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తోంది. అందులో స్పిల్ వే ద్వారా 74,081 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,464 క్యూసెక్కులు వరద నీటిని వినియోగిస్తున్నారు. దీంతో పాటు ఆయకట్టుపై ఆధారపడిన నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, కుడి, ఎడమ కాలువలకు భీమా లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై20:** మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరి సుధాకర్ ఆదివారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దుల్కర్ సల్మాన్‌ను శాలువా కప్పి సత్కరించారు. అనంతరం కాసేపు ముచ్చటించారు. దుల్కర్ సల్మాన్ తెలుగు చిత్ర పరిశ్రమలో మహానటి, ఖీసీతారామం, లక్కీ భాస్కర్ వంటి స్ట్రయిట్ చిత్రాలతో గుర్తింపు పొందారు. ఇందులో మహానటి, సీతారామం స్వప్నదత్ నిర్మాతగా వైజయంతీ మూవీస్ బ్యానర్ పైనే వచ్చాయి. ప్రస్తుతం దుల్కర్ కాంత, ఆకాశంలో ఒక తార అనే చిత్రాల్లో నటిస్తున్నారు. కాంత చిత్రాన్ని రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సంస్థ నిర్మిస్తోంది.

## ఆలయాల అభివృద్ధికి రూ.1290 కోట్లు

>> కోసం 1290 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు.హైదరాబాద్ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా తెలంగాణ బోనాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉండటంతో ప్రభుత్వం 20 కోట్ల నిధులు మంజూరు చేసి హైదరాబాద్‌లో బోనాలను వైభవోపేతంగా నిర్వహించుకుంటున్నామని ఆయన తెలియజేశారు.పాతబస్తీ అభివృద్ధికి అలాగే లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు ఉండాలని,రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సుభిక్షంగా ముందుకు వెళ్లాలని,ప్రభుత్వం ఒక విజన్‌తో పని చేస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వరంగల్‌కు క్రికెట్ స్టేడియం

>> ఆసక్తి చూపుతున్నారని, వరంగల్‌లో ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని యువత, విద్యార్థుల నుండి డిమాండ్ ఉందని తెలిపారు. వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, అందులో భాగంగానే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విమానాశ్రయం, ఇన్నర్ రింగ్ రోడ్, ఓఆర్ఆర్, మెగా టెక్స్‌టైల్ పార్క్ మొదలైన వాటికి భారీ నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే వరంగల్ నగరంలో ప్రత్యేక క్రికెట్ స్టేడియం మంజూరు చేస్తే వరంగల్ మహా నగరానికి మనిహారంగా మారుతుందని కోరారు. హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ఉన్నికిచెర్ల గ్రామంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన 30 ఎకరాల ప్రభుత్వ (కుడా) భూమి అందుబాటులో ఉందని, ఇది జాతీయ రహదారి 163కి ఆనుకుని ఉందని తెలియజేశారు. కాగా, వరంగల్ మ్మెల్యేల బృందం చేసిన విజ్ఞప్తులపై సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత శాఖ సెక్రెటరీకి ఫోన్ చేసి వరంగల్ నగరంలో తెలంగాణ క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలించి అందుకు అవసరమైన విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ నగరాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేసేందుకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, అతి త్వరలో క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందుకు ఎమ్మెల్యేల బృందం సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు షాక్!

>> ఎదుర్కొంటున్న రైతులకు, ఈ ఎరువుల కొరత కొత్త తలనొప్పిగా మారనుంది. కాగా రామగుండం ప్లాంట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు భారీ ఎత్తున యూరియాను సరఫరా చేస్తుంది. పైపులలో లీకేజీని సరిచేయడానికి ప్లాంట్‌ను 15 రోజుల పాటు మూసివేసి మరమ్మతులు చేపట్టాలని యాజమాన్యం నిర్ణయించింది. రైతులపై ప్రభావం వర్షాకాలం సమయంలో పంటల పెరుగుదలకు యూరియా అత్యవసరం. ఇలాంటి కీలక సమయంలో ఉత్పత్తి నిలిచిపోవడం వల్ల రైతులు ఎరువుల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. బ్లాక్ మార్కెట్ దందా పెరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం తక్షణమే జోక్యం చేసుకుని సరఫరాను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాగా గతేడాది రామగుండం ఎరువుల కర్మాగారంలో 11.94లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగితే రాష్ట్రానికే 4.68లక్షల టన్నులు సరఫరా చేసింది. మిగతా యూరియాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేశారు. రామగుండం షట్‌డౌన్‌తో ఉత్పత్తి నిలిపి వేయడంతో వ్యవసాయశాఖలో కొంత టెన్షన్ మొదలైంది. ఆర్ఎఫ్‌సీఎల్ ప్రతీ నెల 1.35లక్షల టన్నుల ఉత్పత్తి చేస్తుంది. అందులో నుంచి 45 శాతం తెలంగాణ అవసరాలకు యూరియాను వినియోగిస్తారు. సాధారణంగా ఏప్రిల్‌లో షట్‌డౌన్ చేసుకున్నా మే మాసంలో ఉత్పత్తి జరుగుతుంది కనుక వర్షాకాల సీజన్‌కు యూరియా అందుతుంది. ఈసారి మేలో షట్‌డౌన్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి అయ్యే యూరియాపై ఆశలు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది. మే నెల ప్రారంభం నుంచి 10వేల టన్నులు రాష్ట్రానికి సరఫరా చేశారు. రాష్ట్ర అవసరాలను బట్టి 20వేల నుంచి 35వేల టన్నులు ఆర్ఎఫ్‌సీఎల్‌కు టార్గెట్ పెట్టారు. ఈ పరిస్థితిలో రామగుండం మూత పడితే యూరియాకు మరింత సమస్య ఏర్పడనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.



# కేరళలో రోబో టీచర్

## దేశంలోనే మొదటిసారి

**తిరువనంతపురం, జూలై 20:** ఆధునిక టెక్నాలజీలో కేరళ మరింత ముందడుగేసింది. కేరళ విద్యా శాఖ ఈ విభాగంలో అగ్రగామిగా నిలిచింది. దేశంలో మొట్టమొదటి కృత్రిమ మేధ అంటే ఎఐ టీచర్ 'ఐరిస్'ను స్కూలు తరగతుల్లో ప్రవేశపెట్టింది. ఎఐ తొలిటీచర్‌ను విజయవంతంగా ప్రవేశపెట్టిన తొలిరాష్ట్రంగా కేరళ రికార్డు నమోదు చేసింది. మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఎఐ రోబో ఐరిస్‌ను రూపొందించింది. విద్యారంగంలో కృత్రిమ మేధస్సును ప్రవేశపెట్టడమే ఈ రోబో క్లాసుల లక్ష్యమని విద్యా శాఖ ప్రకటించింది. తిరువనంతపురంలోని కెటిసిటి మాధ్యమిక పాఠశాలలో ఈ ఐరిస్ రోబోను ఆవిష్కరించారు. విద్యార్థులకు అభ్యాసన శక్తి మరింత పెంపొందించేదిశగా ఈ ఎఐ రోబో పనిచేస్తుందని ఉపాధ్యాయులు చెప్పారు. ఐరిస్‌తో తాము విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చామని మేకర్స్ ల్యాబక్ విడియో విడుదల చేసింది. ఇదే విడియోలో ఐరిస్ చర్చాగోష్టి సామర్థ్యాలను కూడా చూపించారు. ఐరిస్ రోబో ప్రతి ఒక్క విద్యార్థితో కరచాలనం చేయడం నుంచి వారు అడిగిన సందేహాలను కూడా నివృత్తి చేసింది. అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రాజెక్టును గతంలో నీతి ఆయోగ్ కార్యాచరణకు తెచ్చింది. ఈ ప్రాజెక్టు పరిధిలోనే కెటిసిటి విద్యాసంస్థ ఐరిస్ రోబోను రూపొందించి ఆవిష్కరించింది. సంక్లిష్ట ప్రశ్నలకు సైతం పరిష్కారాలిస్తోంది. మూడు భాషల్లో స్పందిస్తున్న ఐరిస్ ప్రతి ఒక్క విద్యార్థికి ప్రత్యేక అభ్యాస శిక్షణ కూడా ఇస్తుంది. వాయిస్ అసిస్టెన్స్, ఇంటరాక్టివ్ లెర్నింగ్ మాడ్యూల్స్ వంటి వాటితో తరగతి గదులకు అమూల్యమైన ఆస్తిగా భావించేటట్లు రూపొందించారు. రోబో కంటే ఐరిస్ ఎక్కువేనని మేకర్‌ల్యాబ్స్ చెపుతోంది. విద్యారంగ వాతావరణానికి అనుగుణంగానే ముఖాముఖి వాయిస్ అసిస్టెంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. రోబోటిక్స్, జెనరేటివ్ ఐఎ టెక్నాలజీస్‌తో ఈ ఐరిస్‌ను రూపొందించినట్లు వెల్లడించింది. ఐరిస్ నిరంతరాయంగా తన పరితీరును ప్రదర్శించడంతో స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. ఇంటెల్ ప్రాసెసర్, డెడికేటర్ కోప్రాసెసర్‌లతో ఉన్న ఈ రోబో ఉత్కంఠభరితమైన అభ్యాస అనుభవాలను నేర్పిస్తుందని మేకర్‌ల్యాబ్స్ వెల్లడించింది.

# మహిళలకు మరో తీపికబురు

## ల్యాండ్ రిజిస్ట్రేషన్లలో స్టాంప్‌డ్యూటీ తగ్గింపు

## కొత్త చట్టసవరణ తర్వాతే అంటున్న అధికారులు

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో స్టాంప్ సవరణ బిల్లు2025ను తీసుకురానుంది. దీని ద్వారా భూముల ధరలు సవరించ బడతాయి. మహిళలకు స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక తగ్గింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆస్తి విలువలో 6 స్టాంప్ డ్యూటీగా విధించే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు 0.5 , బదిలీ సుంకం 1.5 గా ఉండనున్నాయి. ఈ నిర్ణయం మహిళా సాధికారతకు, రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతకు దోహదపడుతుందని భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే లక్ష్యంతో త్వరలో కొత్త స్టాంప్ సవరణ బిల్లు2025ను తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఈ బిల్లులో భాగంగా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించారు. ఈ నిర్ణయాల మధ్య, మహిళలకు ప్రత్యేకంగా స్టాంప్ డ్యూటీలో తగ్గింపు ఇవ్వాలని ప్రభుత్వం ఒక సంచలనాత్మక తీర్మానం చేసింది. ఇది మహిళా సాధికారతకు, వారి ఆర్థిక భద్రతకు దోహదపడుతుందని భావిస్తున్నారు. కొత్త స్టాంప్ సవరణ బిల్లు2025 అమల్లోకి వస్తే.. స్టాంపు డ్యూటీ ఆస్తి విలువలో 6 శాతంగా విధించే అవకాశం ఉంది. ఈ మొత్తంలో రిజిస్ట్రేషన్, బదలీ ఛార్జీలు కూడా చేర్చబడతాయి. ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలో ఆస్తి విలువలో 0.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీ లు వసూలు చేయ నున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా.. ఆస్తి ఇతరుల పేరిట బదిలీ చేసినప్పుడు, ఆస్తి విలువలో 1.5 శాతం బదిలీ సుంకం చెల్లించేలా చట్టంలో పొందుపరచనున్నారు. ఈ మార్పులు రియల్ ఎస్టేట్ రంగానికి, సాధారణ ప్రజలకు స్పష్టతను, స్థిరత్వాన్ని ఇస్తాయని అంచనా. ఈ నూతన విధానం ద్వారా మహిళలకు స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక రాయితీ లభించడం ఒక విప్లవాత్మక చర్యగా భావించవచ్చు. ఇది మహిళలు ఆస్తులను తమ పేరు మీద రిజిస్టర్ చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. తద్వారా వారికి ఆర్థిక భద్రతను, సామాజిక గుర్తింపును అందిస్తుంది. కుటుంబంలో మహిళల ప్రాధాన్యతను పెంచడంతో పాటు, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఇది అద్దం పడుతుంది. ఈ బిల్లు ద్వారా భూముల విలువలు వాస్తవ మార్కెట్‌కు దగ్గరగా వస్తాయి. ఇది రియల్ ఎస్టేట్ లావాదేవీలలో పారదర్శకతను పెంచుతుంది. అలాగే.. ప్రభుత్వానికి కూడా గణనీయమైన రెవెన్యూ సమకూరుతుంది. ఈ సంస్కరణలు తెలంగాణలో మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తాయి. అయితే ఇది చట్ట సవరణ తర్వాతే కుదురుతుందని అధికారులు చెబుతున్నారు. అంతే కాకుండా ఇది దీర్ఘకాలికంగా సానుకూల ప్రభావాలను చూపుతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# యూపిలో డ్రోన్ల కదలికలతో భయాందోళనలు

## రాత్రివేళ బులంద్‌షహార్ జిల్లా జైలుపై ఎగిరిన డ్రోన్

**లక్నో, జూలై 20:** ఉత్తరప్రదేశ్‌లో డ్రోన్ల కదలికలు స్థానికుల్లో భయాందోళనలను రేకెత్తించాయి. బులంద్‌షహార్ జిల్లా జైలు పైన ఒక డ్రోన్ ఎగురుతూ కనిపించడంతో ఈ భయాలు మరింత తీవ్రమయ్యాయి. శుక్రవారం సాయంత్రం జైలు పైన డ్రోన్ ఎగురుతూ కనిపించిన కొన్ని గంటల్లోనే దాని వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

దీంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి, డ్రోన్‌ను ఎగరేసిన భూపేంద్ర సింగ్ (25) అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అనధికారికంగా డ్రోన్ ఎగరేయడం, ఫోటోగ్రఫీ నిషేధిత ప్రాంతంలో వీడియో తీయడం వంటి ఆరోపణలపై అతడిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్క) సెక్షన్ 223, 351(1), ఐటీ చట్టం, జైలు చట్టం, క్రిమినల్ లా (సవరణ) చట్టం కింద కేసు నమోదు చేశారు. బిజ్నోర్, మొరాదాబాద్, అమ్రోహా వంటి జిల్లాల్లో కూడా రాత్రివేళల్లో వింత కాంతులు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ డ్రోన్లు దొంగతనాలకు సంబంధించినవి కావచ్చనే అనుమానంతో గ్రామస్తులు రాత్రిపూట గస్తీలు నిర్వహిస్తున్నారు.

సియోహారా (బిజ్నోర్)లో గ్రామస్తులు టార్చిలైట్లతో రాత్రంతా కాపలా కాస్తున్నారు. చాజ్లాట్ (మొరాదాబాద్)లో ఒక వ్యక్తి ఆకాశంలోకి కాల్పులు జరిపాడు. బుఖారీపూర్‌లో డ్రోన్ కనిపించిన కొన్ని గంటల్లో ఒక ఈరిక్షా బ్యాటరీ మాయమైంది. బిజ్నోర్ ఎస్పీ సంజీవ్ వాజ్‌పేయీ మాట్లాడుతూ, రాత్రి గస్తీలను పెంచామని, స్థానికంగా డ్రోన్‌ల విక్రయాలను గమనిస్తున్నామని వెల్లడించారు. సోషల్ మీడియాలో వీడియోలను పరిశీలిస్తున్నామని తెలిపారు. కొంతమంది కేవలం కొంటెతనంతో ఇలా డ్రోన్లు ఎగరేస్తుండవచ్చనికూడా అన్నారు. జైలు ఘటన తప్ప, మరే ఇతర ఘటనలోనూ డ్రోన్ పైలట్లను గుర్తించలేదు, లేదా డ్రోన్లను స్వాధీనం చేసుకోలేదు.

అయినప్పటికీ, గ్రామాల్లో జనం ఆకాశం వైపు జాగ్రత్తగా చూస్తూనే ఉన్నారు. గ్రామస్తులు టార్చిలైట్లు, రాళ్లు, కర్రలతో డ్రోన్లను తరిమికొడుతున్నారు. చాలా ఊళ్లలో గ్రామస్తులు గంటల తరబడి ఇళ్ల పైకప్పులపై కాపలా కాయడం వంటి దృశ్యాలకు కనిపిస్తున్నాయి. పోలీసులు ఈ ఘటనలపై దర్యాప్తు చేస్తున్నప్పటికీ, డ్రోన్ల ఆపరేటర్ల గురించి ఇంకా స్పష్టత రాలేదు.

# పంచాయతీరాజ్ ఇఎన్సీగా అశోక్ నియమాకం

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ అధికారిగా సుదీర్ఘ అనుభవం కలిగిన వి.అశోక్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఇన్చార్జి చీఫ్ ఇంజినీర్‌గా నియమితులయ్యారు. కామారెడ్డి జిల్లాకు చెందిన అశోక్ ఇంటర్మీడియట్ వరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విద్యనభ్యసించారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసి, సూరత్‌లోని ఆర్ఈసీ ఎంటెక్ విద్యను అభ్యసించారు. 1989లో నిర్వహించిన ఎపిపిఎస్సీ పరీక్షలో అర్హత సాధించి పంచాయతీరాజ్ విభాగంలో ఎఇగా చేరారు. గజ్వేల్‌లో ఏఈఈగా తన మొదటి పోస్టింగ్ పొందారు. అక్కడ ఐదేళ్లు సేవలందించారు. అనంతరం నిజామాబాద్ జిల్లాలో ఒక సంవత్సరం పని చేసి, డిఈగా ప్రమోషన్ పొందారు. బాన్సువాడ ఆర్‌డబ్ల్యూఎస్ విభాగంలో డీఈగా ఆరేళ్లపాటు సేవలందించారు. తర్వాత ప్రమోషన్ పొంది దుబ్బాక, సిద్దిపేట ప్రాంతాల్లో ఇఇగా నాలుగేళ్లు పని చేశారు. హైదరాబాద్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కార్యాలయంలో ఐదేళ్లపాటు కీలక బాధ్యతలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈఈగా ఆరేళ్లు సేవలందించారు. తర్వాత ఎస్ఈగా హైదరాబాద్ హెడ్ ఆఫీసులో రెండేళ్లపాటు పని చేశారు. అనంతరం ఇఎన్సీగా పదోన్నతి పొందిన గత ఒకటిన్నర సంవత్సరాలుగా హెడ్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్నారు.

# ఇచ్చంపల్లి ప్రాజెక్టు కోసం ప్రీఫిజిబిలిటి నివేదికకు కసరత్తు

## గోదావరి-కావేరి అనుసంధానానికి తెలంగాణ సుముఖత

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** గోదావరి- కావేరి అనుసంధానం కోసం ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణంకు ప్రీఫీజుబులిటి నివేదిక చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు తెలిసింది. పోలవరం నుంచి కృష్ణా నది మీదుగా బనకచర్లకు గోదావరి జలాలను తర లించేందుకు ఏపీ గోదావరి -బనకచర్ల లింక్‌ప్రతిపా దిస్తుండటంతో ఇచ్చంపల్లి ప్రతిపాదనను తాజాగా తెలంగాణ ముందుకు తీసుకొచ్చింది. ప్రీ ఫీజిబులిటి రిపోర్టు తయారు చేసే బాధ్యత వ్యాప్కోస్‌కు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం ఆలోచనలు చేస్తున్నది. అంతరాష్ట్ర ఒప్పందం ప్రకారం తెలంగాణ 78.1శాతం భూమి ఆస్తుల సేకరణ భరించడంతోపాటు పునరావసం కల్పించాలి. ఇచ్చపల్లి నుంచి నాగార్జునసాగర్‌కు నీటిని తరలించే క్రమంలో తెలంగాణలో సుమారు 51వేల ఎకరాల పంటభూములు కూడా సేకరణ చేయాల్సి వస్తుందని దీనితో ప్రాజెక్టు వ్యయం కూడా పెరిగే అవకావం ఉంటుందని భావిస్తున్నారు. ఇచ్చంపల్లి వద్ద జలాశయం ఎఫ్ఆర్ఎల్ 125 మీటర్లు ఎంఎస్ఎల్ ఎత్తులో కట్టడానికి అనుకూలంగా ఉంటుంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముంపు సమస్య ఉండటంతో ఎత్తును సవరిస్తూ వచ్చారు. 118మీటర్ల ఎత్తు అని కొన్ని సార్లు చర్చ కూడా జరిగింది.

చివరకు 105 మిటర్ల ఎత్తులో ప్రతిపాదనలు ఖరారైనా ఇచ్చంపల్లి వద్ద ప్రాజెక్టు నిర్మాణంకు అడుగు ముందుకుపడలేదు. 105మిటర్ల ఎత్తులో ఈ ప్రాజెక్టు నిర్మిస్తే 120 టిఎంసిలకు మించి నీటిని తీసుకొనే అవకాశంలేదని నీటిపారుదల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 1986లో చేసిన సర్వేలో ఇక్కడ దాదాపు 340టిఎంసి నీటి లభ్యత ఉందని నిర్ధారణ చేశారు అయితే 118 మీటర్ల వద్ద మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ముంపు ఉండటంతో ముందుకు అడుగులు పడలేదు. ఆ తరువాత ఎత్తును 105 మీటర్లకు తగ్గించే ప్రతిపాదనలు చేసినా అక్కడ గోదావరి లోతు ఎక్కువగా ఉండటంతో నేల కోతకు గురయ్యే అవకాశం ఉండటంతో నిర్మాణం సాధ్యం కాదని వదిలేశారు. ప్రస్తుతం పోలవరం బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి కావేరి గోదావరి అనుసంధానం ఇచ్చంపల్లి నుంచి చేయాలని తెలంగాణ కోరుకొటుంటున్నది.

# అంగరంగవైభవంగా లాల్‌దర్వాజ మహంకాళి బోనాలు వేడుకలు

## భక్తులతో కిక్కిరిసిన ఆలయం.. అమ్మవారినిదర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్, పలువురు రాష్ట్ర మంత్రులు



**హైదరాబాద్ (చార్మినార్), జూలై 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలో చారిత్రాత్మక లాల్ దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళీ బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. పోతరాజుల నృత్యాలు, పలు రకాల వేష ధారణాలు, డప్పుల చప్పుళ్లతో లాల్‌దర్వాజ ఆలయం ప్రాంగణం శోభా యమానంగా కనిపించింది. ఉత్సవాలను తిలకించటానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.

ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు రాజకీయ ప్రముఖులతో పాటు అధికారులు, వేలాది మంది భక్తులు అమ్మ వారికి పూజలు నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీర్వ చనాల కోసం బోనాలు సమర్పించారు. అమ్మ వారికి భక్తి శ్రద్దలతో నైవేద్యం పెట్టి తమ మొక్కు లు చెల్లించుకున్నారు. లాల్ దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మ వారి దర్శన కోసం వేలాది మంది భక్తులు తరలి రావటంతో మందిరం పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి.

జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ శాఖలకు చెందిన అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్నిఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రభుత్వం తరుపున లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్.నాయుడు, కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్, హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, టిపిసిసి అధ్యక్షులు ఎం.మహేష్ కుమార్ గౌడ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంపిలు డి.కె. అరుణ, చామ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కవిత, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, మాజీ ఎంపిలు అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, రాజ్‌ఠాకూర్, బిజెపి నాయకులు వీరేందర్‌గౌడ్‌తో పాటు పలువురు ప్రముఖులు లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మ వారికి పూజలు నిర్వహించారు. బోనాలు సందర్భంగా పాతబస్తీలో దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**నేడు రంగం**

లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మ వారి బోనాల ఉత్సవాల రెండవ రోజైన 21వ తేదీ సోమవారం రంగం జరగనున్నది. అమ్మ వారి భక్తురాలు భవిష్య వాణి వినిపించనున్నారు. అనంతరం అమ్మ వారిఘటం ఊరేగింపు అత్యంత వైభవంగా ప్రారంభమవుతుంది.

# జూరాల 19 గేట్లు ఎత్తివేత

## జలాశయానికి 1,15,000 ఇన్‌ఫ్లో

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 20, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం పెరుగుతున్నది. కర్ణాటక నుంచి భారీగా వరద ప్రవాహం నమోదు కావడంతో జూరాలకు జలకళను సంతరించుకున్నది. జలాశయానికి 1,15,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 3.682 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 29,464 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 74,081 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు -1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 600 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,07,006 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదయింది.



# ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ చేపడుతున్న చైనా

## రూ.14 లక్షల కోట్లతో టిబెట్‌లోని బ్రహ్మపుత్రనదిపై నిర్మాణం

## అరుణాచల్, అసోం రాష్ట్రాలకు వరద ముంపు ప్రమాదం

**నైంగ్చీ(టిబెట్),జూలై 20:** ప్రపంచంలోనే అత్యంత భారీ జలవిద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చైనా ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు పనుల కార్యక్రమంలో చైనా ప్రధాని లీ కియాంగ్ పాల్గొన్నారు. టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చేపడుతోన్న ఈ వివాదాస్పద ప్రాజెక్టు కోసం చైనా సుమారుగా 14లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టనున్నట్లు అంచనా. ఈ ప్రాజెక్టుపై భారత్ బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ చైనా మాత్రం మొండిగా ముందుకు పోతున్నట్లు తెలుస్తోంది. చైనా యాజియాంగ్ గ్రూపు పేరుతో కొత్తగా ఓ సంస్థను ఏర్పాటుచేసి ఈ జలవిద్యుత్ ప్రాజెక్టు బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం ఐదు డ్యామ్‌లు ఉండనున్నాయి.

టిబెట్‌లోని నైంగ్చీ నగరంలో భారీ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చైనా చేపడుతోంది. ఈ విద్యుత్‌ను బయటకే సరఫరా చేయనున్నప్పటికీ స్థానిక అవసరాలకు కూడా కొంతమేర వినియోగించనున్నట్లు సమాచారం. భారీ ఖర్చుతో చేపడుతున్న ఈ జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా నిలువనుంది. దీనిద్వారా ఏటా 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఇది చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా 3 రెట్లు పెద్దది. టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు వచ్చే నదీగమనంలో వంపు తిరిగే చోట ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. భారీ డ్యామ్ నిర్మాణం వల్ల ఇక్కడి భౌగోళిక ప్రదేశానికి, పర్యావరణానికి నష్టం కలగవచ్చనే అభిప్రాయాలున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు పెరిగాయి. ఒకవేళ 2 దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదల చేస్తే భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, అస్సాంలోని భూభాగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ ప్రాజెక్టుపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలు కాపాడుకునేందుకు చర్యలు తీసుకుం టామని ఇటీవల భారత విదేశాంగశాఖ వెల్లడించింది

# డ్రగ్స్ ప్రిస్క్రిప్షన్లతో వైద్యుని లైంగిక దాడి!

**న్యూజెర్సీ, జూలై 20:** అమెరికాలో భారత సంతతి వైద్యుడిపై తీవ్ర అభియోగాలు నమోదయ్యాయి. వైద్యంలో మోసం, ఓపియాయిడ్ల చట్టవిరుద్ధ పంపిణీ, ప్రిస్క్రిప్షన్లకు బదులుగా లైంగిక ప్రయోజనాలను ఆశించడం వంటి అభియోగాలు నమోదయ్యాయి. న్యూజెర్సీలోని సెకాకస్‌కు చెందిన రితేశ్ కల్రా (51)ను అమెరికా కోర్టు విచారణ తర్వాత గృహ నిర్బంధంలో ఉంచారు. కల్రా తన ఫెయిర్ లాన్ క్లినిక్ నుంచి ప్రాసిక్యూటర్లు 'పిల్ మిల్' అని పిలిచే కార్యకలాపాలు నిర్వహించాడు. అక్కడ అతడు రోగులకు ఆక్సికోడోన్ వంటి శక్తివంతమైన ఓపియాయిడ్లను సూచించేవాడని దర్యాప్తు లో తేలింది. ఇందులో మూడు అక్రమ ఔషధ పంపిణీకి, రెండు ఆరోగ్య సంరక్షణ మోసం కింద నమోదయ్యాయి. కల్రా తన వైద్య లైసెన్స్‌ను చికిత్స కోసం కాకుండా వ్యసనంతో బాధపడుతున్న రోగులను దోపిడీ చేయడానికి ఉపయోగించాడని ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. 2019 జనవరి నుంచి 2025 ఫిబ్రవరి వరకు అతడు 31,000కి పైగా ఆక్సికోడోన్ ప్రిస్క్రిప్షన్లు జారీ చేశాడని, కొద్ది రోజుల్లో అతడు 50కి పైగా ప్రిస్క్రిప్షన్లు రాశాడని కోర్టు పత్రాలు తెలిపాయి. అటార్నీ అలీనా హబ్బా మాట్లాడుతూ వైద్యులు గొప్ప బాధ్యత కలిగి ఉంటారు. కానీ కల్రా ఆ స్థానాన్ని వ్యసనాన్ని పెంచడానికి, రోగులను సెక్స్ కోసం దోపిడీ చేయడానికి, న్యూజెర్సీ పబ్లిక్ హెల్త్‌కేర్ ప్రోగ్రాంను మోసం చేయడానికి ఉపయోగించాడని అన్నారు. కల్రా ప్రవర్తనపై మాజీ క్లినిక్ ఉద్యోగులు, రోగులు షాకింగ్ వివరాలు వెల్లడించారు. ఓపియాయిడ్ ప్రిస్క్రిప్షన్ల కోసం మహిళల నుంచి కల్రా ఓరల్ సెక్స్, ఇతర సెక్సువల్ ఫేవర్స్‌ను డిమాండ్ చేశాడని ఆరోపించారు. తాను క్లినిక్ సందర్శనల సమయంలో అనేక సార్లు లైంగిక వేధింపులకు గురయ్యానని, అందులో 'అనల్ సెక్స్' కూడా ఉందని ఒక మహిళ ఆరోపించింది. యూఎస్ మేజిస్ట్రేట్ జడ్జి ఆండ్రే ఎం. ఎస్పినోసా ముందు కోర్టులో హాజరైన కల్రా లక్ష డాలర్ల అన్‌సెక్యూర్డ్ బాండ్‌తో గృహ నిర్బంధానికి పరిమితమయ్యాడు. అతడు వైద్యం చేయడం, మందులు సూచించడాన్ని నిషేధించారు. అతడి క్లినిక్‌ను మూసివేయాలని ఆదేశించారు. ఎసెక్స్ కౌంటీ కరెక్షనల్ ఫెసిలిటీలో ఖైదీకి వైద్య సంప్రదింపులు లేకుండా ప్రిస్క్రిప్షన్లు జారీచేయకుండా ఆంక్షలు విధించింది.



# అటవీ, పోలీసు సిబ్బందిపై పోడు రైతుల దాడి

## ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో దారుణం

## వాహనాల ధ్వంసం... 11 మందికి గాయాలు

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేశవ పట్నంలో ఆదివారం అటవీ భూముల్లో మొక్కలు నాటేందుకు పోలీసు బందోబస్తుతో వెళ్లిన అటవీ సిబ్బందిపై పోడు రైతులు దాడికి దిగి బీభత్సం సృష్టించారు. ఈ దాడిలో 11 మంది అటవీ, పోలీసు సిబ్బంది గాయపడగా రెండు విభాగాలకు చెందిన వాహనాలు ధ్వంసమయ్యాయి. దీనిపై వెంటనే రంగంలో దిగిన పోలీసులు పోలీసులు, అటవీ సిబ్బందిపై దాడికి దిగిన పోడు రైతులపై కేసులు నమోదు చేయడంతోపాటు నలుగురిని అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి. వర్షాకాలం మొదలైన తరువాత అటవీ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ సిబ్బంది ఆదివారం నాడు ఇచ్చోడ మండలంలోని కేశవపట్నంలో అటవీ శాఖ భూమిలో మొక్కలు నాటేందుకు వెళ్లారు. వాస్తవానికి ఇక్కడ వున్న 60 ఎకరాలను ముల్తాని తెగకు చెందిన పోడు రైతులు ఆక్రమించుకుని వ్యవసాయం చేసుకుంటు న్నారు. దీనిపై అటవీ శాఖ సిబ్బంది పలుమార్లు అభ్యంతరం చెప్పడంతో పాటు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరుతున్నా వారు వినిపించుకోవడం లేదు. వీరికి కొందరు గిరిజనుల మద్దతు వుందని పోలీసులు చెబుతున్నారు. ఈ భూమిలో తా ము మూడు దశాబ్దాలకు పైగా వ్యవసాయం చేస్తున్నామని ముల్తాని తెగవారు వాదిస్తున్నారు. అయితే దీనిని అటవీ, పోలీసు విభాగాల సిబ్బంది అ ంగీకరించడం లేదు.

ఈ భూమి అటవీ శాఖ పరిధిలో వస్తుందని, అడవుల రక్షణలో భాగంగా ఇక్కడ మొక్కలు నాటుతున్నామని, ఇందుకు సహక రించాలని అటవీ శాఖ సిబ్బంది పోడు రైతులను కోరగా అందుకు వారు అంగీకరించలేదు. దీంతో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు గొడవ జరిగింది. దీ ని తరువాత పోడు రైతులు పెద్ద సంఖ్యలో కర్రలతో పాటు దుడ్డు కర్రలు, ఇనుప రాడ్లు, రాళ్లతో అటవీ సిబ్బందితో పాటు వీరికి భద్రతగా వచ్చిన పోలీసులపై దాడికి దిగారు. పోడు రైతులతో పాటు వారికి మద్దతుగా వున్న వారి సంఖ్య 50 మంది వరకు వుండడంతో పోలీసులతో పాటు అటవీ సిబ్బంది 11 మందికి గాయాలు తగిలాయి. ఇదే సమయంలో వాహనాలు కూడా ధ్వంసం అయ్యాయి. పోడు రైతులు పోలీసు, అటవీ సిబ్బం దికి చెందిన కొందరి ఫోన్లను లాక్కున్నారు. కాగా పోడు రైతుల దాడిలో గాయపడ్డ పోలీసు, అటవీ సిబ్బందిని ఆదిలాబాద్ జిల్లాలోని రాజీవ్ గాంధీ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (రిమ్స్)లో చేర్పించారు. వీరి ఆరోగ్యం నిలకడగానే వుందని వైద్యులు తెలిపారు. ఈ ఘటన జరిగిన తరువాత అదనపు బలగాలను ఘటనా స్థలికి తరలించి పోలీసు, అటవీ సిబ్బందిపై దాడికి పాల్పడ్డ వారిపై వెంటనే కేసులు నమోదు చేయడంతో పాటు దా డికి దిగిన వారిలో నలుగురిని అరెస్టు చేశారు. దీనిపై ఆదిలాబాద్ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పోలీసు, అటవీ సిబ్బందిపై పోడు రైతులు దాడికి దిగిన మాట వాస్తవమేనని. దీనిపై కేసు నమోదు చేసి, నలుగురు నిందితులను అరెస్టు చేశామని, మిగతావారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే వుందని ఆయన వెల్లడించారు.

# వియత్నాంలో బోట్ తిరగబడి 34 మంది జలసమాధి

## మరో ఎనిమిది మంది ఆచూకీ గల్లంతు

**హానోయి, జూలై 20:** వియత్నాంలో ఘోర ప్రమాదం సంభవించింది. అకస్మాత్తుగా విరుచుకుపడిన తుపానులో టూరిస్ట్ బోటు పల్టీ కొట్టింది. ఈ దుర్ఘటనలో 34 మంది జలసమాధి అయ్యారు, మరో ఎనిమిది మంది గల్లంతయ్యారు. వియత్నాంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం హా లాంగ్ బే ప్రాంతంలో శనివారం పగలు ఈ ప్రమాదం జరిగింది. సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. 11 మందిని కాపాడగలిగారు. గల్లంతయిన వారి ఆచూకి కోసం గాలిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 'ది వండర్ సీ'బోటులో 48 మంది టూరిస్టులు, ఐదుగురు సిబ్బంది ఉన్నారు. అకస్మాత్తుగా సంభవించిన తుపాను కారణంగా పెనుగాలులు వీశాయి. ఆ గాలుల ధాటికి పడవ ఒక్కసారిగా బోల్తా పడినట్లు తెలుస్తోంది. వియత్నాం రాజధాని హనోయి నుంచి 20 మంది చిన్నారులతో కూడిన కొన్ని కుటుంబాలు పర్యాటనకు వెళ్లారు. హా లాంగ్ బే ప్రాంతాన్ని ఇప్పటికే ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది.



సతతహరిత అరణ్యాలకు, అందమైన నీలిరంగు బీచ్‌లకు ఈ ప్రాంతం ప్రసిద్ధి. వారాంతం కావడంతో ఇక్కడికి పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. దేశ విదేశాల నుంచి సైతం ఇక్కడికి పర్యాటకులు వచ్చి సేదతీరుతుంటారు. అనుకోని ఈ దుర్ఘటన పర్యాటకుల్లో తీవ్రం భయభ్రాంతులకు గురి చేసింది. రెండేళ్ల క్రితం సైతం హా లాంగ్ బే సమీప ఖ్వాంగ్‌నిన్ ప్రావిన్సును యాగీ టైఫన్ అతలాకుతలం చేసంది. ఆనాడు ఈ ప్రావిన్సులో 30 పడవలు బోల్తాపడి నీటమునిగాయి. ఈ ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా మారడం సాధారణమని ఇక్కడి స్థానికులు చెప్పారు. మరోవైపు వచ్చే వారం హా లాంగ్ బే తీర ప్రాంతాన్ని విఫా తుపాను తాకొచ్చని జాతీయ వాతావరణ అంచనా విభాగం అలర్ట్ జారీ చేసింది.



వార్త


అందరికి కంటే ఆనందం పొందే వ్యక్తి ఎవరు? ఇతరుల సుగుణాల్ని మెచ్చుకోగలిగి, ఇతరుల సుఖం చూసి ఆనందించగల మనిషి.

-గెథే

# బదలీ వివాదాల్లో 'గ్రామాలు'

ప్రజామోద యోగ్య నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభుత్వాలు ఎప్పుడూ ఆపసోపాలు పడుతుంటాయి. ఒక్కోసారి అనవసర బేషజాలకు పోయి ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రజామోద యోగ్యం కాకపోవచ్చు. అయినా కొన్నిటిలో తలదూర్చి మంచి నిర్ణయాలు తీసుకునే విషయంలో 'తప్పు'లో కాలు వేస్తుంటాయి. వాటిని సరిచేయడంలో ఎటూ తెగక ప్రజలకు తామేం చేయాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడ్తుంది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వానికి తీరని కష్టం వచ్చింది. ఒకపక్క రాష్ట్రాల పునర్విభజనలో తెలంగాణ ప్రాంతంలోని కొన్ని గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌కు కలిపారు. వాటిపై ఇరు రాష్ట్రాలూ తమకే కావాలని పట్టుపడుతున్నాయి. ఎవరివాదన వారికుంది. అలాగే భద్రాచల శ్రీ రామచంద్రుని ఆలయం, అక్కడి ప్రజలు ఖమ్మం జిల్లాలోనూ, వారి భూములు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉన్నాయి. రాముడు అందరివాడూ కనుక పెద్దగా ఇబ్బందులేమీ ఉండకపోవచ్చు. కానీ భద్రాచలం వాసుల భూములు 'సమీప ఆంధ్రప్రదేశ్‌కు మారిన గ్రామాల్లో ఉన్నప్పుడు భూములకు సంబంధించిన సాగు ప్రణాళికలు, వ్యవసాయ విధానం, సమగ్ర నిర్వహణలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు. గోదావరికి వరదలొచ్చినప్పుడు వాటి నిర్వహణలో కూడా ఇరు ప్రభుత్వాలలో ఆంధ్రప్రదేశ్ ఇటీవలి వరదల్లో తెలంగాణ నుంచి తీసుకున్న గ్రామాల అవసరాల నిర్వహణ, 'బాధితుల సంరక్షణ'లో విపరీతమైన ఇబ్బందులేర్పడిన విషయం తెలిసిందే. ప్రకృతి బీభత్సాలను ఆపడం, రాకుండా నిరోధించడం మానవుని చేతిలో లేని విషయం. కావున సమగ్ర యాజమాన్య నిర్వహణ ఒక్కటే మార్గం. ఈ పదేళ్లలోనూ ఆంధ్రప్రదేశ్‌లో చేరిన తెలంగాణ గ్రామాల సమస్యలు ఎటూ తీరలేదు. పోలవరం ముంపు గ్రామాలు వాటి బాధ్యతల రీత్యా ఆయా గ్రామాలు తమకే కావా లని పోరాడి మరీ ఆంధ్రప్రదేశ్ వాటిని 'ప్రత్యేక చట్టం' ద్వారా తనలో ఇముడ్చుకుంది. అంతా జరిగాక అక్కడి వారి భాష, యాస, జీవన విధానం మాది కనుక వారి పర్యవేక్షణ మాకే కావాలి ఆయా గ్రామాలను మాకే కలిపే యండని ఇప్పటికీ తెలంగాణ వాదిస్తోంది. అడపాదడపా ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించింది కూడా. మరో విషయంలో కూడా తెలంగాణ గ్రామవాసుల ఆవే దన పట్టించుకోకుండా చాపకింద నీరులా ఆదిలాబాద్ ప్రాంతంలోని 14 గ్రామాలను సొంతం చేసుకోవాలన్న పూనికతో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. రేపోమాపో తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఆదిలాబాద్ జిల్లాలోని 14 గ్రామాలు తమవేనంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ప్రకటనతో ఆయా గ్రామాల వారు ఆందోళన బాటపట్టారు. ఆదిలాబాద్ కలెక్టర్‌కు తమ గోడు విన్నవించుకున్నారు. తమ ప్రాంతంలో ఎన్నికలు జరుగుతాయా లేక 'జరుగుతున్న తంతు' రావణకాష్టంలా సాగుతుందా అనే మీమాంస వారిలో ఏర్పడింది. దశాబ్దాల క్రితం సమసిపోయి తెలంగాణ ప్రభుత్వంతో మమేకమై సజావుగా జీవనం సాగిస్తున్న గ్రామీణులకు నిద్రపట్టడంలేదు. భౌగోళికంగా కొన్ని సమస్యలుండొచ్చు. కానీ వాటి పరిష్కారం ప్రజలకు ఆమోదయోగ్యంగా జరగాలి, తప్ప ఆయా ప్రభుత్వాల సొంత నిర్ణయం కాకూడదు. సరిహద్దు రాష్ట్రాల మధ్య మిశ్రమ భాషల వాడకం ఉన్నట్లే, నీటి పంపిణీలు ఉంటాయి. వాటి వ్యత్యాసాల తీరుతెన్నులను క్రమబద్ధీకరించుకోకుండా భూభాగాలను ఇటూ అటూ కలుపుకోవాలనుకోవడం సరైన పద్ధతి కాదు. ఇదేదో రెండు రాష్ట్రాల వాదనతోనే కాదు అక్కడ ఉన్న ప్రజల ఆమోదంతో జరగాలి. ఇలాంటి సమస్యలను సున్నితంగా డీల్ చేయాలి. సంక్లిష్టం చేయరాదు. భారతదేశంలో ఏ భూభాగాన్ని ఎటు కలపాలన్నా, రాష్ట్ర సరిహద్దులు మార్చాలన్నా స్థానిక ప్రభుత్వాల అభిప్రాయంతోపాటు జనాభిప్రాయం సమగ్ర సర్వే నివేదికలతో పార్లమెంటులో చర్చ జరగాలి. ఏకాభిప్రాయం రావాలి. గతంలో రాష్ట్రాల విభజనలన్నీ ఆ మేరకే జరిగాయి. ఇప్పుడైతే స్థానిక పాలకులు అవేమీ లేకుండా తమ సొంత అభిప్రాయాలను ప్రజలపై రుద్ది తమ అనుచిత ప్రసంగాల ద్వారా సమస్యను సంక్లిష్టం చేసి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. భౌగోళిక సరిహద్దులు మార్చాలనుకున్నప్పుడు తీసుకోదగిన చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందితే మొత్తం పాలనలోనే ఏలికలు వైఫల్యం చెందినట్లు. ఈ విషయాన్ని తెలుసుకోలేక ప్రజాబాహుళ్యంలో ప్రభుత్వాలు చులకన అయిపోతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని చంద్రపూర్ జీవతీ తహశీల్‌లోని గ్రామాల బదిలీ అంశం ఈనాటిది కాదు. 1987 నాటిది. ఆయా గ్రామాల్లో ఇరు రాష్ట్రాలు వారి వారి పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ విషయం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. అంతకు ముందే కెకె నాయుడు కమిటీ వేసినా ఫలితం లేకపోయింది. తాజాగా మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ భవాంకులే ఆదిలాబాద్ జిల్లాలోని 14 గ్రామాలనూ తమ రాష్ట్రంలో కలుపుకునే విలీన ప్రక్రియను ప్రారంభించినట్లు ప్రకటించారు. చిత్రమేమిటంటే మహారాష్ట్ర రెవిన్యూ సరిహద్దుల్లో ఉందని ఆ రాష్ట్రం రోడ్లు, నీటి పథకాలు, పాఠశాలల నిర్వహణ చూస్తుంటే విద్యుత్ సరఫరా చేస్తున్న తెలంగాన పాలనా పెత్తనం చేస్తోంది. ఒకపక్క ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య జలజగడాలతోనే సతమతమవుతున్న రాష్ట్రాలకు 'గ్రామాల బదిలీ' వివాదాలు కొత్త తలపోటు. వీటిని జనాంతికంగా కాకుండా జనాభిప్రాయ సేకరణతో సామరస్యంగా పరిష్కరించుకోవడం సర్వశుభప్రదం.

ధమనులు గట్టి పడటం ద్వారా కంటే గుండె రాయి అయినప్పుడే, మనిషి వయస్సు మళ్లిన వాడవుతాడు.



సెనెకా

సాహిత్యం అకస్మాత్తుగా లభించదు. తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం.



అబిగైల్ ఆడమ్స్

## ప్రజావాక్కు



### చిరు వ్యాపారులకు జి.ఎస్.టి నోటీసులా?

గత రెండు రోజులుగా కర్ణాటక రాజధాని బెంగళూరులోని కొన్ని ఏరియాల్లో చాలా మంది వీధి వ్యాపారులు, చిరువ్యాపారులు యుపిఐ క్యూఆర్ కోడ్ స్కానర్లు ప్రక్కన పడేసి నగదుఇవ్వాలని వినియోగదారులను కోరుతున్నారు. చాలాషాపుల ముందు నో యుపిఐ.. ఓన్లీక్యాష్ అనే బోర్డులుదర్శనమిస్తున్నాయి. రోజుకి సుమారు రూ.మూడు వేలు వ్యాపారంచేసి వచ్చే కొద్దిపాటి లాభంతో జీవిస్తున్న చిరు, చిన్న వ్యాపారులపై జి.ఎస్.టి అధికారులు తమ ప్రతాపం చూపిస్తున్నారు. జి.ఎస్.టి అధికారులు నుండి కొన్ని లక్షల రూపాయల పన్ను చెల్లింపు డిమాండ్‌తో చిన్న వ్యాపారుల్లో భయాందోళనలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారం పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వాణిజ్య పన్నుల శాఖకు దిశానిర్దేశం చేసి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ఆంధ్రప్రదేశ్ పత్రికను పునరుద్ధరించాలి

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా కొన్ని దశాబ్దాలపాటు క్రమం తప్పకుండా ప్రచురితమైన ఆంధ్రప్రదేశ్‌మాసపత్రిక వైసీపీ హయాంనుండి నిలిచిపోయింది. ప్రభుత్వ పథకాల గురించిన పూర్తి సమాచారంతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసంస్కృతిని, సాహిత్యాన్ని, సమకాలీన పరిస్థితులను ప్రతిబింబించే కథనాలతో ఈ పత్రిక అతి తక్కువ ధరలో లభించేది. దీనిలో ప్రచురించబడేకథలు, కవితలు, సాహితీవ్యాసాలు పాఠకులనుఎంతగానో అలరించేవి. అలాంటిది రాష్ట్రం విడిపోయాక తొలి టీడీపీ పాలనలో ఈ పత్రికను పూర్తిగా ప్రభుత్వ సమాచారానికే పరిమితం చేసి కొనసాగించారు. తదనంతరం వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా ఆపేసింది.

- పి.వి.ప్రసాద్, విజయవాడ

### ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలి. అటెండర్ నుండి ఐఎఎస్ అధికారి వరకు ఉద్యోగ సమస్యలు. ఉద్యోగ సంఘాల నాయకులు చెప్పే సమస్యల పరిష్కారం కోసం తప్పని సరిగా ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలి. ఇందులో ఉద్యోగ వికలాంగులకు సంబంధించిన సమస్యలు మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### సేవల నుంచి తొలగించాలి

భారత వైమానిక దళంలో గత నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తున్న జగ్వార్ యుద్ధ విమానాలను క్రమంగా సేవల నుంచి తొలగించాల్సిన అవసరం కొనసాగుతోంది. 1980లలో ప్రవేశపెట్టిన ఈ విమానాలు అప్పట్లో విస్తృత స్థాయిలో ఉపయోగపడినప్పటికీ, ప్రస్తుతం మారుతున్న యుద్ధ పరిస్థితులకు ఇవి అనువుగా లేవని పలు వర్గాలు భావిస్తున్నాయి. ఈ విమానాల వేగం, రాడార్ వ్యవస్థలు, ఆధునిక దాడి సామర్థ్యాల్లో పరిమితులున్నాయి. ఆధునిక యుద్ధ విమానాలతో పోలిస్తే, ఇవి సామర్థ్యంలో వెనుకబడి ఉన్నట్లు తేలిపోతోంది. ప్రపంచ స్థాయిలో ఇతర దేశాలు తమ వైమానిక దళాలను ఆధునీకరిస్తున్న సమయంలో, పాతవైన వేదికలపై ఆధారపడటం సాంకేతికంగా వ్యూహాత్మకంగాఅనవసరం. ఇంకా, వీటినిర్వహణ ఖర్చులు అధికంగా మారాయి. విడిభాగాల కొరత, మరమ్మతుల ఆలస్యం, గడువు దాటి సేవలందిస్తున్న విమానాల వల్ల ఆపరేషనల్ సిద్ధతపై ప్రభావం పడే అవకాశం ఉంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విద్యా వ్యవస్థకి పట్టుకొమ్మలు

ఏ రాష్ట్రంలో అయిన ప్రభుత్వ పాఠశాలల్లో అయిన ప్రైవేట్ స్కూల్స్‌లో అయిన ప్రాథమిక పాఠశాలలే మూలం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలి అంటే సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల నెలకొన్న అపోహలు తొలగించాలి. అందుకు ప్రధాన బాధ్యత ఉపాధ్యాయులదే. ఇందులో స్కూల్ అసిస్టెంట్ యస్.జి.టి ఇద్దరి భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలి. బడిబాట కార్యక్రమంలో అందరు టీచర్లు కలిసి పాల్గొనాలి. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటేనే ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది.

- రావుల రామ్మోహన్ రెడ్డి, హైద్రాబాద్

### పాచి పట్టిన నీరు పొలాలకా?

రైతుకు జీవనాధారం పంట అటువంటి పంటలను రైతులు వర్షాధారంగా నదులు, కాలువ నీటిని వినియోగించి పంటలు పండిస్తారు. ఐతే బేసిన్‌ల ద్వారా నిలువ ఉంచిన నీటిని ఎత్తి పోయడం ద్వారా వచ్చే నీరు నాచుతో పాచి నీరుగా మారుతుంది. పైపుల ద్వారా నీరు నిలువ ఉంటే పాచి పట్టిన నీరుగా మారుతుంది. కావున ప్రభుత్వాలు పాచి నీటిని శుద్ధి చేసి పొలాలకు అందిస్తే బాగుంటుంది.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్థానిక ఎన్నికలు బిజెపి సారథికి అగ్నిపరీక్ష?

**ఏ పార్టీ లోనైనా 'కత్తి మీద సాము' లాంటి ఈ ప్రక్రియ దాదాపు అసాధ్యం అన్నట్లు రాజకీయ నాయకులు భావించినా, ఏ వర్గానికీ చెందని నాయకుడిగా ఎన్నికయిన కొత్త తెలంగాణ బిజెపి అధ్యక్షుడు అందరినీ కలుపుకొనిపోవటానికి కృషి చేస్తున్నట్లు ఒక నమ్మకాన్ని పార్టీలో కలిగిస్తే చాలు! పరిస్థితి తులతోపాటు వర్గాలు కూడా సర్దుకుంటాయి. రాబోయే లోకల్ బాడీ ఎన్నికలు రాంచంద్రరావుకు మొదటి అగ్నిపరీక్ష అనుకోవాలి. ఆయన పనితీరు, కాండిడేట్ల ఎంపికలో ఆయన పాత్ర, శైలీ, అందరిని కలుపుకొని పోగలడు అన్న నమ్మకం ఈ మొదటి పరీక్షలో ప్రదర్శించగలుగుతే రాంచంద్రరావు పార్టీలో ఇన్నేళ్లు చేసిన కృషి ఫలించినట్లవుతుంది. ఆయన ఎంపిక సహేతుకమే అన్న పేరు కూడా హైకమాండ్‌కు వస్తుంది. ఎన్నో సలహాలూ, ఆలోచనలూ పార్టీలతో నిమిత్తం లేనివారు చెప్పటం సహజమే కానీ క్షేత్రస్థాయిలో పార్టీ అగ్రస్థాయిలో పనిచేసే నాయకుడు ఆచితూచి అడుగేసినప్పుడే అన్నిట్లోనూ విజయం పొందలేకపోయినా పార్టీ కోసం శ్రమించిన మంచి నాయకుడు అన్న పేరు తెచ్చుకుంటే చాలు! అదే పదికాలాలపాటు రాజకీయాల్లో సేవ కోసం ఉండేట్లు చేస్తుంది.**



రావులపాటి సీతారాం రావు

తెలంగాణ బిజెపి కొత్త సారథిగా నారపరాజు రాంచంద్రరావు నియామకం కొందరికి ఆశ్చర్యం కలిగించినా ఆయన గత చరిత్ర పార్టీలో ఒక్కొక్క మెట్టు నిదానంగా ఎక్కుతూ పైకి వచ్చిన తీరు బహుశా ఢిల్లీలోని బిజెపి నాయకత్వానికి నచ్చి ఉండొచ్చు. అందుకే కాబోలు చాలా సార్లు వాయిదాలు పడ్డా ఎంపిక చివరకు రామచంద్రరావును వరించింది. కొత్తగా బలం కోసం బిజెపి, తెలంగాణ ఇతర పార్టీల నుంచి పేరున్న నాయకులను చేర్చుకొని కొందర్ని ఎంపిలుగా గత సార్వత్రిక ఎన్నికలలో గెలిపించుకుంది. అందుకే ఈ పార్టీ పగ్గాలు తమకు దక్కుతాయని బిజెపి తీర్థం పుచ్చుకున్న కొందరు ఇతర పార్టీల ప్రముఖులు ఆశపడ్డారు కానీ రాంచంద్రరావును అధ్యక్షుడిగా ప్రజాస్వామ్య పద్ధతులతో ఎన్నిక అయినట్లు ప్రకటించినా హైకమాండ్ మాటే ఎంపిక రూపంలో జరిగినట్లు అందరికీ తెలిసిన విషయమే. ఆంధ్రలో మాధవ్ ఎన్నిక కూడా సాంప్రదాయ పద్ధతులలో, బిజెపి నమ్ముకున్న ఆశయాల మేరకు జరగడం అందరూ గమనించారు. రాంచంద్రరావుకు అనేక విషయాలు కలిసి వచ్చాయి. మొదటిది ఆయనఆర్.యస్.యస్ బాక్‌గ్రౌండ్, రెండవది విద్యార్థి దశ నుంచీ బిజెపిని నమ్ముకున్న తీరు, మూడవది వివాదరహితంగా ఉంటూ ఎవరినీ నొప్పించని మనస్తత్వం, నాలుగవది పేరున్న లాయర్‌గాఢిల్లీ వర్గాలలో కూడా తెలిసిన విషయం. రాంచంద్రరావులోని ప్రత్యేకత ఏమిటంటే తన పార్టీలో మొదటి నుంచీ తనతోపాటు ఉన్న వారిలో కొందరు అనేక కారణాల వల్ల ఏ అవకాశం వచ్చినా, అందిపుచ్చుకొని, రాంచంద్రరావు పేరు తెర మీదికి వచ్చినప్పుడు మాత్రం నాజుగ్గా పక్కకు నెట్టివేసేట్లు చేసినా, వీరితో విభేదించలేదు. ఆ కారణంతో వారితో వ్యక్తిగతంగా పార్టీలో శత్రుత్వం పెంచుకోలేదు. మరీ ముఖ్యంగా సమయం వచ్చినప్పుడు ఆలస్యమైనా తనకు రావాల్సిన పదవి వస్తుందన్న ప్రగాఢ నమ్మకం. అన్నిటినీ మించి తనకొక వర్గాన్ని ఏర్పరుచుకోకపోవటం. ఇవన్నీ ఆయనను అధ్యక్ష పదవికి అర్హుడిని చేశాయి. పదవుల దృష్ట్యా ప్రత్యక్ష ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీని తక్కువ ఓట్లతో ఆయన గెలవకపోవడం, అటు తర్వాత ఒక దశలో ఎమ్మెల్సీగా గెలవడం కలిసి వచ్చాయి. అన్నిటిని మించి పార్టీ పట్ల ఆయనకున్న 'లాయల్టీ' రాష్ట్రంలోని ఏ వర్గానికి చెందని నాయకులతోపాటు ఢిల్లీలోని బిజెపి ప్రముఖులను కూడా ఆకర్షించటం వల్ల గట్టిపోటీ ఉన్నా రాంచంద్రరావుకు అరుదైన అధ్యక్ష పదవి లభించింది. తెలంగాణలో సోషియో ఎకనామిక్, ఎడ్యుకేషన్ ఎంప్లాయి మెంట్ పొలిటికల్ కాస్ట్ సర్వే ప్రకారం దాదాపు 3,54, 77,554 ప్రజలల్లో 1,12,15,134 కుటుంబాలలో వెనుక బడిన తరగతుల వారు 56.33శాతం తెలంగాణా జనాభాలో ఉంటే (10.08 శాత బి.సి ముస్లింలను కలుపుకొని) ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, ముస్లిలు 12.56శాతం (అందులో 2.48శాతం ఓ.సి ముస్లింలు) అగ్రకులాల వారు 13.3 శాతం జనాభా లెక్కల ప్రకారం ఉన్నారు. రాంచంద్ర రావు వెనుకబడిన తరగతుల వారిని ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తే మెరుగైన అధ్యక్షుడిగా గుర్తింపు తెచ్చుకోవచ్చు.




రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో ఆ లక్ష్యాన్ని ప్రధానంగా పెట్టుకోవల్సిన అవసరం ఈ కొత్త అధ్యక్షుడికి ఉంది. తెలంగాణ గ్రామ ప్రాంతాలలో ఇంత వరకూ బిజెపి చొచ్చుకొని పోయిన దాఖలాలు లేవు. గ్రామం నుంచి వచ్చినవాడిగా రూరల్ ప్రాంతాలలోని కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా ఇప్పుడున్న పరిస్థితులలో బాగా తిరుగుతూ, ఆ టాస్క్‌ను గుర్తించటమేకాకుండా వారిని లోకల్ బాడీ ఎన్నికలలో పార్టీకి ఓట్లు ఆకర్షించుకొనే విధంగా కృషి చేస్తే అతని ఎంపికకు న్యాయం చేకూర్చినట్లవుతుంది. అగ్రవర్ణాలకు చెందిన వాడిగా, బిజెపికి సానుకూలంగా ఉన్న ఆ వర్గాల వారితో పాటు మరికొందరిని కూడా తన నాయకత్వంలో ఆకర్షించగలిగితే ఆ వర్గాలు కూడా ఆసరా దొరికిందని భావిస్తాయి. అధ్యక్షుడిగా ఎన్నికయిన తర్వాత రాంచంద్ర రావు మాట తీరు మార్చుకున్నట్లుంది. యుద్ధానికి 'సై' అన్న రీతిలో ప్రకటనలు చేయడం రాంచంద్రరావుకున్న పాత ఇమేజిని అంటే 'నిదానస్థుడు' అన్న పేరును పక్కకు తొలగించినట్లయింది. ప్రస్తుత రాజకీయాల్లో సాదాసీదాగా ఉంటే ప్రజలకు ముఖ్యంగా ఓటర్లకు నచ్చదు. ఢీ అంటే ఢీ అన్నట్లుగానే ఉండాలి. తెలంగాణలో ఉన్న ముఖ్యమైన పార్టీలను విమర్శించటంలో వెనుకడుగు వేయటం లేదు. అయితే హడావిడిలో 'రాజకీయ గ్రామర్'ను విస్మరించకూడదు. పరుష పదాలు వాడొచ్చు కానీ వ్యక్తిగతంగా, ప్రత్యర్థులను నొప్పించే విధంగా పరుషత్వం రాజకీయాల్లో పనికిరాదు. కొందరికి ఆ పోకడ 'భలే' అనిపించేట్లు ఉన్నా సామాన్య జనానికి అలాంటి తీరు నచ్చదు అని అనేక ఎన్నికలు నిరూపించాయి. ఆ సంగతి గమనంలోకి తీసుకొని పోకడలో 'ఎగ్రెసివ్'గా కనపడినా మాటలోని మంచితీరును ఆవేశంలో విస్మరించకూడదు. అధ్యక్షుడిగా ఎంపికకాగానే రాంచంద్రరావు మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్తలను తనే అధ్యక్షుడిగా ఎన్నికయినట్లు భావించమని అడగడం, కార్యకర్తలను కలుపుకొనిపోయే మనస్తత్వాన్ని ప్రతిబింబించినట్లయింది. కార్యకర్తల బలమే నాయకుడి బలం. ఆ విధంగా అనటం వల్ల ఆయన కార్యకర్తలతో మమేకం అయినట్లుగా రాజకీయాలు తెలిసిన వారు భావిస్తున్నారు. తెలంగాణలో ఎన్నికలను ప్రభావితం చేసే అగ్రవర్ణాల వారిని ముఖ్యంగా రెడ్లనూ, వెలమలనూ, కమ్మవారిని రాంచంద్రరావు బిసిలకు మరింత దగ్గరకావటం కోసం వారిని దూరం పెట్టకపోయినా, ఎట్టి పరిస్థితులలో ఆ వర్గాలకు అలాంటి భావన కలిగించకుండా, చాకచక్యంగా అందరినీ కలుపుకొనిపోయే ఎజెండాను రూపొందించుకుంటే బిజెపి పెద్దలు ఆశించినట్లుగా ఆయన నాయకత్వం కొన్నాళ్లపాటు తెలంగాణ బిజెపిలో మనగలుగుతుంది, వర్ధిల్లుతుంది కూడా. ఆ ప్రయత్నం నిజాయితీగా చేయగలిగినప్పుడే కొత్త అధ్యక్షుడు అందరివాడే అన్న విశ్వాసం కార్యకర్తలకే కాకుండా తెలంగాణలోని బిజెపి నాయకులకు కూడా క్రమంగా ఏర్పడుతుంది. ఏ పార్టీలోనైనా 'కత్తి మీద సాము' లాంటి ఈ ప్రక్రియ దాదాపు అసాధ్యం అన్నట్లు రాజకీయ నాయకులు భావించినా, ఏ వర్గానికి చెందని నాయకుడిగా ఎన్నికయిన కొత్త తెలంగాణ బిజెపి అధ్యక్షుడు అందరినీ కలుపుకొనిపోవటానికి కృషి చేస్తున్నట్లు ఒక నమ్మకాన్ని పార్టీలో కలిగిస్తే చాలు! పరిస్థితులతోపాటు వర్గాలు కూడా సర్దుకుంటాయి. రాబోయే లోకల్ బాడీ ఎన్నికలు రాంచంద్రరావుకు మొదటి అగ్నిపరీక్ష అనుకోవాలి. ఆయన పనితీరు, కాండిడేట్ల ఎంపికలో ఆయన పాత్ర, శైలీ, అందరిని కలుపుకొని పోగలడు అన్న నమ్మకం ఈ మొదటి పరీక్షలో ప్రదర్శించగలిగితే రాంచంద్రరావు పార్టీలో ఇన్నేళ్లు చేసిన కృషి ఫలించినట్లవుతుంది. ఆయన ఎంపిక సహేతుకమే అన్న పేరు కూడా హైకమాండ్‌కు వస్తుంది. ఎన్నో సలహాలూ, ఆలోచనలూ పార్టీలతో నిమిత్తం లేనివారు చెప్పటం సహజమే కానీ క్షేత్రస్థాయిలో పార్టీ అగ్రస్థాయిలో పనిచేసే నాయకుడు ఆచితూచి అడుగే సినప్పుడే అన్నిట్లోనూ విజయం పొందలేకపోయినా పార్టీ కోసం శ్రమించిన మంచి నాయకుడు అన్న పేరు తెచ్చుకుంటే చాలు! అదే పదికాలాలపాటు రాజకీయాల్లో సేవ కోసం ఉండేట్లు చేస్తుంది. ●

# భూభారతితో 'ధరణి' సమస్యల పరిష్కారం

అంబీర్ శ్రీకాంత్

గత ప్రభుత్వ పదేండ్ల పాలనలో ప్రజలు భూసంబంధిత సమస్యలతో సతమతమయిన సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ధరణి పోర్టల్ బాధితుల అవస్థలు అయితే వర్ణనాతీతమే. రకరకాల సమస్యలతో జనం ఇక్కట్లు పడ్డారు. ఇప్పటికీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ధరణి స్థానంలోభూభారతి చట్టం తీసుకొచ్చింది. సుమారు 9వేల పైచిలుకు భూభారతి సదస్సులు నిర్వహించి జనం నుంచి సుమారు 3 లక్షలా 30 వేలకు పై చిలుకు దరఖాస్తులను స్వీకరించింది. అయితే, వీటి పరిష్కారానికి ప్రజాప్రభుత్వంలో ఆస్కారం ఉంటుందని జనం ఎంతో ఆశగా, ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కారు ఎంతో జాగ్రత్తగా ఆచితూచి భూసంబంధిత సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి. రెవెన్యూ శాఖ మంత్రి ఆగస్టు 15 లోపు భూసమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. దాంతో రెవెన్యూ శాఖ వాళ్లకు పంద్రాగస్టు అనేది డెడ్‌లైన్‌గా మారింది. ఇక్కడే అసలు చిక్కులు వచ్చి పడ్డట్టయింది. ఆగస్టు 15 లోపు అప్లికేషన్లను ఏ మేరకు పరిష్కరిస్తారనేది కీలకం కానుంది. భూసంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కీలకంగా పని చేయాలి. కాగా, క్షేత్రస్థాయిలో యంత్రాంగం కొరత కొట్టొచ్చినట్టు కనిపిస్తు



న్నది. ప్రజల సమస్యలను ప్రభుత్వం నిజంగా పరిష్కరించాలనుకుంటే రెవెన్యూ శాఖలో గ్రామాల్లో కీలకంగా వ్యవహరించాల్సిన గ్రామ పాలనా అధికారులను(వీపీవో) వెంటనే అధిక సంఖ్యలో నియమించాలి. తద్వారా గ్రామాల్లో రెవెన్యూ చిక్కులకు చెక్ పడే ఆస్కారం ఉంటుంది. అలా కాకుండా డెడ్‌లైన్ విధించి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేస్తే మళ్లీ సేమ్ తప్పులు రిపీట్ అయ్యే చాన్సెస్ మెండుగా ఉంటాయి. ఈ విషయాలను గమనించి సర్కారు ఆ దిశగా ఆలోచన చేయాలి. గతంలో గ్రామస్థాయిలో కీలకంగా వ్యవహరించే వీఆర్వోలు ఉండేవారు. కానీ, వారిని తీసేశారు. ఇప్పుడు సరికొత్త పేరు(వీపీవో)తో మరొక పోస్టును క్రియేట్ చేస్తున్నారు. ఇకపోతే రాష్ట్రంలోని కొన్ని మండలాల్లో అయితే తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఆయా చోట్ల సమస్యల పరిష్కారానికి సిబ్బంది అవసరముంటుంది. లైసెన్స్‌డ్ సర్వేయర్ల కొరత కూడా ఉంది. ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని సర్కారు పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే భూసంబంధిత సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. లేదంటే గతంలో ధరణి బాధితుల మాదిరిగానే భవిష్యత్తులో భూభారతి బాధితులు ఉండే ఆస్కారముంటుంది. అలాకాకుండా ఉండాలంటే ప్రభుత్వం మానవ వనరులను రెవెన్యూ శాఖలో పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ●

# విదేశీ వైద్య విద్యార్థుల సమస్యలకు చికిత్స ఎప్పుడు?

డాక్టర్ టి.సేవకుమార్

విదేశాలకు వైద్య విద్యనభ్యసించాలన్నా భారత్‌లో 'నీట్' పరీక్షలో ఉత్తీర్ణత కావాల్సిందే. విదేశాల్లో వైద్య విద్య ఖర్చు కాస్త తక్కువగా ఉండటం వల్ల, నీట్‌లోక్వాలిఫై అయి, స్వదేశంలో సీట్లు పొందని కొంతమంది ,ఇతర దేశాలకు వెళ్లి డాక్టర్ కలను సాకారం చేసుకుంటున్నారు. ఇప్పుడు బ్యాంకులు కూడా అతి సులువుగా విద్య రుణాలు ఇవ్వడంతో, ఇతర దేశాలకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతోంది. మరి కొంతమంది ఆస్తులు ప్రైవేటుగా తాకట్టుపెట్టి రుణాలు తీసుకొని ఆయా దేశాలకు వెళ్తున్నారు. అలా విదేశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ద్వారా ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ (ఎఫ్.ఎం.జి )పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్ష చాలా కఠినంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం రెండుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తోంది. అయితే ఈ పరీక్షలో 15 నుంచి 20కమించి విదేశీ వైద్య విద్యార్థులు ఉత్తీర్ణులైన సందర్భాలు లేవు. ఇదే పరీక్ష మన దేశపు వైద్య కళాశాలలో చదివిన విద్యార్థులకు పెట్టినా అంతకుమించి మంచి ఫలితాలు ఉంటాయని ఆశించలేము. కేంద్ర ప్రభుత్వం ఫైనల్ ఇయర్ పరీక్షకు బదులు స్వదేశీ ,విదేశీ విద్యార్థులకు ఒకే పరీక్ష 'ఎగ్జిట్ ఎగ్జామ్' పెట్టాలని నేషనల్ మెడికల్ కమిషన్' సూచించింది. అయినా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ) వంటి వైద్య వృత్తి సంస్థలు, దాఖలైన కొన్ని వ్యాజ్యాల వల్ల కోర్టులు అడ్డుపడటంతో ఆ నిర్ణయం ఇంత వరకు అమలు కాలేదు. 'కరోనా' పేరిట ఆయా ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలో విదేశీ వైద్య విద్యార్థుల పాలిటశాపం అయినట్లు విదేశీ విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమౌవుతోంది. అప్పట్లో విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని స్వదేశానికి రప్పించింది. ఆ తర్వాత కరోనా తగ్గినా వారి గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఆయా దేశాల వైద్య కళాశాలలు వారిని తిరిగి కాలేజీకి రమ్మని పిలువలేదు. తిరిగి వెళ్ళమని మన దేశమూ ప్రకటించలేదు. అయితే కొందరు మళ్ళి ఆయా దేశాలకు వెళ్లి మరో సంవత్సరం అదనంగా ఫీజులు చెల్లించి, ఫైనల్ ఇయర్, ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసి వచ్చారు. కొందరు మన దేశంలోనే వుండి, ఆయా కళాశాలకు మరో సంవత్సరం అదనంగా ఫీజులు చెల్లించి, ఆన్‌లైన్ మోడ్ ఫైనల్ ఇయర్, ఇంటర్న్‌షిప్ పూర్తిచేయగలిగారు. ఆయా దేశాలలో ఫైనల్ ఇయర్, ఇంటర్న్‌షిప్ ఆఫ్ లైన్ మోడ్ లేదా ఆన్ లైన్ మోడ్‌లలో పూర్తి చేసిన వారు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ (ఎఫ్.ఎం.జి) పరీక్ష రాశారు. ఆ పరీక్ష పాసైనవారికి కూడా ఇప్పుడు తిప్పలు తప్పడం లేదు. 2023లో నేషనల్ మెడికల్ కమిషన్' (ఎన్ఎంసి), రాష్ట్రాల కౌన్సిల్‌లకు కొన్ని ఆదేశాలు చేసింది. ఆతర్వాత కాలంలో మరికొన్ని ఆదేశాలను జారీ చేసింది. వీటిలో ఏ ఆదేశాలను అమలు చేయాలన్న గందరగోళంలో వైద్య విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వాల మెడికల్‌కౌన్సిల్స్ అమలు జరిపిన ఆదేశాల మాటఏమిటి? ఏ ఆదేశాలను అయినా తు.చా తప్పక పాటించాలా? ఏమైనా మార్పులు చేసుకోవచ్చునా? అన్నది స్పష్టం చేయలేదు. అందువల్ల



రాష్ట్రాల మెడికల్ కౌన్సిలల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్ని రాష్ట్రాలు ఎఫ్.ఎం.జి పరీక్ష పాస్ అయిన వారందరికీ ఒకే సంవత్సరం ఇంటర్న్‌షిప్ కేటాయించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం ఎన్ఎంసి రూల్స్ తు.చ తప్పక పాటించాల్సిందేనని స్పష్టం చేసిది. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌లో గత ప్రభుత్వం నియమించిన కౌన్సిల్ సభ్యులందరు రాజీనామా చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలకు అరుగురు నామినేటెడ్ సభ్యులతో కౌన్సిల్‌ఏర్పాటు చేసింది. అప్పటివరకు ఏపీఎంసీ రిజిష్టార్ కౌన్సిల్ కార్యకలాపాలను నిర్వహించారు. అయితే ఎఫ్ఎంజి విద్యార్థుల విషయంలో కౌన్సిల్ లేకుండా తాము ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేమని చేతులు దులుపుకున్నారు. ఆరుగురు నామినేటి సభ్యులతో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎంపిక జరిగిన తర్వాత ఎఫ్ఎంజి విద్యార్థులపై దృష్టి సారించి ఒక ప్రత్యేక కమిటీని కూడా వేశారు. కమిటీ కూడా ఎన్ఎంసి నిబంధనలు అంటూ ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాల క్లర్క్‌షిప్, ఇంటర్న్‌షిప్ అంటూ ప్రతిపాదించింది. తమకు అనుకూల నిర్ణయం వస్తుందని ఆశించిన విద్యార్థులకు తీవ్ర నిరాశ ఎదురయ్యింది. ఈపాటి నిర్ణయానికి 13 నెలల తర్వాత ఇలాంటి నిర్ణయం కాలం వృధా! వారెవరికీ ఏమాత్రం ప్రయోజనం లేకపోయింది. కరోనా సమయంలో విదేశీ విద్యార్థులకులానే, మన దేశంలోని వైద్య విద్యార్థులకు కొన్ని నెలల పాటు ఆన్‌లైన్ మోడ్‌లోనే క్లాసులు జరిగాయి. అయితే పరీక్షలు లేటుగా నిర్వహించినందున ఆ సమయం కంపన్సేట్ చేశారు. విదేశీ వైద్య విద్యార్థులు కొందరు ఆ దేశాల వైద్య కళాశాలల నుండి కంపన్సేట్ సర్టిఫికెట్లు తీసుకువచ్చినా వాటిపై ఎ.పి. మెడికల్ కౌన్సిల్ వివిధ రకాల అభ్యంతరాలను వ్యక్తపరుస్తూ ఆమోదించడం లేదు. విదేశీ వైద్య విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించి విలువైన సమయాన్ని కాపాడాలని, ఇప్పటికే ఐఎంఎ, ప్రైవేట్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్, (అప్నా)రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. మన దేశంలో కరోనా సమయం రెండు సంవత్సరాలు మళ్లీ క్లర్క్‌షిప్ తర్వాత ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్ అంటే ఇప్పటికే ఆరున్నర ఏళ్లు చదివిన విద్యార్థులు మరో రెండు లేదా మూడేళ్లు చదవాల్సివస్తే 8 నుంచి 9 ఏళ్ల టైం పడుతుందని ఆందోళన వ్యక్తం అవుతుంది. క్లర్క్‌షిప్ చేసే విదేశీ వైద్యవిద్యార్థుల నుండి నెలకు 5 వేలు లేదా ఆలోపు ఫీజులు కూడా ఆ యా కళాశాలలు తీసుకోవచ్చు అని ఎన్ఎంసి ఆదేశాలలో పేర్కొంది. మూలిగే నక్క మీద తాటిపండు పడింది అన్న చందగా అసలే వారు ఆర్థిక సంక్షోభంలో వుంటే మళ్ళీ ఈ ఫీజులు ఏమిటో అని ఆవేదక వ్యక్తం చేస్తున్నారు. వీరి పరిస్థితి ఇలా ఉంటే ఇంకా ఎఫ్.ఎం.జి పరీక్ష రాసి పాస్‌గాని 80 నుంచి 85 విద్యార్థుల పరిస్థితిపై స్పష్టత లేదు. ఇక బ్యాంకుల్లో విద్యా రుణాలు తీసుకున్న వారికి గడువు ముగిసి రుణం రీపేమెంట్ చేయాల్సివస్తుంది. ప్రైవేట్‌గా అధిక వడ్డీకి తెచ్చి ఫీజులు కట్టిన వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ నేపథ్యంలో ఎటు పాలుపోని స్థితిలో ఎఫ్ఎంజి విద్యార్థులు ధర్నాకు దిగారు. ఇప్పటికే మన రాష్ట్రంలో ఎఫ్ఎంజిలు ఒక సంవత్సరం పైగా వృధాగా గడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం గడిచిపోతుందన్న ఆందోళనలో తాడో పేడో తేల్చే వరకు ఉద్యమం విరమించేది లేదని విద్యార్థులు పట్టుపట్టి కూర్చున్నారు. వారి ఆందోళనను, భవిష్యత్తును, ఆర్థిక, మానసిక పరిస్థితులను దృష్టిలో పెటుకొని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించవలసిన అవసరం ఎంతో ఉంది. కేవలం ఎంబీబీఎస్‌తో మాత్రమే ప్రాక్టీస్ చేసే సాహసం నేడు ఎవరు చేయరు. చేయలేరు. అసంపూర్తి క్లినికల్ ట్రైనింగ్ పేరుతో ఒకటి, రెండు, సంవత్సరాలు క్లర్క్‌షిప్ చేయమనడం ఎంతవరకు సమంజసం కాదు. విదేశీ వైద్య విద్యార్థులు ఎఫ్ఎంజి లాంటి కఠినమైన పరీక్ష పాస్ అయి వస్తున్నారు. ఆ పరీక్షకు అర్హతను పొంది, ఉత్తీర్ణత సాధించిన వారందరికీ మనదేశంలో ఒకసంవత్సరం తప్పనిసరిగా ఇంటర్న్‌షిప్ చేయమనడం సమంజసం. ●

# వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ వర్మపై అభిశంసన!

## 100 మందికిపైగా ఎంపీల సంతకాలు

### కరెన్సీ నోట్ల గుట్టల కేసు





**న్యూఢిల్లీ,జూలై 20:** జడ్జిఇంట్లో నోట్లకట్టల వ్యవహారంలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు కేంద్రం నిర్ణయించింది. ఇప్పటికే ఆయనపై ప్రవేశపెట్టిన తీర్మానానికి 100 మందికిపైగా ఎంపిలు సంతకాలుచేసారని కేంద్ర మంత్రి కిరెణ్ రిజిజు చెప్పారు. ఇప్పటికే కొల్లిజియం సిఫారసుచేయడం, మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా హయాంలో ప్రభుత్వానికి ఆయన్ను తొలగించాలని సిఫారసులుచేయడం జరిగాయి. దీనికి ముందు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన కమిటీ జస్టిస్ వర్మ, అటు పోలీసులు మొత్తం అందరినుంచి వాంగ్మూలాలను సేకరించింది. త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు చీఫ్‌జస్టిస్ ఇచ్చి, సంజాయిషీ నోటీసులకు వర్మ జవాబులు ఇవ్వలేదు. పైగా ఇపుడు అభిశంసన తీర్మానంపై ఆయన సుప్రీం కోర్టు మెట్లెక్కారు. ఆయన పిటిషన్ విచారణకు రావాల్సి ఉంది. ఈతరుణంలో ఈసమావేశాల్లోనే జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడం, ఆ తీర్మానంపై చర్చించడం ఆపై పార్లమెంటు నిర్ణయం వంటివి వెలువడనున్నాయి. మార్చి 14న జస్టిస్ వర్మ వెకేషన్‌కు వెళ్లగా ఆయన నివాసంలో అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు ఆర్పేందుకు వచ్చిన ఫైర్ సిబ్బందికి ఆయన ఇంట్లో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. ఈ విషయాన్ని ఎవరికి చెప్పవద్దని జస్టిస్ వర్మ కుమార్తె వారికి చెప్పారు.దీంతో ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుంది. వెంటనే సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించలేదు. త్రిసభ్య కమిటీ విచారణ జరిపింది. ఈ కమిటీలో పంజాబ్, హరియాణా హైకోర్టు దిరి జస్టిస్ షీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ జస్టిస్ జీఎస్ సంధవాలియా, కర్నాటక హైకోర్టు అనుశివరామన్‌తో ఈ కమిటీ ఏర్పాటైంది. పదిరోజుల తర్వాత జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు నిజమేనని కమిటీ రిపోర్టు నిర్ధరించింది. ఆ రిపోర్టు ఆధారంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా మే 8న ఆయనపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి లేఖ రాశారు. 25 పేజీల రిపోర్టు కాపీని దిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ నివేదిక ఆధారంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకోసం ఎంపీల సంతకాల సేకరణ ప్రక్రియను ప్రారంభించారు. న్యాయమూర్తుల అభిశంసన ప్రక్రియ జడ్జెస్ ఎంక్వైరీ యాక్ట్ 1968 ప్రకారం జరుగుతుంది. ఈ ప్రక్రియ చాలా కఠినంగా, వివిధ దశల్లో ఉంటుంది. మొదటగా పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెడతారు. దీన్ని ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు. లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యులు సంతకం చేసిన నోటీసును స్పీకర్‌కుఇవ్వాలి. రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు సంతకం చేసిన నోటీసును ఛైర్మన్‌కు ఇవ్వాలి.

తీర్మానాన్ని ఆమోదించాక స్పీకర్ లేదా ఛైర్మన్ ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి లేదా భారత ప్రధాన న్యాయమూర్తి, ఏదైనా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఒక సీనియర్ న్యాయ నిపుణుడు ఉంటారు. పార్లమెంటులో జరిగే ప్రక్రియలో ఈ కమిటీ సదరు న్యాయమూర్తిపై వచ్చిన ఆరోపణలపై విచారిస్తుంది. సాక్ష్యాలను సేకరిస్తుంది. అంతే కాకుండా ఆ న్యాయమూర్తికి తన వాదనను వినిపించేందుకు అవకాశం కల్పిస్తుంది. విచారణ పూర్తయిన తర్వాత, కమిటీ తన నివేదికను స్పీకర్ లేదా ఛైర్మన్‌కు సమర్పిస్తుంది. నివేదికలో న్యాయమూర్తిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలితే అభిశంసన తీర్మానాన్ని పార్లమెంటులో చర్చకు పెడతారు. చర్చ అనంతరం ఉభయ సభలు తీర్మానాన్ని ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలి. అంటే సభకు కనీసంగా 50 శాతం మంది హాజరవ్వాలి. అందులో మూడింట రెండొంతుల మెజారిటీ ఓట్లు పడితే ఆ సభలో తీర్మానం ఆమోదం పొందుతుంది. తర్వాత, తీర్మానాన్ని మరొక సభకు పంపుతారు. అక్కడా ప్రత్యేక మెజారిటీతో ఆమోదం పొందాల్సి ఉంటుంది. రెండు సభలు తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత దాన్ని రాష్ట్రపతికి పంపిస్తారు. రాష్ట్రపతి అప్పుడు ఆ న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించడానికి ఆదేశాలు జారీ చేస్తారు. ఈ అంశంలో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇది పూర్తిగా పార్లమెంటులో జరిగే ప్రక్రియ. ఈ విషయంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టత నిచ్చారు.

# మా నాన్నే మళ్లీ బీహార్ సీఎం

## సిఎం నితీష్ తనయుడు నిశాంత్



**పాట్నా,జూలై 20:** బీహార్ ఈ ఏడాది చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, తన తండ్రి నితీష్ కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆయన కుమారుడు నిషాంత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు నితీష్ ఎంతో చేశారని, ప్రజలు ఎన్డీయేను గెలిపించి మరోసారి ప్రజాసేవచేసే అవకాశం ఆయన కల్పిస్తారని పాట్నాలో ఆదివారంనాడు మీడియాతో మాట్లాడుతూ నిషాంత్ చెప్పారు. మళ్లీ మా నాన్నగారే సిఎం అవుతారు. ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటుచేస్తుంది. గత 20ఏళ్లుగా ఆయనచేసిన సేవలు, పనులకు గుర్తింపుగా మరోసారి నితీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తా రనే నమ్మకం నాకుంది అని నిశాంత్ తెలిపారు.

రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందించిన 75 ఏళ్ల నితీష్ కుమార్ మరోసారి అధికారాన్ని ఆశిస్తున్నారు. బిజెపి సారథ్యంలోని ఎన్డీయేలో జెడియూ, చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ భాగస్వామిగా ఉన్నాయి. ఈసారి నితీష్ కుమార్ ఇండియా కూటమి నుంచి గట్టిపోటీని ఎదుర్కొనే అవకాశం ఉంది. తేజస్వి యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ, వామపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయి. నితీష్ పాపురాలిటీ తగ్గుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు ఆయన సారథ్యం వహించకపోవచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే బీహార్‌లో ఎన్డీయేకు నితీష్ సారథ్యం వహిస్తారని బిజెపి స్పష్టత ఇచ్చింది. నితీష్ కుమార్ 2013లో ఎన్డీయేను విడిచిపెట్టి తన చిరకాల ప్రత్యర్థి లాలూ ప్రసాద్ యాదవ్‌తో చేతులు కలిపారు. 2017లో ఆర్జేడీని వీడి తిరిగి ఎన్డీయేలోకివచ్చారు. 2022లో తిరిగి ఎన్డీయేతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీతో కలిసారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు మరోసారి ఆయన పీఎం మోడీక్యాంపులోకి వచ్చిచేరారు.

# వర్షాకాల సమావేశాల్లో ఎన్డీయేను ఇరుకునపెట్టే వ్యూహం

## విపక్ష కూటమి వర్చువల్ భేటీ

**న్యూఢిల్లీ,జూలై 20:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో బిజెపినేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ఇండియా కూటమి సన్నద్ధమైంది. ఈ మేరకు ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించింది. ఇండియా కూటమి కూటమికి చెందిన 24 రాజకీయ పార్టీల నేతలు వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నిలిపివేత, ట్రంప్ మధ్యవర్తిత్వం, బీహార్‌లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునర్విశ్లేషణ ప్రక్రియ తదితర అంశాలపై పార్లమెంట్‌లో కేంద్రాన్ని నిలదీయాలని నిర్ణయించారు. మీటింగ్ తర్వాత సమావేశానికి సంబంధించిన వివరాలను కాంగ్రెస్‌నేత ప్రమోద్ తివారీ మీడియాకు వెల్లడించారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను విస్మరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా తాము ఐక్యంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను లేవనెత్తుతామని తివారి స్పష్టంచేసారు. పార్లమెంట్ సజావుగా జరగాలని, తమ ప్రశ్నలకు మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాల్సిన 8 ప్రధాన అంశాలపై తీర్మానం చేశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి ప్రభుత్వ వైఫల్యంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం. ఆపరేషన్ సింధూర్‌ను ఆకస్మికంగా నిలిపివేయడం వెనుక గల కారణాలు ఏంటి?కాల్పుల విరమణ, వాణిజ్యంపై డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై వివరణ కోరడం. బిహార్‌లో ఎస్ఐఆర్ పేరుతో జరుగుతున్న ఓటుబ్యాంకు రాజకీయాలపై నిలదీయడం పాకిస్థాన్, చైనా, గాజా వంటి అంశాలపై ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ప్రశ్నించడం. డీలిమిటేషన్ ప్రక్రియ, దాని ప్రభావాలపై చర్చ. దేశంలో దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న అణచివేత సమస్యలను లేవనెత్తడం. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రభుత్వం నుంచి సమాధానం కోరడం. అలాగే, న్యాయమూర్తులు యశ్వంత్ వర్మ, శేఖర్ యాదవ్ కేసులను కూడా లేవనెత్తాలని కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నాయకులు ఈ సమావేశంలో తీర్మానించారు. బీహార్‌లో ఎస్ఐఆర్ పేరిట లక్షలాదిగా ఓటర్ల పేర్లు తొలగించడం కేంద్రం దుశ్చర్యగా విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్రగా దీన్ని పేర్కొన్నారు. ఇదొక అప్రకటిత ఎమర్జెన్సీగా అభివర్ణించారు. చైనా, పాకిస్థాన్, గాజా వంటి కీలక అంతర్జాతీయ అంశాల్లో భారత ప్రభుత్వం మౌనంగా ఉండటం విదేశాంగ పరంగా పరాజయమేనని కూటమి అభిప్రాయపడింది.

ఈ అంశాలపై పార్లమెంట్‌లో చర్చలు జరిగితే ప్రధాని నేరుగా హాజరై సమాధానం చెప్పాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల కేరళలో చేసిన వ్యాఖ్యలపై లెఫ్ట్ పార్టీలు అసహనం వ్యక్తం చేశాయి. ఆర్ఎస్ఎస్, లెఫ్ట్‌ను ఒకే గాటిన కట్టి రాహుల్ గాంధీ విమర్శించడంతో ఈ సమావేశంలో కమ్యూనిస్టు నేత డి.రాజా అభ్యంతరంచెప్పారు.

నిఘా వైఫల్యం ఉన్నప్పటికీ ఐబీచీఫ్‌కు ఎందుకు పదవీకాల పొడిగింపు ఇచ్చారనిప్రశ్నించారు. చోటుచేసుకుంది. కొంతకాలంగా ఇండియా కూటమికి దూరంగా ఉన్న టిఎంసి ఈ మీటింగ్‌కు హాజరైంది. వాస్తవానికి ఈ సమావేశం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరగాల్సి ఉంది, అయితే కొంతమంది ముఖ్య నాయకులు దిల్లీలో అందుబాటులో లేకపోవడం వల్ల వర్చువల్‌గా నిర్వహించారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఫోన్‌లో 'రమ్మీ' ఆడిన మంత్రి!



**ముంబై, జూలై 20:** ఒకపక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా.. మరోవైపు ఆ రాష్ట్ర మంత్రి తన సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడారు. దీనిని సంబంధించిన విడియో నెట్టింట వైరల్‌గా మారింది. మహారాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాణిక్‌రావు కోకాటె.. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఫోన్‌లో రమ్మీ ఆడుతున్నారని ఎన్సీపి (శరద్‌పవార్‌వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా దీనికి సంబంధించిన విడియోలను పంచుకున్నారు.రైతులు, వ్యవసాయ సమస్యల గురించి సభలో చర్చలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర మంత్రి ఇలా వ్యవహరించారని మండిపడ్డారు. రాష్ట్రంలో రోజుకు 8 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. అయినప్పటికీ వ్యవసాయ మంత్రి వీటన్నింటినీ పట్టించుకోకుండా ఆటలాడాతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి మంత్రులున్న ప్రభుత్వం.. పంట బీమా, రుణ మాఫీ, మద్దతు ధరల కోసం రైతులుచేసే డిమాండ్లను ఏం వింటుందని విమర్శించారు. అప్పుడప్పుడు పేద రైతుల పొలాలను సందర్శించండి మహారాజా అంటూ కోకాటెపై.. రోహిత్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికిసంబంధించిన విడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

ఇక, ఈ సంఘటనపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదని ఆరోపిస్తున్నాయి. దీనిపై శివసేన (యుబిటి) ప్రతినిధి ఆనంద్ దూబే స్పందిస్తూ.. మంత్రి కోకాటె రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి ఇప్పటివరకూ స్పందించలేదు.



## 20యేళ్లుగా కోమాలో ఉన్న యువరాజు కన్నుమూత

**దుబాయి,జూలై 20:** కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గడిచిన 20 ఏళ్లుగా కోమాలో ఉన్న సౌదీ యువరాజు అల్ వలీద్ బిన్ ఖాలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ మృతిచెందారు. ఆయన వయసు ప్రస్తుతం 36 సంవత్సరాలు. శనివారం అల్ వలీద్ కన్నుమూశాడని 'గ్లోబల్ ఇమామ్స్ కౌన్సిల్ తెలిపింది. సుదీర్ఘ కాలం కోమాలో ఉండటంవల్ల అల్ వలీద్ 'స్లీపింగ్ ప్రిన్స్'గా వార్తల్లో నిలిచారు. దాదాపు ఇరవై ఏళ్లగా కోమాలో ఉన్న ఆయన సుదీర్ఘ పోరాటం తర్వాత కన్నుమూశారని గ్లోబల్ ఇమామ్స్ కౌన్సిల్ పేర్కొంది. ఈ విషాదం నుంచి ఆ కుటుంబం త్వరగా కోలుకునే ధైర్యం భగవంతుడు ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపింది. సౌదీ యువరాజు అల్ వలీద్ 1990 ఏప్రిల్‌లో సౌదీ రాజు ఖాలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ దంప తులకు జన్మించారు. ఆయన బ్రిటన్‌లోని మిలి టరీ కాలేజీలో చదువుతుండగా 2005లో ఓ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి కోమాలో ఉన్న యువరాజుకు రియాద్ లోని ఓఆస్పత్రిలో చికిత్స అందించారు. ట్యూబ్ ద్వారా ఆహారం అందించేవారు. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నప్పటికీ కోలుకునే అవకాశం లేదని భావించి 2015లో దాన్ని తొలగించాలని వైద్యులు సిఫార్సు చేశారు. ఆయన తండ్రి అందుకు నిరాకరించారు. అయితే 2019 లో వలీద్ ఓసారి కోలుకున్నట్లు కనిపించారు. కానీ ఆ తర్వాత ఆయన స్థితిలో ఎలాంటి పురోగతి కనిపించలేదు.

## నాలుగేళ్లుగా సహజీవనం పెళ్లిదాకా వచ్చేసరికి హత్య

**అహ్మదాబాద్,జూలై 20:** ఆమె అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్, అతడేమో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్.. నాలుగు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నారు. కొంతకా లంగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుండగా శుక్రవారం రాత్రి ఆగ్రహం పట్టలేక ప్రియుడు ఆమె గొంతుకోసి చంపేసి ఆమె పనిచేస్తున్న పోలీస్ స్టేషన్‌కే వెళ్లి లొంగిపోయాడు. పోలీసుల వివరాల ప్రకారం అంజార్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అరుణాబెన్ నతుభాయ్ జాదవ్‌కు దిలీప్ డాంగ్చియాతో ఇన్ స్టాలో పరిచయం ఏర్పడింది. అదికాస్తా ప్రేమగా మారడంతో ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. వివాహం చేసుకునే విషయంపైనే రెండురోజులక్రితం ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో దిలీప్ ఆగ్రహం పట్టలేక అరుణా బెన్ గొంతుకోశాడు.

# రష్యాతో శాంతిచర్చలకు సిద్ధమే!

## ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్‌స్కీ



**క్యీవ్, జూలై 20:** రష్యాతో గత నెలలో నిలిచిపోయిన శాంతి చర్చలను తిరిగి ప్రారంభించేందుకు తాము ఉన్నామని ఉక్రెయిన్ ప్రకటించింది. రష్యాతో వచ్చే వారం చర్చలు జరిపేందుకు అధికారిక ప్రతిపాదనను పంపినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్ స్కీ ధృవీకరించారు. దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చర్చల ప్రతిపాదనను జాతీయ భద్రతా మండలి కార్యదర్శి రుస్తెమ్ ఉమెరోవ్ రష్యా ప్రతినిధులకు అందించారని జెలెన్ స్కీ తన ప్రసంగంలో తెలిపారు. యుద్ధాన్ని ఆపేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయని పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో రష్యా వెనుకడుగు వేస్తోందని విమర్శించారు. రష్యా ఇలా చేయడం ఒత్తిడిపెంచి ఆపాలని స్పష్టం చేశారు. పుతిన్‌తో ముఖాముఖి సమావేశానికి తాను సిద్ధంగా ఉన్నానని జెలెన్ స్కీ పునరుద్ఘాటించారు. ఇరు దేశాల మధ్య శాశ్వత శాంతి కోసం నాయకత్వ స్థాయిలో ఒక సమావేశం అవసరమని ఆయన నొక్కి చెప్పారు. అయితే అమెరికా ఒత్తిడితోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఈ చర్చల ప్రతిపాదనను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై రష్యా ఇప్పటివరకు ఎటువంటి స్పందన ఇవ్వలేదు. అయితే క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఇటీవల మాట్లాడుతూ, శాంతి చర్చలకు మరింత ఇరు దేశాల నాయకుల మధ్య మరింత చొరవ అవసరమన్న జెలెన్ స్కీ వ్యాఖ్యలతో తాము ఏకీభవిస్తున్నామన్నారు. ఉక్రెయిన్ మాజీ రక్షణ మంత్రి అయిన రుస్టెమ్ ఉమెరోవ్ గతవారం నేషనల్ సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ కౌన్సిల్ అధిపతిగా నియమితులయ్యారు. ఈ క్రమంలో చర్చలకు సంబంధించిన బాధ్యతలను ఆయనకు అప్పగించారు. ఈ ఏడాది ప్రారంభంలో టర్కీలో జరిగిన రెండు రౌండ్ల చర్చల్లోనూ ఆయన తన దేశ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. అయితే ఆ చర్చలు పెద్దగా సత్ఫలితాలను ఇవ్వలేదు.

# హెచ్1బి వీసా జారీలో సవరణలు

## శ్వేతసౌధం పరిశీలనలో ప్రతిపాదనలు





**వాషింగ్టన్,జూలై 20:** హెచ్1బీ వీసాల ప్రక్రియలో మరో కొత్త అంశం తెర ముందుకు వచ్చింది. వీసా జారీ ప్రక్రియలో ట్రంప్ కార్యవర్గం కీలక మార్పులు చేసేందుకు నిర్ణయించింది. హెచ్1బీ వీసాలు జారీ పరిమితిని ఏటా కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉన్నాయి. వీటిలో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ చేసిన వర్కర్ల కోసం రిజర్వు చేశారు. ఎలాంటి పరిమితిలేని వీసాలను విశ్వవిద్యాలయాల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు. ప్రస్తుతం ప్రాసెస్‌ను నిలిపివేసినట్లు యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. అందుకు కారణం 2026 వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడం. దీంతో 2026 ఏడాదికి లాటరీ విధానం బహుశా ఉండకపోవచ్చు. లాటరీ విధానంలో వీసా దారులను ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియ తర్వాత ఆయా కంపెనీలు తమకు వచ్చిన వీసాల్లో, అక్టోబర్ నాటికి విధుల్లో చేరాల్సిన కార్మికుల దరఖాస్తులను సమర్పిస్తాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చాక సదరు పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారంగా వీసాలు జారీ చేశారు. కంపెనీలు మరింత మంది ఉన్నత స్థాయి నిపుణులను నియమించుకొనేలా ప్రోత్సహించేందుకు ఈ విధానం అమలు చేసినట్లు తెలుస్తోంది. నాడు బై అమెరికన్, హైర్ అమెరికన్ అనే కార్యక్రమం కింద దీన్ని నిర్వహించారు. 2021లో జో బైడెన్ అధికారంలోకి వచ్చాక దీన్ని పక్కనపెట్టారు. ఇక తాజాగా డీహెచ్‌ఎస్ పంపిన ప్రతిపాదనపై దాదాపు వెయ్యి వరకు పబ్లిక్ కామెంట్లు వచ్చినట్లు సర్వేలు పేర్కొంటున్నాయి. దీని వల్ల హెచ్1బీ ఉద్యోగులు తక్కువగా అందుబాటులో ఉంటారని తెలిపింది. వాస్తవానికి ఏ కంపెనీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకుండా ఈ లాటరీ విధానాన్ని తీసుకొచ్చారు. కానీ పెద్ద పెద్ద కంపెనీలు అధిక దరఖాస్తులు చేసి ఎక్కువ వీసాలను దక్కించుకొంటున్నాయి. ఈ లాటరీ విధానాన్ని తొలగించాలని ఈ ఏడాది జనవరిలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్రోగ్రెస్ అనే మేధోమథన సంస్థ సూచించింది. జీతం, సీనియార్టీ ఆధా రంగా వీసాలు జారీ చేస్తే వాటి ఆర్థిక విలువ 88 శాతం పెరుగుతుందని తెలిపింది.

# మూడుదేశాల్లో తీవ్రస్థాయి భూకంపాలు!

**మాస్కో, జూలై 20:** రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెట్రోపవ్‌లావ్‌స్కీ కామ్చాట్కా నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జియోలాజికల్‌సర్వే తెలిపింది. వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు. ఇరాన్‌లో కూడా మరోసారి భూమి కంపించింది. ఆదివారం తెల్లవారుజామున ఉత్తర ఇరాన్‌లో భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.2గా నమోదయింది. మరోవైపు తజికిస్తాన్‌లో కూడా భూకంపం వచ్చింది. తెల్లవారుజామున 1 గంటలకు భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం 160 కిలోమీటర్ల లోతులో ఉంది. భారత్‌లోని అస్సాంలోనూ భూ ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. నాగావ్ జిల్లాలో2.9 తీవ్రతతో భూకంపం వచ్చింది.

# సంక్షిప్తంగా..

## మలేరియాపై పోరుకు ఐసిఎంఆర్ కొత్త టీకా




**న్యూఢిల్లీ, జూలై 20:** మలేరియాను నివారించడంలో భారత్ మరో ముందడుగు వేసింది. దేశంలో మలేరియాను రూపుమాపడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) అడ్‌ఫాల్సీవాక్స్ అనే బహుళ-దశల స్వదేశీ రీకాంబినెంట్ చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తోంది. ఐసిఎంఆర్ దాని ప్రాంతీయ వైద్య పరిశోధనా కేంద్రం, భువనేశ్వర్ (ఆర్ఎంఆర్‌సిబిబి), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ (ఎన్ఐఎంఆర్) ద్వారా బయో టెక్నాలజీ విభాగం-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ (డిబిటి-ఎన్ఐఐ) భాగస్వామ్యంతో అడ్‌ఫాల్సీవాక్స్ అనే రీకాంబినెంట్ చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. అడ్‌ఫాల్సీవాక్స్ అనేది మలేరియాను కలిగించే ప్లాస్మోడియం పరాన్నజీవి రక్తంలో ఉన్న రెండు క్లిష్టమైన దశలను లక్ష్యంగా చేసుకోవడానికి రూపొందించిన మొట్టమొదటి చిమెరిక మలేరియా వ్యాక్సిన్.

## విమానం గాల్లో ఉండగానే ఇంజిన్‌లో మంటలు..

**వాషింగ్టన్, జూలై 20:** విమానం గాల్లో ఉండగానే ఇంజిన్‌లో మంటలు చెలరేగిన ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. లాస్‌ఏంజెలెస్ నుంచి అట్లాంటాకు వెళ్తున్న డెల్టా ఎయిర్‌లైన్స్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పైలట్లు అప్రమత్తమవడంతో విమానం వెనక్కి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. డెల్టా ఎయిర్‌లైన్‌కు చెందిన బోయింగ్ 767-400 విమానం లాస్‌ఏంజెలెస్ నుంచి అట్లాంటాకు బయలుదేరింది. విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సమస్య ఎదురైంది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన పైలట్లు ఎయిర్‌పోర్టు సిబ్బందికి సమాచారం ఇచ్చి.. విమానాన్ని వెనక్కి మళ్లించారు. లాస్‌ఏంజెలెస్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా దిగింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే రన్‌వేపైకి వచ్చి మంటలను అదుపు చేశారు.

## పాకిస్థాన్‌లో వర్ష బీభత్సం..200 మంది మృతి



**ఇస్లామాబాద్, జూలై 20:** పొరుగు దేశం పాకిస్థాన్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. వర్షకాలంలో ముఖ్యంగా జూన్ నుంచి సెప్టెంబరు మధ్యకాలంలో పాక్‌లో భారీ వరదలు సంభవిస్తాయి. ఫలితంగా కొండచరియలు విరిగిపడుతూ, అపారనష్టం వాటిల్లుతుంటుంది. ఇటువంటి విపత్తుల కారణంగా ఇటీవలి కాలంలో 100 మంది పిల్లలతోసహా 200 మందికిపైగా జనం ప్రాణాలను కోల్పోయారని, 500 మందికిపైగా జనం గాయపడ్డారని పాకిస్థాన్ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్ఎండిఎ) తెలిపింది. అధికారిక డేటా ప్రకారం.. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధికంగా 123 మంది మృత్యువాత పడ్డారు. అలాగే ఖైబర్ పఖ్తుంఖ్వాలో 40, సింధ్‌లో 21, బలూచిస్తాన్‌లో 16, ఇస్లామాబాద్, పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్‌లో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు.

## పెట్రోలింగ్ చేస్తున్న ఏడుగురు పోలీసులు అదృశ్యం..

**పెషావర్, జూలై 20:** పెట్రోలింగ్ విధుల్లో ఉన్న ఏడుగురు పోలీసు సిబ్బంది అదృశ్యమైన ఘటన పాక్‌లో కలకలం రేపుతోంది. పాకిస్థాన్‌లోని వాయువ్య ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఈ ఘటన చోటుచేసుకుంది. అఫ్ఘానిస్థాన్ సరిహద్దులోని సౌత్ వాజిరిస్థాన్ జిల్లాలో రెండు వేర్వేరు ప్రదేశాల్లో ఏడుగురు పోలీసులు అదృశ్యమైనట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. వీరిలో ముగ్గురు లద్దా పోలీసుస్టేషన్‌కు చెందినవారు కాగా.. మిగతా నలుగురు సర్వాకై పోలీస్ స్టేషన్ పరిధిలోని టాంగా-చాగ్మాలి ప్రాంతంలో అదృశ్యమైనట్లు పేర్కొన్నారు. వీరిలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ కూడా ఉన్నట్లు తెలిపారు. పెట్రోలింగ్ చేస్తున్న సమయంలోనే వీరంతా అదృశ్యమయ్యారన్నారు. వారి ఆచూకీకి సంబంధించి తమకు ఇంకా ఎలాంటి అందలేదని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.



గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు జ్ఞాపికను బహూకరిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో బోనాలు ఉత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని రామ్‌నగర్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో ఆదివారం నిర్వహించిన బోనాలు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, మల్కాజిగిరి లోకసభసభ్యుడు ఈటల రాజేందర్, మాజీ మంత్రులు మర్రి శశిధర్‌రెడ్డి, సి. కృష్ణయాదవ్, బండారు దత్తాత్రేయ సతీమణి బండారు వసంత, బండారు విజయలక్ష్మి ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉస్మానియా వర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ హాజరు కానున్నారు. యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో ఆగస్టులో నిర్వహించనున్నారు. 1917లో ఏర్పడిన ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను యూనివర్సిటీ ఇప్పటికే ప్రారంభించింది. ఆగస్టులో జరగనున్న 84వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్ పాల్గొని ప్రసంగిస్తారని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ప్రకటించారు. యూనివర్సిటీ కులపతి(ఛాన్స్‌లర్) అయిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గత రెండేళ్లల్లో వివిధ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి పట్టాలు, బంగారు పతకాలు, స్నాతకోత్సవ పట్టాలు, పరిశోధక డిగ్రీలు అందించనున్నారు.

యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సంబంధించి ఇప్పటికే విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలల్లో యూనివర్సిటీలో కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలు, డిప్లొమాలు, బంగారు పతకాలను స్నాతకోత్సవంలో ప్రధానం చేయనున్నారు. నవంబర్ 1, 2023 నుండి .. ఆగస్టు 6, 2025 మధ్యకాలంలో పరిశోధక డిగ్రీ(పిహెచ్‌డి) పొందిన విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నారు. పట్టా పొందేందుకు అర్హత కలిగిన విద్యార్థులు పట్టాలు పొందేందుకు దరఖాస్తులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆలస్య రుసుము లేకుండా ఆగస్టు 7 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి యూనివర్సిటీ అవకాశం కల్పించింది. ఆలస్య రుసుముతో ఆగస్టు 12 వరకు అవకాశమిచ్చారు. పూర్తి వివరాలకు ఓయూ వెబ్ సైట్‌లో పొందవచ్చని యూనివర్సిటీ ప్రకటించింది.



బిసి సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

## రిజర్వేషన్లు అమలయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల అమలు, కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించిన అంశాలపై భవిష్యత్తు కార్యాచరణ చర్చించడానికి ఆగస్టు 3న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా, మండల, రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు హాజరుకావాలని కోరారు. ఆదివారం బిసి భవన్‌లోజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాజాగా జరగబోయే స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అమలుకు తీసుకోవలసిన కార్యచరణ రూపొందించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. బీసీలందరూ ఈ రిజర్వేషన్లు కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో కులగణన చేపట్టాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండును కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. బిసిల విద్య ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని, బిసిలకు పారిశ్రామిక పాలసీలో 50 శాతం కోటా ఇవ్వాలని, హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో ఎస్‌సీ,ఎస్‌టీ,బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని, ప్రైవేటు రంగంలో ఎస్‌సి,ఎస్‌టీ, బీసిలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ బీసీ సంఘాల నాయకులూ గుజ్జ కృష్ణ ,నీల వెంకటేష్, అంజి, లింగయ్య యాదవ్,ఆశిష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులవేళ మృతదేహాలను గుర్తించేందుకు ఎన్డీఆర్‌ఎఫ్‌లోకి ప్రత్యేక జాగిలాలు

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** విపత్తుల నిర్వహణలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్‌ఎఫ్) అందించే సేవల గురించి తెలిసిందే. వరదలు, భూకంపాలు, కొండ చెరియలు విరిగిపడినపుడు, ఘోర రైలు, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించే ఎన్‌డిఆర్‌ఫ్ సిబ్బంది ఇప్పటి వరకు బాధితులను రక్షించడానికి ప్రాధాన్యత ఇస్తుండగా ఇకముందు ఈ తరహా ఘటనల్లో మరణించిన వారి మృతదేహాలను వెలికి తీసేందుకు చొరవ తీసుకోనుంది. ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన జాగిలాల బృందం త్వరలో రంగంలో దిగనుంది. ఈ జాగిలాల మొదటి బ్యాచ్ ఇప్పటికే శిక్షణ తీసుకుంటుండగా త్వరలో ఇది పూర్తికానుంది. జాగిలాలు విపత్తుల వేళ శిధిలాలలో మృతదేహాలను గుర్తించేందుకు వీలుగా శవాల వాసను పోలివుండే ఒక రకమైన సెంట్ వాసనను విదేశాల నుంచి తెప్పించి వీటి చేత జాగిలాలకు శిక్షణ ఇస్తు న్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా బెల్జియం, మాలినోయిస్, లాబ్రాడార్ జాతులకు చెందిన జాగిలాలకు విపత్తుల సమయాల్లో మృత దేహాలను గుర్తించే శిక్షణ ఇస్తున్నారు.

తమిళనాడు, ఉత్తరప్రదేశ్ లోని ఎన్డీఆర్‌ఎఫ్ బెటాలియన్లలో అరడజనకు పైగా జాగిలాలకు శిక్షణ పూర్తి కావస్తుండగా త్వరలోనే తొలిబ్యాచ్ జాగిలాలు విధుల్లో చేరనున్నాయి. విపత్తుల సమయంలో ప్రాణాలను కాపాడడంపై ఎన్‌డిఆర్‌ఫ్ ఇంతకాలం ఎక్కువగా దృష్టి సారిస్తున్నా తమ వారి కోసం, ఒక వేళ చనిపోయి వుంటే మృత దేహాల కోసం బాధి త కుటుంబాలు పడుతున్న వేదనను గమనించి ఈ ఏర్పాట్లు చేసినట్లు ఎన్‌డిఆర్‌ఫ్ అధికారులు చెబుతున్నారు. ఇంత కాలం విపత్తుల వేళ మృతదేహాల గుర్తింపు కష్టంగా వుండేదని, చాలా ఘటనలో మరణించిన వారి శవాలు దొరికేవి కావని, కొన్ని సార్లు కష్టంగా రోజుల తరువాత అవయవాలు లభించేవని ఎన్‌డిఆర్‌ఫ్ అధికారులు తెలిపారు. విపత్తుల వేళ ప్రాణాలతో బయటపడ్డ వారి కంటే చనిపోయిన వారిని గుర్తించడం చాలా కష్టంగా మారుతుండడం తెలిసిందే. కొన్ని ఘటనల్లో ప్రమాదం జరిగిన ప్రాంతా నికి చాలా దూరంలో మృ తదేహాలు లభిస్తుండగా ఇంకొన్ని చోట్ల మట్టిలో కూరుకుపోయిన స్థితిలో వుంటున్నాయి. ఈ తరహా ఘటనల్లో మృతదేహాలను గుర్తించాలంటే ఇప్పు డున్న జాగిలాలకు సాధ్యం కావడం లేదు. విదేశాల్లో మృతదేహాలను, మానవ అవయవాలను గుర్తించేందుకు వీలుగా జాగిలాలకు ప్రత్యేకంగా శిక్ష ణ ఇచ్చి వాటి సేవలను వాడుకుంటున్నారు. ఈ తరహా ఏర్పాట్లు దేశంలోనూ చేసేందుకు నిర్ణయించిన ఎన్డీఆర్‌ఎఫ్ ఇందుకోసం ప్రత్యేకంగా ఎంపిక చేసిన జాగిలాలకు శిక్షణ ఇస్తోంది. వచ్చే నెలలో వీటి శిక్షణ పూర్తవుతుందని ఎన్డీఆర్‌ఎఫ్ అధికారులు తెలిపారు. అనంతరం వీటిని దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన బెటాలియన్లలో అందుబాటులో వుంచుతామని వారు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఈ జాగిలాలు ఏ మేరకు విజయ వంతమవుతాయనేది పరిశీలించి అనంతరం మరిన్ని జాగిలాలకు శిక్షణ ఇస్తామని అధికారులు వెల్లడించారు. ఇటీవల శ్రీశైలం ఎస్ఎల్‌బిసి సొరం గంలో కార్మికులు చిక్కుకుపోయిన సమయంలో వారి ఆచూకి కొనుగొనేందుకు రాష్ట్ర పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఎంత కష్టపడ్డారో తెలిసిందే. ఈ సమయంలోనే కేరళ పోలీసు విభాగానికి చెందిన రెండు జాగిలాలు రంగంలో దిగి మృతదేహాల గుర్తింపులో పోలీసులకు సహాయం అందించాయి. కేరళలోని వయనాడ్‌లో యేడాది క్రితం కొండ చరియలు విరిగిపడినపుడు మట్టిలో కూరుకు పోయిన మృతదేహాల గుర్తింపుకు, ఇతర సహా యక చర్యల్లో ఈ జాగిలా లనే ఉపయోగించారు. ఇప్పుడు ఎన్డీఆర్‌ఎఫ్ ఇదే తరహాలో శిక్షణ పొందిన జాగిలాలను రంగంలో దించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.



ఎన్‌డిఆర్ఎఫ్‌లో మృతదేహాలను గుర్తించేందుకు కొత్తగా శిక్షణ పొందుతున్న ప్రత్యేక జాగిలాలు

## గ్రాండ్‌గా శ్రీచైతన్య కావూరి హిల్స్ జోన్ ఫ్రెషర్స్‌డే వేడుక

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** నలభై ఏళ్లుగా విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రైజ్ ఆఫ్ అజీవర్స్ అండ్ రాక్‌స్టార్స్ 2కె25(ఆర్‌వోఏఆర్) పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలను శ్రీచైతన్య కావూరి హిల్స్ జోన్ ఘనంగా నిర్వహించింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ వేడుక విద్యార్థినీ, విద్యార్థులలో ఉత్తేజాన్ని, నూతన ఆశయాలను నింపింది. ఈ కార్యక్రమానికి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సుష్మ బొప్పన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... "ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. శ్రీచైతన్య అందిస్తున్న ప్రపంచస్థాయి విద్యా వేదికను మెరుగైన రిజల్ట్స్ కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఐఐటి-జెఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థులు సాధిస్తున్న అఖండ విజయాలు, నాసా, ఐఎస్‌డిసి వంటి అంత ర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలుస్తున్న విద్యార్థుల ప్రతిభాపాట వాలు గురించి ప్రశంసలు గుప్పించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి, గెస్ట్ ఆఫ్ హానర్‌గా పాల్గొని విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు. మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ జీ, ప్రత్యేక అతిథిగా, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గెస్ట్ ఆఫ్ హానర్‌గా సందడి చేశారు. సినీ నటుడు హైపర్ ఆది గెస్ట్‌గా హాజరై విద్యార్థులతో తమదైన శైలిలో నవ్వులు పంచుకున్నారు. ఈ వేడుక ద్వారా విద్యార్థుల్లో భవిష్యత్ లక్ష్యాలపై మరింత స్పష్టత, ప్రేరణ అందించాలని నిర్వాహకులు వెల్లడించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, విజయోత్సాహాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## స్విట్జర్లాండ్‌లో జరిగే బతుకమ్మ వేడుకలకు రండి

### మంత్రి జూపల్లిని ఆహ్వానించిన ఇండియన్ అసోసియేషన్

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త :** ఇండియన్ అసోసియేషన్, స్విటరాండ్ సెక్రెటరీ వేదాంతం కిరణ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు డి.అవినాష్ పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపలి కృష్ణారావును సెక్రటేరియట్ లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బెర్న్ నగరం స్విటరాండ్ నందు నిర్వహించే బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి జూపలి వేదాంతం కిరణ్, ఎగిక్యూటివ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి వీలు చూసుకుని తప్పకుండా హాజరవుతానని వారికి హామీ ఇచ్చారు.

## సాహితీయోధుడు దాశరథి

### ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్

### ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డికి 'కిన్నెర-దాశరథి' పురస్కారం ప్రదానం



ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డికి 'కిన్నెర-దాశరథి' పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ బి.కృష్ణమోహన్, చిత్రంలో డాక్టర్ కె.వి.రమణాచారి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 20, ప్రభాతవార్త:** తెలుగుజాతికి సేవ చేసిన వారిని స్మరించుకుంటే భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా ప్రముఖ కవి, విమర్శకులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డికి 'కిన్నెర -దాశరథి' పురస్కారం ప్రదానోత్సవ సభ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ కృష్ణమోహన్ పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. ఈదివిలో విరిసిన పారిజాత పరిమళాలు దాశరథి గీతాలు అని అన్నారు. పద్య, గేయ, కవితా రచనలు స్వైర విహారం చేస్తున్న రోజుల్లోనే దాశరథి 'తరతరాల బూజు నిజామ్ రాజు' కవితలు రాశారని, ఆయన ఒక సాహితీ సమరయోధుడు అని కీర్తించారు. అంత గొప్ప సాహితీ సమరయోధుడు అయినా కూడా సృజనాత్మకమైన వ్యక్తిగా పేరును సంపాదించారన్నారు. ముఖ్యంగా చలనచిత్ర రంగంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నో గొప్పగొప్ప పాటలను రాశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ రూపానికి వామనుడైనా ఆయనలో ఉండే సంఘర్షణకు ఆత్మవిశ్వాసం, వాగ్ధాటితో సారస్వతలోకంలో త్రివిక్రముడైనటువంటి గొప్ప వ్యక్తి దాశరథి అని అన్నారు. అన్ని ప్రక్రియలను స్పృషించిన దాశరథి ఆయా రంగాల్లో రాణించారన్నారు. తెలంగాణ ప్రాంతంమంటే అపారమైన ప్రేమ కలిగి ఉండేవాడని, తెలంగాణ తల్లి కంగాతవల్లే, తెలంగాణ లేమ సౌందర్య సీమ, నా తెలంగాణ కోటి అందాల జాన, నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ అంటూ కలువరించి, పలువరించి జైలు జీవితం అనుభవించినంత కాలం రాష్ట్రం, ప్రాంతం కోసం నిజామ్‌ను ఎదిరిస్తానని చెప్పిన వ్యక్తి దాశరథి అని అన్నారు. నిజామాబాద్‌లో ఇందూరు జైలులో ఉన్న సమయంలో 'ఓ నిజామ్ పిశాచమా కానరాడు నిన్ను పోలిన రాజు ...నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ రాసిన వ్యాఖ్యలు నేటికి ప్రజల్లో మారుమ్రోగుతూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయుడు టి.ఉడయవర్లు, ప్రముఖ రచయిత కె.ప్రభాకర్, దాశరథి కుమార్తె ఇందిరా గౌరీశంకర్, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 'దాశరథి సినీ సంగీత విభావరి'లో గాయనీ గాయకులు బాలకామేశ్వర రావు, డాక్టర్ ఎ.నాగేశ్వరరావు, వి.ఎ.లక్ష్మి, సురేఖామూర్తి తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## గిరిజనుల స్వయంఉపాధికి రూ.2,370 కోట్లు

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గిరిజనులకు స్వయం ఉపాధి పథకాల నిమిత్తం ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2,370 కోట్లను కేటాయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి వివిధ స్కీమ్స్ అమలు చేసేందుకు ట్రైకార్ (తెలంగాణ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్) బోర్డు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ సంక్షేమ భవన్ లో ఛైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన ట్రైకార్ బోర్డు మీటింగ్ జరిగింది.

ఈ యేడాది రాష్ట్రంలోని 1,40,243 మంది గిరిజనులకు రాజీవ్ యువ వికాసం ద్వారా లోన్లు ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే గిరిజన రైతులకు సోలార్ పవర్, ఉచిత మోటార్ అందజేయనుంది. వివిధ స్వయం ఉపాధి పథకాల నిమిత్తం ట్రైబల్ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. అంతేకాకుండా సొంతగా వ్యాపారం స్థాపించుకునేందుకు సీఎం ఎస్టీ ఎంట్రపెన్యూర్ షిప్, ఇన్నొవేషన్ స్కీమ్ కింద తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వాలని గిరిజన సహకార సంస్థ బోర్డు తీర్మానించింది.



అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తదితరులు

## పాతబస్తీలోని అన్ని ఆలయాల్లో అత్యంత వైభవంగా బోనాల ఉత్సవాలు

**హైదరాబాద్ (చార్మినార్), జూలై 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతనగరంలో ఆదివారం అత్యంత వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరిగాయి. ఆషాడ మాసం సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం, హరిబౌలి బంగారు మైసమ్మ దేవాలయం, మీరాలమండి మహంకాళేశ్వరి ఆలయం, సుల్తాన్‌షాహి జగదాంబ ఆలయం. ఉప్పుగూడ మహంకాళి ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మీ మందిరం, దూద్‌బౌలిలోని మహరాజ్‌గంజ్ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంతో పాటు పాతనగరం ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి పరిధిలోని ఇరవై రెండు దేవాలయాలలో ఆదివారం ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి దేవాలయంలో ప్రభుత్వం తరుపున అమ్మ వారికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటి స్పీకర్ రామచందర్ నాయక్, మాజీ మంత్రి గీతారెడ్డి, బిసి కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ఛైర్మన్ జి.రాఘవేందర్, కమిటి ప్రతినిధులు ఎస్.పి.క్రాంతి కుమార్‌లు అమ్మవారికి పూజలు నిర్వహించారు. సుల్తాన్‌షాహి శ్రీ జగదాంబ ఆలయంలో కమిటి ఛైర్మన్ రాకేష్ తివారి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, ఎంపి ఈటల రాజేందర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్‌తో పాటు పలువురు ఆలయాన్ని సందర్శించి అమ్మ వారికి పూజలు జరిపారు. పాతబస్తీ దూద్‌బౌలిలోని పైనీరు ముత్యాలమ్మ ఆలయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, మందిరం కమటి ఛైర్మన్ ఆనంద్ గుప్తలు అమ్మవారికి పూజలు నిర్వహించారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మ వారికి ప్రభుత్వం తరుపున రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు పలువురు మంత్రులు, ఎంపిలు, కార్పొరేటర్లు, అధికారులు చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వ హించారు. కాగా పాతబస్తీలోని 268 మహంకాళీ ఆలయాలలో ఆదివారం వైభవంగా బోనాలు ఉత్సవాలు జరిగాయి.




తెలంగాణ యూనియన్ బ్యాంకు గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ మహాసభలో మాట్లాడుతున్న ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

## బ్యాంకుల్లో పనిచేస్తున్న అప్రైజర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

### ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** బ్యాంకులలో పనిచేస్తున్న అప్రైజర్స్‌కు ఉద్యోగ భద్రత, మెరుగైన అప్రెయిజర్ చార్జీల చెల్లింపు, తగిన గౌరవం, పని గంటల విధానం కోసం ఎఐబిఇఎ తన వంతు కృషి చేస్తుందని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ (ఎఐబిఇఎ) కార్యదర్శి బి.ఎస్.రాంబాబు చెప్పారు. తెలంగాణ యూనియన్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ మొదటి మహాసభ ఆదివారం హైదరాబాద్‌లోని పర్వానాహాల్‌లో జరిగింది. సమావేశానికి తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.రాఘవాచారి అధ్యక్షత వహించగా, సమావేశాన్ని ఉద్దేశించి బిఎస్ రాంబాబు, ఎ పిటిబిఇఎఫ్ అధ్యక్షులు టి.రవీంద్రనాథ్, యుబిఏ ఈయుటిఎస్ ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వి.రాఘవాచారి, విశ్వకర్మ ఆత్మగౌరవ భావన ట్రస్ట్ ఛైర్మన్ ఎల్.వెంకటాచారి, హైకోర్టు న్యాయవాదులు రఘునాథ్, పి.శ్రీనివాస్, కె.అనంత చారి ప్రసంగించారు.

తొలుత బి.ఎస్.రాంబాబు ప్రసంగిస్తూ గతంలో బ్యాంకింగ్ రంగం, ఉద్యోగుల సమస్యలపై యాజమాన్యాలు, పాలకులు బ్యాంకు ఉద్యోగుల యూనియన్ చర్చలు జరిపి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం చేసుకునేవని, ఇటీవలి కాలంలో బ్యాంకుల యజమాన్యాలు, పాలకులు ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు కూడా నిరాకరిస్తుండడం గర్హనీయమన్నారు. ఫలితంగా ఉద్యోగులు, బ్యాంకింగ్ వ్యవస్థ అనేక సవాళ్లు, సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. యూనియన్ బ్యాంకులో గోల్డ్ లోన్‌లు నిలిపివేయాలని కొంతమంది అధికారులు అనధికారికంగా తీసుకున్న నిర్ణయంపై ఏఐబిఏ బ్యాంకు ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్‌కు లేఖ రాసి బంగారంపై రుణాలను నిలిపివేయడం వల్ల బ్యాంకుపై ఖాతాదారులలో అపనమ్మకం ఏర్పడుతుందని, ఫలితంగా బ్యాంకు ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించినట్లు ఆయన చెప్పారు. సమా వేశంలో టిఏబిజిఏఎఫ్ ముఖ్య సలహాదారులు టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె.విజయ్ కుమార్, కోశాధికారి ఆ ర్.సతీష్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస చారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.అనంత రాములు, కార్యవర్గ సభ్యులు, పి.శ్రీకాంత్, జి.నాగ రాజు, యుబిఏఈయుటిఎస్ కార్యదర్శులు కె.రాజేష్ కుమార్ పి.సుధాకర్ రెడ్డి, పి.శ్రీకాంత్, వి.రాజేష్ మనోజ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ద్వారా డ్రైవర్, కండక్టర్ నియామకాలను ఆపేయాలి

### ఆర్‌టిసిలో యూనియన్లకు అనుమతించాలి..

### విలీన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### ప్రభుత్వానికి ఎస్‌డబ్ల్యుయు జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి)లో ఔట్ సోర్సింగ్ విధానంలో చేపట్టనున్న డ్రైవర్, కండక్టర్ పోస్టుల నియామకాలను వెంటనే ఆపేయాలని టిజిఎస్‌ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూయు ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్‌టిసిలో యూనియన్లను అనుమతించాలని.. అలాగే ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీనం ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. 2021వేతన సవరణ, విద్యుత్ బస్సుల పథకంలో సవరణ, డ్రైవర్, కండక్టర్ల తో పాటు ఇతరత్ర పోస్టులను ఔట్ సోర్సింగ్ ద్వార చేస్తున్న నియామకాలను ఆపివేసి అన్ని కేటగిరీలలో రెగ్యులర్ నియామాలు చేపట్టాలన్నారు. అలాగే సిబ్బందిపై పనిభారాలు తగ్గించేలా చర్యలు తీసుకుంటూ.. వేదింపులు ఆపాలని యాజమాన్యాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనీఫేస్టోలో పెట్టిన సమస్యలను.. ప్రభుత్వం వచ్చి 20 నెలలు అవుతున్న పరిష్కరించక పోవడాన్ని తప్పు పట్టారు. సంవత్సరం నుండి 3038 పోస్టులకు శాంక్షన్ ఇచ్చినామని రిక్రూట్ చేస్తున్నామని పదే పదే చెప్పుకుంటు ఆ నియామకాలు చేపట్టకుండ ఆర్‌టిసి చరిత్రలో లేనివిధంగా ప్రయివేటు ఏజెన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ పద్దతిలో డ్రైవర్ల, కండక్టర్ల నియామకాలు చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మహాలక్ష్మి పథకం వలన పెరిగిన రద్దికీ అనుగుణంగా బస్సులు పెంచకుండా.. రిటైర్ అయిన వారి స్థానంలో నియామకాలు చేపట్టకుండా.. ఉన్న కార్మికుల పైన విపరీతమైన పనిభారాలు పెంచుతూ కార్మికులను వేధిస్తున్న విషయాలపై.. వాటితోపాటు కార్మికుల సమస్యలపైన పలుమార్లు ప్రభుత్వానికి, ఆర్‌టిసి యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ.. అలాగే బస్సు భవన్ ముట్టడించినా కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మిక సంఘాలతో మాట్లాడక పోవడాన్ని టిజిఎస్ ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయుసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే 2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగ మాస్టర్ ఫే స్కేల్ ఇవ్వాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్‌టిసిలో గత ప్రభుత్వం యూనియన్లను అనుమతించకుండా వెల్ ఫేర్ కమిటీలను ప్రోత్సయించిదని.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 20 నెలలైనా రుపాయి ఖర్చులేని వెల్‌ఫేర్ కమిటీలను రద్దుచేసి ట్రేడ్ యూనియన్లను అనుమతించక పోవడం వలన గత బిఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాల నలో పనిభారాలు పెంచడం, కార్మికులపై వేధింపులు పెరిగాయన్నారు. ఆర్‌టిసిలో యూనియన్లను అనుమతించాలన్నారు. ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి విధి విధానాలను రూపొందించడానికి కమిటీ వేయాలని...ఆ కమిటీలో యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలని.. త్వరిత గతిన రిపోర్ట్ ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని.. అలాగే అపా యింటేడ్ డేను ప్రకటించాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. 2019 సమ్మె కాలంలో అక్రమంగా పెట్టిన పోలీస్ కేసులను ఎత్తి వేయాలన్నారు. కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలన్నారు. ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ నియామకాలు చేపట్టి కార్మికుల పైన పనిభారాలు తగ్గించాలని రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్‌కు 115 ఇళ్లు!

### ఆయనతోపాటు కుటుంబసభ్యుల పేరిట ఆదాయానికి మించిన ఆస్తులు

### ఇంకా లెక్కలు తేల్చలేని విజిలెన్స్

**భువనేశ్వర్, జూలై 20:** ఒడిశాలో ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఓ అటవీ శాఖ అధికారి నివాసంపై అక్కడి విజిలెన్స్ అధికారులు సోదాలునిర్వహించారు. ఊహించనిరీతిలో ఆతడు ఆస్తులు కూడబెట్టాడు. ఆయనతోపాటు కుటుంబసభ్యులపేర్లతో మొత్తంగా 115 ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్ర విజలెన్స్ అధికారులు దాడుల్లో ఓప్రభుత్వ ఉద్యోగివద్ద భారీ స్థాయి స్థిరాస్తులు గుర్తించడం ఇదే మొదటిసారి. డివిజనల్ ఫారెస్ట్ అధికారి నిత్యానందనాయక్‌పై విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. కేయోంజర్, అనుగుల్, నయాగడ్ జిల్లాల్లో ఏడుచోట్ల రెండురోజులపాటు సోదాలుజరిపారు. ఆయనతోపాటు కుటుంబసభ్యులుపై మొత్తంగా 115స్థిరాస్తులున్నట్లు గుర్తించారు. నాయక్‌పేరుతో 53 ప్లాట్లు, ఆయన భార్యపేరిట 42, ఇద్దరుకుమారులపై 16, కుమార్తెపేరుమీద మరో నాలుగు ప్లాట్లు రిజిస్టరు అయినట్లు గుర్తించారు. దీనితోపాటు అనుగుల్‌లో నాలుగు అంతస్తులభవనం ఉన్నట్లు తేలింది. మొత్తం విలువలు అంచనా వేసేందుకు విజిలెన్స్ సాంకేతిక సిబ్బంది పనిచేస్తున్నారు.

## తెలంగాణకు రూ.100 కోట్లు విడుదల

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా రుతుపవనాల కారణంగా విస్తృతంగా వర్షాలు పడుతున్నప్పటికీ తెలంగాణలోని పలు జిల్లాల్లో మాత్రం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి సంవత్సరం కంటే ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు రాష్ట్రంలోకి వచ్చినప్పటికి వర్షాలు మాత్రం ఊహించిన స్థాయిలో పడలేదు. దీంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో తీవ్ర వర్షాభావం ఏర్పడింది. ఈ నేపథ్యంలో దేశంలో తీవ్ర వర్షాభావం ఎదుర్కొంటున్న జిల్లాలను గుర్తించాలని ఆదేశించింది. ఈ మేరకు అధికారులు రిపోర్టు తయారు చేసి కేంద్రానికి పంపారు. అందులో తెలంగాణ రాష్ట్రంలోని మూడు జిల్లాలు తీవ్రవర్షాభావం ఎదుర్కొంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు గాను కేంద్రం మహబూబ్‌నగర్, నాగర్కర్నూల్, నారాయణపేట జిల్లాలకు రూ. 100 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు ఉపయోగించనుంది. అయితే కేంద్ర విడుదల చేసిన రూ. 100 కోట్ల నిధులకు తోడు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 50 కోట్లను ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది.



## ఆపరేషన్ సిందూర్‌లో సేవలందించిన బాలుడికి మద్దతుగా సైన్యం

**ఫిరోజ్‌పూర్, జూలై 22:** పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌జిల్లాలో ఆపరేషన్ సిందూర్‌సమయంలో ఆర్మీ బృందాలకు తనవంతు సేవలందించిన చిన్న బాలుడిని ఆర్మీ సత్కరించింది. అంతేకాకుండా ఆ బాలుడి చదువుకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకువచ్చింది. ఫిరోజ్‌పూర్‌జిల్లాలో తారావాలీ అనే గ్రామం అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం రెండుకిలోమీటర్లదూరంలోనే ఉంది. ఆపరేషన్ సింధూర్ సమయంలో అక్కడ భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు. శతృదేశంతో భారత్ తలపడుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన శ్వాన్‌సింగ్ అనే పదేళ్ల బాలుడు సైనికులకు తోడుగానిలిచాడు. వాళ్లు అడగకముందే మంచినీరు, చాయ్, పాలతోపాటు లస్సీ వంటివి అందించాడు. ఇది గమనించిన సైనికాధికారులు అప్పట్లోనే ఆతడిసేవలు కొనియాడారు. బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి గుర్తింపుగా సైన్యంలోని గోల్డెన్ యారో డివిజన్ ఆతడి చదవుకు అయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వెస్ట్రన్ కమాండ్ జిఒసి లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్, ఆతడిని సత్కరించారు. ఇటువంటి వీరులకు దేశవ్యాప్తంగా సరైన గుర్తింపు తోడ్పాటు లభించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## యువకుడి వేధింపులకు దివ్యాంగురాలు ఆత్మహత్య

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జూలై 20, ప్రభాతవార్త:** ఓ యువకుడు వేధింపులకు భరించ లేక దివ్యాంగురాలు(21) ఆత్మహత్య చేసుకున్న ఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. అయితే ఇరవైరోజుల క్రితం సదరు యువతిపై అఘాయిత్యానికి పాల్పడి బ్లేడ్‌తో గాయపరచడంతో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకుంది. అయితే వేధింపుల అవమానం భరించలేక ఫ్యాన్ తో ఉరేసుకుంది. తండ్రి ఏడుకొండలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఏపీ ప్రకాశం జిల్లాకు చెందిన ఏడుకొండలు సుమారు 12 ఏళ్ల క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి చిన్న ఉద్యోగం చేస్తున్నారు. దివ్యాంగులు అయిన ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పెద్దకుమార్తె మూగచెవిటి. అయితే వీరి ఇంటి ముందు శీరిష కుటుంబం ఉండగా.. ఆమె మరిది శ్రీకాంత్ సదరు యువతిపై పరిచయం పెంచుకుని మాట్లాడు తుండేవారు. గతంలో అత్యాచారానికి యత్నించాడని సోదరి చెబుతుంది. సుమారు ఇరవైరోజుల క్రితం కూడా సదరు దుర్మార్గుడు శ్రీకాంత్ వారి ఇంట్లోనే ఉండడంతో సోదరి రావడాన్ని చూసి బాత్రూమ్‌లో దాచుకున్నాడు. ఎవరికైన చంపేస్తామని అక్కాచెల్లెళ్లను బెదిరించాడు. అయితే బాధితురాలు కోలుకున్న తర్వాత సోదరి తన అక్కాతో ఘటనను నాన్నకు చెబుదామని చెప్పడంతో మరింత భయాందోళనకు గురైంది. శ్రీకాంత్ వేధింపులే తన కుమార్తె ఆత్మహత్యకు కారణమని ఏడుకొండలు పోలీసుల ముందు వాపోయాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# కన్సల్టెన్సీ ఏజన్సీల సౌజన్యంతో కాళేశ్వరం పునరుద్ధరణ చర్యలు

## నియామకానికి రూ.3కోట్లతో బడ్జెట్ ప్రతిపాదన

### ప్రభుత్వ ఆమోదం కోసం వేచిచూస్తున్న సిడిఒ

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లోని మూడు బ్యారేజిలను నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, ఔట్‌సోర్సింగ్ కన్సల్టెన్సీ ఏజన్సీల సౌజన్యంతో డ్రాయింగ్‌లు రూపొందించడానికి సమ్మతించినట్లు తెలిసింది. నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ డిజైన్‌ల రూపకల్పనలో నోడల్ ఏజన్సీ ఐనప్పటికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల పునరుద్ధరణ అవసరమైన డిజైన్ల తయారీకి నైపుణ్యం తమకు లేదని ఇన్నాళ్ళు అశక్తత వ్యక్తం చేస్తూ వచ్చింది. ఎన్‌డిఎస్‌ఏ తుది నివేదిక వచ్చి రెండునెలలు గడిచినా రెట్రోఫిటింగ్ తమకు కొత్త అంటూ సిడివో ఉదాసీనంగా ఉండటంతో నీటిపారుదలశాఖ నుంచే కాకుండా ప్రభుత్వం నుంచి విమర్శలు ఎదుర్కొంది. సిడివో డిజైన్‌ల విషయంలో మెత్తబడింది. ఆ బ్యారేజిల పునరుద్ధరణకు ఔట్‌సోర్సింగ్ కన్సల్టెన్సీ ఏజన్సీ నియామకం చేసుకొని డిజైన్స్ ఇస్తామంటూ ముందుకు వచ్చినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ కన్సల్టెన్సీ ఏజన్సీ నియామకం కోసం మూడు కోట్లలో బడ్జెట్‌ను కూడా రూపొందించి ప్రభుత్వంకు నివేదించినట్లు తెలిసింది. కాళేశ్వరంకు చెందిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిల పునర్ధురణ చేయాలంటే గత పక్షం రోజుల క్రితం సిడివో అధికారులకు మెమో ఇవ్వడంతో ఇన్నాళ్ళు ఉదాసీనంగా వ్యవహరించిన అధికారులలో చలనం వచ్చింది. బరాజ్లలోని లోపాలపై అధ్యయనం జరిపి వాటి పునరుద్ధరణకి డిజైన్లు తయారు చేయాలని 2023 అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు నీటిపారుదల శాఖ 9 మెమెలు జారీచేశారు. సిఇ సిడివో స్పందించకపోగా ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్ వైఫల్యంకు తాము ఏవిధంగా జవాబుదారులగా మారుతామని ప్రత్యుత్తరం ఇవ్వడంతో నీటిపారుదల శాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. సుమారు ఇరువైకి పైగా రాసిన లేఖలో నీటిపారుదలశాఖ డిజైన్స్ విషయంలో చేసిన అభ్యర్థనలు దానికి సిడివో ఇచ్చిన స్పందనలు పొందుపరిచి బ్యారేజి పునరుద్ధరణకు ఎన్‌డిఎస్‌ఏ నివేదిక ఇచ్చిన రెండు నెల తరువాత కూడా స్పందించపోవడాన్ని తీవ్రంగా ఇరిగేషన్‌శాఖ తప్పుపట్టింది. డిజైన్‌ల విషయంలో నోడల్ ఏజన్సీగా అత్యున్నత బాడీగా వ్యవహరించే సిఇ సిడివోనే కాళేశ్వరం బ్యారేజిల నిర్మాణానికి డిజైన్ల విషయంలో బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాళేశ్వరండిజైన్లు వారు ఇచ్చినా ఇవ్వకపోయినా డిజైన్స్ తయారించింది సిఇ సిడివో అని మాత్రమే ఫైళ్ళలో ఉంటుంది. మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడం, అన్నారం బుంగలు పడటంతో ఇలాంటి ప్రతికూల పరిస్థితి ఏర్పడటంతో సాగునీటి ప్రాజెక్టుల డిజైన్లు, డ్రాయింగ్స్ రూపకల్పనకి శాఖలో సర్వోన్నత విభాగం సిఇసిడివోఅవసరమైనప్పుడు బాధ్యత తీసుకోకుండా చేతులు దులుపుకోవడం విమర్శలకుదారిని తీసింది. బ్యారేజి పునరుద్ధరణకి డిజైన్ల తయారీని నిపుణులు అత్యుత్తమ సంస్థలు పరిశోధన విభాగాలకు అప్పగించాలని అని సిడివో కోరడం కూడా నీటిపారుదల శాఖకు ఇబ్బంది కలిగించింది. జాతీయ ఆనకట్టల భద్రత ప్రాదికార సంస్థ ఎన్‌డిఎస్‌ఏ సిఫారసుల ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల పునరుద్ధరణకి డిజైన్లను తయారు చేసే బాధ్యతకు సిఇ సిడివో చేపట్టాల్సి ఉంది. వారు డిజైన్లు రూపొందించాక సిడబ్ల్యుసి, ఎన్‌డిఎస్‌ఏ ఇతర పరిశోధక సంస్థల సలహాలు తీసుకోవాల్సి ఉంటుంది. సిడివో ముందుకు రావడానికి సంకోచించడంతో అవసరమైతే సంబంధిత అంశాల నిపుణులు, సాంకేతిక సంస్థలను సంప్రదించి డిజైన్లు సరిగ్గానే ఉన్నట్టు ధ్రువీకరించు కోవచ్చని ఇఎన్‌సి జనరల్ సూచించింది.. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్ 2023 అక్టోబర్ 21న కుంగిపోయింది. ఈ అప్పటి నుంచి కాళేశ్వరంపై విజిలెన్స్ విచారణ, ఎన్‌డిఎస్‌ఏ విచారణ, జస్టిస్ పిసిఘోష్ జ్యూడిషల్ విచారణ వేశారు. ఎన్‌డిఎస్‌ఏ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో వేసిన విచారణ కమిటి నివేదిక ఇవ్వడంతో ఏప్రిల్ 24న కేంద్ర జలశక్తి శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. ఈ నివేదికలో చేసిన సిఫారసుల ఆధారంగా బ్యారేజ్‌ల లోని లోపాలను గుర్తించడానికి జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలను నిర్వహించి వాటి ద్వారా అందే సమాచారం ఆధారంగా ఆయా బ్యారేజ్‌ల పునరుద్ధరణకి డిజైన్లు, డ్రాయింగ్స్ను రూపొందించాల్సి ఉంది. ఎలాంటి పురోగతి లేకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సిడివో సిఇ తమ ఇంజనీర్లతోకానీ, అత్యున్నత సంస్థల సహాయంతో బ్యారేజిల పునరుద్ధ రణకు డిజైన్లు, డ్రాయింగ్స్ తయారీకి అవసరమైన చర్యలు తీసు కోవాలని ఆదేశిస్తూ తాజాగా ఇఎన్‌సి జన రల్ సూచించడంతో సిడివో మొత్తానికి కన్సల్టెన్సీ ఏర్పా టుకు ముందుకు వచ్చింది. మేడిగడ్డ బరాజ్ పునరుద్ధ రణకు అవసరమైన డిజైన్ల ఆమోదానికి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా నిర్దిష్టగడువులు విధించుకుని ఈ పనులు పూర్తిచే యాలని సిడిఒ సిఇని ఇఎన్‌సి జనరల్ ఆదేశించారు.

## తెలంగాణ రైజింగ్-2047 వివిధ భాషల లిపితో మ్యాప్ వైరల్

### మా రాష్ట్రం అందరినీ ఆహ్వానిస్తోంది : సిఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 20:** దేశవ్యాప్తంగా జాతీయ భాషపై తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. మహారాష్ట్రలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్న విషయం తెలిసిందే. భాషల మధ్య చర్చలు జరుగుతుం డగా తెలంగాణకు భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది. తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. అందులో తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ వంటి వివిధ దేశాలలోని భాషలతో 'స్వాగతం' అని రాసి ఉంది. (హైదరాబాద్ వెల్‌కమ్స్ ఎవెరివన్) 'హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది' అని పోస్టర్ టైటిల్‌తో పాటు తెలంగాణ రైజింగ్-2047 లోగో, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో పోస్టర్ విడుదల అయింది. పెట్టుబడులు, వ్యాపారం, జాబ్, చదువు, సెటిల్ అవ్వడానికి, ట్రావెల్ చేయడానికి హైదరాబాద్ రావొచ్చని పోస్టర్‌లో అర్థమవుతుంది. అలాగే 'మీరు ఏ భాష మాట్లాడినా, ఏ దుస్తులు ధరించినా, ఎవరితో నివసిస్తున్నా, మీరు నమ్మే విశ్వాసం ఏదైనా.. కూడా హైదరాబాద్ మిమ్మల్ని స్వాగతిస్తోంది' అని పేర్కొన్నారు. ఈ పోస్టర్ వైరల్ అవ్వడంతో అంకిత్ కుమార్ అవస్థి అనే యూజర్ ఎక్స్ వేదికగా ఫోటోను షేర్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. భాష పేరుతో రాజకీయాలు నడుస్తున్నవేళ సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న చొరవ ఎతో ఉత్తేజకర మైందని పేర్కొన్నారు. లేబర్, ట్యాలెంట్ అనేది భాషపై ఆధారపడి ఉండదని, ఆర్థిక అభివృద్ధే అవసరమని సిఎం రేవంత్‌రెడ్డి అర్థం చేసుకు న్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఎక్స్ వేదికగా ఆ ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తూ ఆసక్తికర పోస్ట్ చేశారు. మొదట అంకిత్ కుమార్ అవస్థి యూజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, హైదరాబాద్ ఎల్లప్పుడూ దేశమే కాదు ప్రపంచంలోని ప్రతి ప్రాం తం నుంచి వచ్చిన ప్రజలందరినీ స్వాగతించడానికి సిద్ధంగా ఉందని సిఎం పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్‌పై నెటిజన్లు ప్రశంసించారు.



## ఇండోనేసియా సముద్రజలాల్లో మంటల్లో చిక్కుకున్న ఓడ!

**జకార్తా, జూలై 20:** ఇండోనేసియా తీరంలోప్రయాణిస్తున్న ఓడలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. భయాందోళనకు గురయిన ప్రయాణీకులు సముద్రజలాల్లోకి దూకేసారు. ఓడ పూర్తిగా మంటల్లో చిక్కుకుంది. ఆకాశంలో నల్లటిపొగ ఎగిసిపడుతోంది. ఈ ప్రమాదంలో ఐదుగురు మరణించగా, 18 మంది గాయపడినట్లు సమాచారం. ప్రమాదానికి గురైన ఓడపేరు కెఎం బార్సిలోనా విఎ అని అధికారులు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే రక్షణ, సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. స్థానిక మత్స్యకారుల సాయంతో సహాయక చర్యలు చేపట్టాయి. ప్రయాణీకులు సిబ్బంది సహా 284 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు. ఘటన సమయంలోనౌకలో మొత్తం ఎంతమంది ఉన్నారు, గాయపడినవారు ఎంతమంది అన్న అంశాలపై స్పష్టత రాలేదు. ఇండోనేసియాలోని తలౌడ్‌నుంచి ఉత్తర సులవేసి ప్రావిన్సు రాజధాని మనాడోకు ఈ నౌక బయలుదేరిందని చెపుతున్నారు, అయితే తలిసే ప్రాంతానికి చేరుకున్న వెంటనే మంటలు చెలరేగాయి. భయాందోళనకు గురైన ప్రయాణీకులు కొందరు తమ పిల్లలతోకలిసి మంటలు తప్పించుకోడానికి సముద్రంలోకి దూకేసారు. ప్రస్తుతం ఈ విడియోలు వైరల్ అవుతునాననయి. సేఫ్టీకి జాకెట్‌లు ఉండటంతో ఎక్కువమంది బతికి బయటపడ్డారు. లేదంటే నీటిలో మునిగి మృత్యువాత పడ్డారు.

## దక్షిణకొరియాలో ఉధృతంగా వరదలు

### 17 మంది మృతి, 11 మంది ఆచూకీ గల్లంతు



**సియోల్, జూలై 20:** దక్షిణకొరియాలో కురుస్తున్న భారీ వర్షాలకు కనీసం 17 మంది చనిపోయారు. మరో 11 మంది ఇప్పటికీ ఆచూకీ తెలియరాలేదు. గ్యేయింగ్ ప్రావిన్స్‌లోని గాప్యేంగ్ కౌంటీలో సుమారుగా 170 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సియోల్‌కు తూర్పున 40 మైళ్ల దూరంలో ఉన్న ఈ ప్రావిన్స్‌లో కొండచరియలు కూడా విరిగిపడ్డాయి. వాహనాలు వర్షపునీటిలో కొట్టుకుని పోయాయి. కొందరయితే ఈ వరదనీటిలో కొట్టుకునిపోయారు. కొండచరియలు విరిగిపడటంతో ఆభయానికి షాక్‌కు గురయి కొందరుచనిపోగా వారుసైతం వరదనీటిలో కొట్టుకునిపోయినట్లు అధికారులు తెలిపారు. ఐదురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇపుడు 17 మంది చనిపోయారని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వాతావరణంలో మరింతగా మార్పులు ఉంటాయని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఈ మార్పులతో దక్షిణ కొరియాలోకూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ విభాగం ప్రకటించింది. బుధవారం నుంచి ప్రారంభం అయిన వర్షాలు దక్షిణ, మధ్యప్రాంత ప్రావిన్స్‌లను చుట్టుముట్టాయి. ఉత్తరాది ప్రాంతాల్లోకూడా ఆదివారం భారీ వర్షాలు కురిసినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. గాప్యాంగ్‌లో కొండ చరియలు విరిగిపడటం వల్ల 70 ఏళ్ల మహిళ చనిపోయింది. శాంచి యాంగ్‌లోని దక్షిణ కౌంటీలోనే ఎక్కువ మరణాలు సంభవించాయి. ఈ ప్రాంతంలోనే మొత్తం 800 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు తేలింది. సహజంగా జులై నెలలో దక్షిణకొరియా భారీ వర్షాలు చవిచూస్తుంది. ఈసారి ఈ వారంలోప్రత్యేకించి భారీనుంచి కుంభవృష్టి వర్షాలు పడ్డాయి.

2022లో కూడా దక్షిణకొరియాలో రికార్డుస్థాయి వర్షాలు కురిసాయి. ఆనాడు మొత్తంగా భారీ వర్షాలకు 11 మంది చనిపోయారు. ఇప్పటివరకూ పదివేలమందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. 41వేల కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దేశ అధ్యక్షుడు లీజాయ్ మ్యాంగ్ తీవ్రస్థాయిలో దెబ్బతిన్న ప్రాంతాలను ప్రత్యేక ఉపద్రవ జోన్‌లుగా ప్రకటించారు. అంతర్గత వ్యవహారాల మంత్రి యూన్ హోజంగ్ స్థానిక అధికారులు వెంటనే రంగంలోకి దిగి అన్ని వనరులను వినియోగించి రక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశించారు.

## ముగ్గు పోయని ఇళ్లు రద్దు

### ఆగస్టు 1 వరకు అవకాశం

**హైదరాబాద్, జూలై 20,ప్రభాతవార్త :** తెలంగాణలో పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. వీటిని 4 విడతలుగా అమలు చేయనున్నారు. మొదటి విడతలో ఇంటి స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు అందిస్తున్నారు. అయితే ఇళ్లు మంజూరైన చాలా మంది లబ్ధిదారులు ఇప్పటి వరకు ముగ్గు కూడా పోయలేదని తెలుస్తోంది. వారందరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ షాకింగ్ న్యూస్ కొద్ది రోజుల క్రితమే చెప్పిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఆగస్టు 1వ తేదీలోగా ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టకపోతే మంజూరు రద్దు చేస్తామని స్పష్టం చేసిన విషయం విధితమే. 2024లో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం. రాష్ట్రంలోని పేదలందరికీ ఆశ్రయం కల్పించే బృహత్తర లక్ష్యంతో రూపొందించింది. ప్రభుత్వం ప్రతిఅసెంబ్లీ నియోజకవర్గంలో3,500 ఇళ్లను కేటాయించాలని నిర్ణయించి రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాల్లో కలిపి4.5 లక్షల గృహ నిర్మాణాలకు రూ. 22,500 కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు. ఈ పథకం కింద. సొంత స్థలం ఉన్న లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. భూమి లేనివారికి ఉచితంగా భూమితో పాటు ఆర్థిక సహాయం కూడా లభిస్తుంది. ఈ ఆర్థిక సహాయం నాలుగు విడతలుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ అవుతుంది. నిర్మాణ పురోగతిని బట్టి నిధులు విడుదల చేస్తారు. జిల్లా కలెక్టర్లు, ఇంజనీరింగ్ విభాగాలు నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షిస్తాయి. నాణ్యతా ప్రమాణాలను, సకాలంలో పూర్తి అయ్యేలా చూస్తాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లాలో పర్యటించినప్పుడు. ఆగస్టు 1లోగా ముగ్గు వేసి నిర్మాణం ప్రారంభించకపోతే లబ్ధిదారుల ఇళ్ల మంజూరు రద్దు కావచ్చని గట్టిగా హెచ్చరించారు. ఈ గడువును పాటించాలని. లేనిపక్షంలో ఆర్థిక సహాయం రద్దు చేయబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మొదటి విడతలో సొంత భూమి ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తుండగా.. రెండవ విడతలో భూమి లేని నిరుపేదలకు అవకాశం కల్పిస్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించిన మంత్రి. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించడానికి కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. ఈ పథకంలో దళితులు, ఆదివాసీలు, అల్పసంఖ్యాకులు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రయోజనాలు అందేలా చూస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించడానికి ఈ సంవత్సరం జనవరి 16 నుంచి 25 వరకు సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా అర్హత కలిగిన వారి వివరాలను ధృవీకరించి, జనవరి 26 నుంచి మార్పులను అమలు చేశారు. లబ్ధిదారులు తమ అర్హతను ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, రేషన్ కార్డ్ నంబర్ లేదా అప్లికేషన్ నంబర్ ఉపయోగించి తనిఖీ చేసుకోవచ్చు.

## ప్రజలను మోసంచేస్తున్న దొంగబాబా ఆటకట్టు!

**ఛత్రపతి శంభాజీనగర్, జూలై 20:** శాస్త్రసాంకేతికత ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలోనూ ప్రజలను మూఢ నమ్మకాలు మాత్రం ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. కొత్త బాబాలు పుట్టుకొస్తూనే ఉన్నారు. పూజల పేరిట అమాయక జనాల్ని హింసిస్తున్నారు. పలు అకృత్యాలకు పాల్పడుతున్న బాబాలకు కొదవలేదు. తాజాగా, మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్ జిల్లాలో దొంగ బాబా దారుణాలు బయటపడ్డాయి. ఆ బాబా పూజల పేరుతో ప్రజల్ని హింసిస్తున్నాడు. తన దగ్గరకు సమస్యలతో వచ్చే వారిని కొట్టడమే కాకుండా వారితో బలవంతంగా తన మూత్రాన్ని తాగిస్తున్నాడు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే సంజయ్ పగారే అనే వ్యక్తి బాబాగా అవతారం ఎత్తాడు. శియూర్ గ్రామంలోని గుడిలో తన ఆశ్రమాన్ని ఓపెన్ చేశాడు. దెయ్యాల్ని వదిలిస్తానని, పెళ్లిళ్లు కాని వారికి పెళ్లిళ్ల అయ్యేలా చేస్తానని, పిల్లలు పుట్టని వారికి సంతానం కలిగేలా చేస్తానని, రోగాలు నయం చేస్తానని ప్రచారం చేసుకున్నాడు. అతడ్ని నమ్మి వచ్చిన వారిని బాగా కొట్టేవాడు. ఆడ, మగ అన్న తేడా లేకుండా అందరితో దారుణంగా ప్రవర్తించేవాడు. వాళ్ల చెప్పులు, షూలను నోట్లో పెట్టుకోమని చెప్పేవాడు. కొన్ని సార్లు చెట్ల ఆకుల్ని ఇచ్చి తినమనే వాడు. అలా చేస్తే రోగాలు నయం అవుతాయని చెప్పేవాడు. అంతేకాదు.. తన దగ్గరి వచ్చే వాళ్లతో యూరిన్‌ను తాగించేవాడు. యాంటీ సూపర్‌స్టిషన్ ఆర్గనైజేషన్ జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో ఈ దారుణాలు వెలుగులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ వీడియోలో బాబా మహిళ గొంతును కాలితో తొక్కుతూ ఉన్నాడు. మరో వీడియోలో మహిళను కర్రతో కొడుతున్నాడు. ఈ వీడియోలు పోలీసు అధికారుల దృష్టికి వెళ్లాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వాహనంపై దాడికి యత్నం

**హైదరాబాద్ (తార్నాక), జూలై 20, ప్రభాతవార్త :** సికిందరాబాద్ ఎమ్మెల్యే కారుపై కొందరు దుండగులు ఆదివారం రాత్రి దాడికి యత్నించారు. ఉస్మానియా యూనివర్సిటీకి పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఎమ్మెల్యేపై దాడి జరిగింది. పోలీసులు, ఎమ్మెల్యే శ్రీగణేష్ కథనం ప్రకారం. మాణికేశ్వరీనగర్ బస్తీకి ఎమ్మెల్యే శ్రీగణేష్ రాత్రి బోనాల వేడుకలు వెళ్లి తిరిగి చిలుకలగూడ వైపు వెళ్తుతుండగా ఇఫ్లూకు వెళ్లేదారిలో ఎమ్మెల్యే వాహనంపై దుండగులు దాడికి యత్నించారు. కారు అద్దాలు పగులగొట్టేందుకు యత్నించి భయభ్రాంతులకు గురిచేశారు. గన్‌మెన్ల వద్ద ఉన్న వెపన్స్‌ను లాకునేందుకు కూడా యత్నించారు. దీంతో ఆయన వెంటనే అప్రమత్తమై కారులో నుంచి బయటకు రాకుండా వెంటనే సమీపంలో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ కేసులో ముగ్గురు సైబర్ నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** అమాయకులను ఒక పథకం ప్రకారం మోసం చేస్తున్న ముగ్గురు సైబర్ నేరగాళ్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) అరెస్టు చేసింది. ఈ ముఠా కాంబోడియా లేదా చైనా నుంచి గోల్‌మాల్ కార్యకలాపాలు సాగిస్తోందని పోలీసులు అనుమా నిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్య క్తికి గత మే నెలలో బజాజ్ కంపెనీల్లో పెట్టుబడుల పేరిట బజాజ్ ఫిన్ సెక్యూరిటీస్ కంపెనీదిగా చెబుతూ వాట్సాప్ కాల్ రాగా దీనికి అతను స్పంది చాడు. అనంతరం ప్రిశా సింగ్, పురవ్ జావేరి అనే ఇద్దరు సదరు వ్యక్తితో మాట్లాడి విడతల వారిగా రెండు నెలల వ్యవధిలో మూడు కోట్ల 24 ల క్షల 85 వేల రూపాయలను పలు బ్యాంకు ఖాతాల ద్వారా తీసుకున్నారు. మధ్యలో లాభాల పేరిట సదరు వ్యక్తికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆ తరువాత ఫోన్‌లు స్విచాఫ్ చేశారు. దీంతో బాధితుడు తాను మోసపోయినట్లు గ్రహించి టిజిసిఎస్‌బిలో ఫిర్యాదు చేశాడు.

ఈ ఫిర్యాదు మేరకు రం గంలో దిగిన టిజిసిఎస్‌బి అధికారులు దీనిపై కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టగా విదేశాల నుంచి కొందరు సైబర్ నేరగాళ్లు ఈ మోసానికి పా ల్పడినట్లు తేలింది.

దీనిపై మరింత ఆరా తీయగా ఈ గోల్‌మాల్‌లో అసలు నేరగాళ్లకు కమీషన్ కోసం బ్యాంకు ఖాతాలు ఇచ్చిన పాతబస్తీలోని సం తోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ రజీయుద్దీన్ (22), మురాద్‌నగర్‌కు చెందిన మహమ్మద్ జుబేర్ ఖాన్ (ఇతని స్వస్థలం మహబూబ్‌నగర్), శాలిబండ కు చెందిన మహమ్మద్ వలీయుల్లా (ఇతని స్వస్థలం బిహార్‌లోని సోనాపూర్)ల పాత్ర వెలుగు చూసింది. ఈ ముగ్గురిని శనివారం అరెస్టు చేశారు. కాగా ఇదే కేసులో మరో నిందితుడుగా వున్న ఓల్డ్ అల్వాల్‌కు చెందిన సాయి అమర్‌నాథ్ పాత్ర కూడా వెలుగు చూసింది. ఇతను మరో కేసులో ఇం తకు ముందే అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వు న్నాడు. కాగా ఈ కేసులో బాధితుడితో మాట్లాడిన ప్రిశా సింగ్ పురవ్ జావెరిలు కాంబోడియా లేదా చైనా కేంద్రంగా పనిచేసే అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల ముఠాకు చెందిన వారుగా టిజిసిఎస్‌బి అధికారులు భావిస్తున్నారు. వీరి కోసం ఈ ముఠాలో వున్న ఇతర నేరగాళ్ల కోసం టిజిసిఎస్‌బి ఆరా తీస్తోంది. కాగా ఈ తరహా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ కోరారు.

# తెర

## గ్లామర్ షో



కంచె సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచమైన ప్రగ్య తన గ్లామర్, నటనతో ఫిదా చేసింది. ఈ సినిమాలో ప్రగ్య నటనకు ఉత్తమ నటిగా ఫిల్మ్ ఫెయిర్ అవార్డు వరించింది. ఆ తర్వాత తెలుగులో పలు సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు పొందలేదు. 2021లో బాలయ్య సరసన అఖండ సినిమాతో మళ్ళీ సక్సెస్ ట్రాక్‌లో పడింది. ఈ సినిమాతో ప్రగ్యాకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత మళ్ళీ బాలయ్యతో కలిసి డాకు మహారాజ్ సినిమాతో మరో హిట్ కొట్టింది. ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ జోడీగా టైసన్ నాయుడు సినిమా చేస్తోంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్‌గా కనిపించే ప్రగ్య కొత్త కొత్త ఫోటోషూట్‌లతో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా రెడ్ డ్రెస్‌లో ప్రగ్య స్టన్నింగ్ గ్లామర్ షో నెట్టింట కుర్రాళ్లకు నిద్ర పట్టకుండా చేస్తోంది. ఈ ఫొటోలపై నెటిజన్లు లైకులు వర్షం కురిపిస్తున్నారు.

## శాస్త్ర ప్రకారమే మహావతార్

హోంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ మహావతార్ నరసింహ విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేక మైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. మహావతార్ నర్సింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మించారు. ఈ విజనరీ యాని మేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథకు జీవం పోస్తుంది. అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బేస్డ్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎన్నడూ చూడని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన మహావతార్ నరసింహ ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా జూలై 25న ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో వస్తున్న ఫస్ట్ మూవీ మహావతార్ నరసింహ. శ్రీమహావిష్ణువు దశావతారాలన్నీ లార్జర్ దెన్ లైఫ్, బిగ్ కాన్వాస్‌లో ప్రజెంట్ చేయాలని ఆలోచనతో మహా వతార్ యూనివర్స్ మొదలైంది. యానిమేషన్ లోనే ఈ సినిమాని నిర్మించాలని ఆలోచన మొదటి నుంచి ఉంది. శ్రీమహావిష్ణువు కథని చెప్పాలంటే యానిమేషన్ అనేది ఒక బెస్ట్ మీడియం. కొన్ని సార్లు నటులు దేవుని పాత్రలు చేసేటప్పుడు చాలా చాలెంజింగ్‌గా ఉంటుం ది. అప్పటివరకు చేసిన సినిమాల ఇమేజ్ ఈ క్యారెక్టర్ మీద పడు తుంది. అందుకే ఎపిక్ కథల్ని చెప్పడానికి యానిమేషన్ బెస్ట్ మీడి యం అని భావించాం. ప్రతి అవతారానికి ఒక విశిష్టత ఉంది. నరసింహ అవతారం నేటి సమాజానికి ముఖ్యంగా యువతకి చాలా అవసరం. నరసింహ స్వామి రక్షకుడు. ప్రజెంట్ సిచువేషన్‌కి నరసింహ స్వామి అవ తారం ప్రేక్షకుల్లో ఒక కొత్త ఉత్తేజ ఉత్తేజాన్ని నింపుతుందని భావి స్తున్నాము. ఇది మైథాలజీ కాదు.. ఇది మన చరిత్ర. ప్రతి జనరేషన్‌కి మన చరిత్రని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పిల్లలకి, ఈ జనరేషన్ యువతకి మన చరిత్ర తెలియజేయాలి. ఈ సినిమా చేస్తున్నప్పుడు మేము అహోబిలం వెళ్ళాము. స్వామి వారి ఆశీర్వాదం ఈ సినిమాపై ఉంది. ఈ కథను మేము శాస్త్రాల నుంచే తీసుకున్నాం. హోంబాలే ఫిల్మ్స్‌తో కలిసి ఈ ప్రాజెక్టు చేయడం మాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఇలాంటి లార్జెర్దన్ లైఫ్ సినిమాలకు వారి భాగస్వామ్యం మాకు ఎంతగానో ఉపయోగపడింది. వారు ప్రతి విషయంలో మాకు సపోర్ట్ చేశారు. వారికి సినిమా చాలా నచ్చింది. మమ్మల్ని ఎంతో అద్భుతంగా గైడ్ చేశారు. శ్యామ్ సియస్ అద్భుతమైన మ్యూజిక్‌ని కంపోజ్ చేశారు. ఇంటర్నేషనల్ స్థాయి ల్లో ఆర్కెస్ట్రా కంపోజ్ చేశారు. చాలా అద్భుతమైన మ్యూజిషియన్స్ ఈ సినిమాకి పనిచేశారు. పవర్ఫుల్ డివైన్ ఫుల్ మ్యూజిక్‌ని క్రియేట్ చేశారు. సినిమా చూస్తున్నప్పుడు మ్యూజిక్ ఒక అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది. ఇప్పటివరకు ఎప్పుడూ ఎక్స్పీరియన్స్ చేయని విజువల్స్ బిగ్ స్క్రీన్ మీద చూడబోతున్నారు. వార్ సీక్వెన్స్ లన్నీ చాలా అద్భుతంగా ఉంటాయి. సరి కొత్త అనుభూతిని




పంచుతాయి. చాలా హై స్కేల్ లో తీసిన సినిమా ఇది. విజువల్ వండర్. ఈ సినిమాలో ఎంటర్టైన్మెంట్ వాల్యూ ఉంది. పైసా వ సూల్ మూవీ. అలాగే ఒక చరిత్ర, సాంస్కృతి, ధర్మాన్ని కూడా అద్భుతంగా చూపించే సినిమా ఇది. గీతా ఆర్ట్స్‌కి వండర్ఫుల్ లెగసి ఉంది. వారు మా సినిమాని తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయ డం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా మా అందరి మీద ఆ నరసింహస్వామి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నాము. ఒకవేళ ఈ ప్రాజెక్టుని ఒక హీరోతో చేసి ఉంటే హిరణ్య కశ్యప పాత్ర కోసం రానా లేదా విజయ్ సేతుపతిని ఎంపిక చేసే వాళ్లం. మహావతార్ పరశురాం ప్రీ ప్రొడక్షన్‌లో ఉంది. అది కూడా చాలా పెద్ద స్కేల్‌లో ఉంటుంది.

### ప్రతీ ఫైట్‌లోనూ

## మార్షల్ ఆర్ట్ స్కిల్స్

హరి హర వీరమల్లు సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా డైరెక్టర్ జ్యోతికృష్ణ, నిధి అగర్వాల్, ఏఎం రత్నం కలిసి యాంకర్ సుమతో స్పెషల్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమాకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకు న్నారు. హరి హర వీరమల్లు సినిమాలో 6 యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయని, అందు లో ఒకటి పవన్ కళ్యాణ్ స్వయంగా డిజైన్ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. ఆ ఒక్క సీక్వెన్ షూటింగ్‌కే దాదాపు 60 రోజులు పట్టిందని తెలిపారు. ఈ సిని మాలో ఆరు యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. ప్రతీ ఫైట్‌లో పవన్ కళ్యాణ్ మా ర్షల్ ఆర్ట్స్ స్కిల్స్ ఉపయోగించారు. ఒకదానికొకటి సంబంధం లేకుండా, వేటికవే ప్రత్యే కంగా డిఫరెంట్‌గా ఉండాలని ఆయన ఆలోచించారు. ఒక ఫైట్‌ను పవనే డిజైన్ చేశా రు. మొత్తం సీక్వెన్స్ కొరియోగ్రఫీ చేశారు. బ్రూస్‌లీ ఎంటర్ ది డ్రాగన్ సినిమాని తలపించే హెవీ ఫైట్ అది. స్టన్నింగ్ ఉంటుంది. సిని మాలో హైలైట్‌గా నిలుస్తుంది. ఆ ఒక్క ఫైట్‌ను 50 నుంచి 60 రోజులపాటు షూట్ చేశాం అని చెప్పారు.



## ఆశలన్నీ పెద్ది పైనే

దేవరతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ కపూర్ పెద్దగా ఆకట్టుకోలేక పోయిందనే చెప్పాలి. ప్రేక్షకులు ఎంతో ఊహించుకుని వెళ్తే ఆమెను నామమాత్రపు పాత్రకే పరిమితం చేశాడు డైరెక్టర్ కొరటాల శివ. కేవలం సాంగ్స్ కోసమే ఆమెను తీసుకున్నట్లుగా ఉందని ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఇమేజ్‌తో ఈ సినిమా కమర్షియల్‌గా హి ట్ అయినా.. జాన్వీకి మాత్రం కలిసిరాలేదు. దీంతో ఇప్పుడు తన ఆశలన్నీ పెద్ది పైనే పెట్టు కుంది ఈ బ్యూటీ. సానా బుచ్చిబాబు డైరెక్షన్లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తోన్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో స్పోర్ట్స్ రిలేటెడ్ రివేంజ్ డ్రామాగా తెరకెక్కు తోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటివరకు విడుదల చేసిన ఫస్ట్ లుక్, గ్లింప్స్ సినిమాపై అంచనాల్ని రెట్టింపు చేశాయి. ఈ మూవీలో చెర్రీతో రొమాన్స్ చేయనున్న జాన్వీ కపూర్.. ఆది హిట్టయితే టాలీవుడ్ సెటిల్ అయి పోదామని పెద్ద ప్లానే వేస్తోంది. అయితే ఆమె చెబుతోన్న రెమ్యునరేషనే నిర్మాతలకు కళ్లు బైర్లు కమ్మేలా చేస్తోంది. దేవర మూవీ కోసం ఆమె ఏకంగా రూ.5 కోట్లు తీసుకున్నట్లు టాక్. జాన్వీ రేంజ్ ప్రకారం చూస్తే అది చాలా ఎక్కువేనని చెప్పాలి. అప్పటివరకు బాలీవుడ్‌లో చేసిన సినిమాలన్నింటికీ చాలా తక్కువగా రెమ్యునరేషన్ తీసుకుంది. అయితే శ్రీదేవి కూతురు అన్న ఇమేజ్ కలిసి వస్తుందన్న ఆలోచనతో దేవర నిర్మాతలు ఆమె అడిగినంతా సమర్పించుకున్నారు.





## అదరగొట్టిన ఆనంది

భారీ స్థాయి సినిమాలతో అలరించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి కథని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తోంది. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనందీ మెరుస్తోంది. గౌరి నాయుడు జమ్ము ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. బుర్రకథలు చెప్పడమే కాదు, ఓ ఉద్యమంగా మార్చిన లక్ష్మి జీవితాన్ని ఈ సినిమా చూపించ బోతోంది. టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న గరివిడి లక్ష్మి ఓ పాటతో వేలాది హృదయాల్లో నిలిచిపోయిన లెజెండరీ జానపద గాయని జీవితాన్ని రిక్రియేట్ చేస్తోంది. తాజాగా విడుదలైన గ్లింప్స్ వింటేజ్ వైబ్‌తో అదిరిపోయింది. ఊరి స్టేజీలు, జనం కేరింతలు, ఫోక్ ఐకాన్‌గా నిలిచిన గరివిడి లక్ష్మి ఎంట్రీతో గ్లింప్స్ నెక్స్ట్ లెవల్‌కి వెళ్ళింది. లక్ష్మిగా ఆనందీ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వుంది. 15 ఏళ్లలో 10,000 స్టేజీలను తాకిన గాయనీ జీవితాన్ని రిక్రియేట్ చేసింది. ఆమె పాటలు వింటూ ఎదిగిన 90స్ తరం మళ్లీ అలానే ఫీల్ అవుతుంది. ఆడియో క్యాసెట్లు హాట్ కేకుల్లా అమ్ముడైపోయిన రోజులను గుర్తు చేస్తుంది. చరణ్ అర్జున్ అందించిన నేపథ్య సంగీతం ఆ విజువల్స్‌ని మరింత ఎలివేట్ చేసింది. పాటలు, సంగీతం, ఆర్ట్– ఇవన్నీ కలసి ఈ గ్లింప్స్‌ని అద్భుతంగా మార్చాయి. గరివిడి లక్ష్మి మన ఊరి పాటలు, అనుభూతులు, మన మూలాల నుంచి వచ్చే ఆత్మగౌరవానికి సెల్యూట్ లాంటి సినిమా. ఈ సినిమా సినిమాటోగ్రఫీని జె. ఆదిత్య. ప్రస్తుతం సినిమా షూటింగ్ జోరుగా జరుగుతోంది. తారాగణం: నరేష్, రాశి, ఆనంది, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, శరణ్య ప్రదీప్, కుశాలిని.




## నా నమ్మకాన్ని మరింత పెంచారు

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ లేటెస్ట్ సూపర్ హిట్ కొత్తపల్లిలో ఒకప్పుడు. ది/వీ కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటిచిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మించింది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషించారు. ఈ నెల 18న విడుదలైన ఈ సినిమా ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. థాంక్యూ మీట్‌లో డైరెక్టర్ ప్రవీణ పరుచూరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇండీ సినిమా తీయాలంటే చాలా కష్టం. సినిమాని రిలీజ్ చేసి ఆడియన్స్ దగ్గరికి తీసుకెళ్లడం ఇంకా పెద్ద టాస్క్. అయితే ఈ జర్నీ ఎంత కష్టమైనా ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఒక నమ్మకం గురించిన కథ ఇది. ఒక లైట్ హార్టెడ్ కామెడీతో ప్రేక్షకులు ముందుకు తీసుకురావడం జరిగింది. ఉష నేచురల్ డాన్స్ టాలెంట్ చూసి ఈ సినిమాలో తీసుకున్నాం. వర్క్ షాప్స్ కూడా చేయించాం. రామకృష్ణ, ఉష పాత్రలకు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వారు నా నమ్మకాన్ని నిలబెట్టారు. నటులు కావాలని వాళ్ళ కలని మీరందరూ నెరవేర్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ముందు ముందు మరిన్ని అవకాశాలు వారికి ఇస్తారని నేను అనుకుంటున్నాను. హీరో మనోజ్ చంద్ర మాట్లాడుతూ... రామకృష్ణ పాత్రతో మీరందరూ కనెక్ట్ అయి ఎంకరేజ్ చేసిన విధానం నాకు ఆనందాన్ని ఇచ్చింది. కొత్త నటీనటులైన మా అందరినీ యాక్సెప్ట్ చేసినందుకు కృతజ్ఞతలు. కొరియోగ్రాఫర్ మెహరా బాబా, ఉషా బోనేలా, మోనిక తదితరులు మాట్లాడారు.

## ది రాజా సాబ్ కోసం 100 కోట్ల డీల్?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు చేస్తున్న అవైటెడ్ చిత్రాల్లో దర్శకుడు మారుతీతో చేస్తున్న క్రేజీ హారర్ రొమాంటిక్ అండ్ ఫన్ ఎంటర్టైనర్ చిత్రం ది రాజా సాబ్ కోసం అందరికీ తెలిసిందే. భారీ అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా రీసెంట్‌గా వచ్చిన టీజర్ తర్వాత మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి. దీనితో రాజా సాబ్ కోసం సాలిడ్ ఓటిటి డీల్స్ వస్తున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. లేటెస్ట్ బజ్ ప్రకారం దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సాలిడ్ ఆఫర్‌ని ది రాజా సాబ్ కోసం ఇచ్చినట్టుగా తెలుస్తుంది. వారు ఒక్క హిందీ హక్కులు కోసం 100 కోట్లకి పైగా ఆఫర్ చేసినట్టుగా తెలుస్తుంది. ఇది మాత్రం భారీ మొత్తం అని చెప్పాలి. అది కూడా సింగిల్ భాషకి అంటే క్రేజ్ అర్థం చేసుకోవచ్చు. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది వేచి చూడాలి. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్



## భల్లాలదేవా కోసం శిక్షణ కూడా తీసుకున్నా

సినిమాల్లో నటించే ప్రతి ఒక్కరికి కెరీర్ బెస్ట్ క్యారెక్టర్ ఒకటి ఉంటుంది. వారి పేరు ఎప్పుడు తలచుకున్నా.. ముందు అదే పాత్ర గుర్తొస్తుంది. అలా రానా దగ్గుబాటి అనగానే భల్లాలదేవా గుర్తొస్తాడు. అది కేవలం ఒక పాత్ర మాత్రమే కాదు. ఒక బ్రాండ్. పాన్ ఇండియా లెవెల్లో ఆ పాత్రకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అయితే రానా కనుక ఈ పాత్ర చేయకపోతే ఎవరు చేసి ఉండేవారు అనే ప్రశ్న చాలామంది మదిలో మెదులుతూనే ఉండేది. తాజాగా ఆ ప్రశ్నకు సమా ధానం దొరికింది. రానా కనుక భల్లాలదేవగా కనిపిం చకపోయి ఉంటే.. ఆ ప్లేస్ లో నిహార్ కపూర్ కనిపించేవాడు. ఎవరీ నిహార్ అంటే.. అలనాటి మేటి నటి, సహజ నటి అనే పేరు తెచ్చుకున్న జయసుధ కొడుకే నిహార్. గ్యాంగ్ స్టర్ గంగరాజు అనే సినిమాతో తెలుగుతెరకు పరిచయమయ్యాడు. తల్లి పోలిక.. తండ్రి హైట్ పుణికిపుచ్చుకున్న నిహార్ కు తెలుగులో అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం అడపాదడపా సినిమాల్లో కనిపిస్తున్న నిహార్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్ని నాయిక ఆసక్తి కరమైన విషయాలను పంచుకున్నాడు. ప్రభాస్ రాజమౌళి కాంబోలో వచ్చిన బాహుబలి సినిమాలో భల్లాలదేవా పాత్రలో నిహార్ నటించాల్సి ఉందట. దానికోసం శిక్షణ కూడా తీసుకున్నా.. చివరకు ఆ పాత్ర రానానే చేశాడని నిహార్ చెప్పుకొచ్చాడు. బాహుబలి సినిమా సమయంలో మొదట భల్లాలదేవా పాత్రకు రానానే అనుకున్నారు. కానీ డేట్స్ అడ్జెస్ట్ కాలేక రానా నో అంటే.. నాకు ఆ ఛాన్స్ వచ్చింది. నాలుగు వారాలు శిక్షణ కూడా తీసుకున్నాను. ఆ తరువాత రానా.. ఆ పాత్రను నేనే చేస్తాను అని చెప్పడంతో.. రాజమౌళి నా దగ్గరకు వచ్చి రానా చేస్తాను అన్నాడు.. కాళకేయ పాత్ర చేస్తావా అని అడిగారు. ఆ పాత్ర గురించి, మేకప్ గురించి అంతా వివరించారు. అదంతా అమ్మకు చేప్తే.. మొదటి సినిమాలోనే ముఖం కనిపించకుండా ఉంటే ఎవరు గుర్తుపట్టరు అని చెప్పింది. అందుకే ఆ పాత్రను నేను వదులుకున్నాను. ఆ తరువాత సినిమా చూసి కాళకేయ పాత్రలో చాలా మార్పులు వచ్చాయి. నాకు చెప్పినప్పుడు అలా లేదు. అయినా నేను ఆ పాత్రలు చేయనందుకు బాధపడడం లేదు.మొదటి నుంచి నాతో అన్ని విషయాలు రాజమౌళినే మాట్లాడారు. ఎప్పుడు షూటింగ్ వెళ్లి కూర్చొనేవాడిని అని చెప్పుకొచ్చాడు. అలా బాహుబలి మిస్ అయ్యింది అని నిహార్ చెప్పుకొచ్చాడు. నిహార్ బాడీకి, హైట్‌కు భల్లాలదేవాకు బాగానే సూట్ అయ్యేవాడు అని చెప్పొచ్చు.





## కింగ్డమ్ న్యూ లుక్

మన టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా చేసిన భారీ చిత్రం కింగ్డమ్ రిలీజ్‌కి దగ్గరకి వస్తుండగా హైప్ కూడా బాగా బిల్డప్ అవుతూ వస్తోంది. ఇక అభిమానులు సినిమా ప్రమోషన్స్ కోసం ఎదురు చూస్తుండగా లేటెస్ట్‌గా విజయ్ దేవరకొండ పోస్ట్ చేసిన పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరి ఇందులో విజయ్ తన మార్క్ యునిక్ నెస్‌తో ఆకట్టుకుంటున్నాడు. తన మీసకట్టు, కొత్త హెయిర్ స్టయిల్, చేతిలో గన్‌తో ఒక్కసారిగా ఫ్యాన్స్ ని సర్ప్రైజ్ చేశాడు. దీనితో తన కొత్త మాస్ లుక్ ఫ్యాన్స్‌లో క్రేజీగా మారింది. ఇక కింగ్డమ్ విషయానికి వస్తే ఇదే పోస్ట్ లో గౌతమ్ యాక్షన్ డ్రామాని ఎలా ప్రమోట్ చెయ్యాలి అనిరుద్ స్కోర్‌తో అంటూ పోస్ట్ చేసాడు. దీనితో ఇక కింగ్డమ్ ప్రమోషన్స్ షురూ చేస్తున్నట్టే అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తుండగా ఈ జూలై 31న తెలుగు, తమిళ్ హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కాబోతుంది..

## గల్లీ నుంచి ఆస్కార్ వరకు..

చిన్న గల్లీ నుంచి కెరీర్ స్టార్ట్ చేసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్ నాటు నాటు పాటతో ఆస్కార్ స్థాయికి వెళ్ళాడు. తెలంగాణ కుర్రాడిగా అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నాడు. స్వయం కృషితో అతడు ఎదిగిన తీరును, ప్రతిభను ప్రశంసిస్తూ తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నగదు బహుమతిని ప్రకటించింది. ఇది రాహుల్‌తో పాటు తెలంగాణలోని ఎంతో మంది యువ కళాకారులకు స్ఫూర్తి, ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. నాటు నాటు పాట తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గీతం. ఆస్కార్ విజేత ఎం. ఎం. కీరవాణి సంగీతం అందించిన ఈ పాటను కాలభైరవ, రాహుల్ కలిసి పాడారు. ఈ పాటతో రాహుల్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగింది. పాతబస్తీ బోనాల సందర్భంగా రాహుల్‌కు తెలంగాణ ప్రభుతం రూ. కోటి నగదును బహుమతిగా ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొంత కృషితో ఎదిగిన రాహుల్ తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ప్రశంసించారు. పాతబస్తీ నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గొప్ప విషయమని కొనియాడారు. అయితే 2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, నాటు నాటు పాటతో ఆస్కార్ సాధించిన తెలంగాణ కుర్రాడు రాహుల్ సిప్లిగంజ్‌కు కోటి రూపాయల బహుమతి ఇస్తానని చెప్పారు. ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం తన హామీని నిలబెట్టుకున్నారు. బోనాల సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. చిన్న గల్లీ నుంచి కెరీర్ స్టార్ట్ చేసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్ నాటు నాటు పాటతో ఆస్కార్ స్థాయికి వెళ్ళాడు. తెలంగాణ కుర్రాడిగా అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నాడు. స్వయం కృషితో అతడు ఎదిగిన తీరును, ప్రతిభను ప్రశంసిస్తూ తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నగదు బహుమతిని ప్రకటించింది. ఇది రాహుల్‌తో పాటు తెలంగాణలోని ఎంతో మంది యువ కళాకారులకు

స్ఫూర్తి, ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. నాటు నాటు పాట తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గీతం. ఆస్కార్ విజేత ఎం. ఎం. కీరవాణి సంగీతం అందించిన ఈ పాటను కాలభైరవ, రాహుల్ కలిసి పాడారు. ఈ పాటతో రాహుల్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగింది. పాతబస్తీ బోనాల సందర్భంగా రాహుల్‌కు తెలంగాణ ప్రభుతం రూ. కోటి నగదును బహుమతిగా ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొంత కృషితో ఎదిగిన రాహుల్ తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ప్రశంసించారు. పాతబస్తీ నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గొప్ప విషయమని కొనియాడారు.



# ప్రణాళిక అవసరం

ఈ నాగరిక జీవితంలో ఉదయం లేచినప్పటి నుంచి ఊరుకులు పరుగులతోనే ప్రారంభమవుతుంది .దాదాపుగా మహిళలు ఎక్కువ శాతం ఉద్యోగస్తురాళ్ళు, వ్యాపారవేత్తలు, లేదా కుటుంబ బాధ్యతలతో సతమతమైపోతూ టైం సరిపోవటం లేదు, టైం లేదు, ఇవాళ సమయం లేదు అనే మాటలు మనం తరచుగా ప్రతి మహిళ నోట వింటూనే ఉంటాం. ఆఖరికి ఈ పదం ఏ పరిస్థితికి దారి తీసింది అంటే, పనులు ఎగ్గొట్టడానికి కూడా ఇదే మంచి ఆయుధంగా ఉపయోగపడుతుంది.



మనం ఎవరిని పలకరించాలి అన్న ఏదో ఒక సందర్భంలో వద్దామనుకున్నామండి, కలుద్దామనుకున్నామండి కానీ సమయం కుదరట్లేదు అనే మాట తరచుగా ప్రతి మహిళ నోట్లోంచి వింటూనే ఉంటాము. అసలు ఈ పదం వాడటం అనేది అవసరమా? మనం ఒక ప్రణాళిక ప్రకారం పనులు చేసుకుంటూ వెళ్తే సమయం అనేది ఎందుకు ఉండదు? అనే విషయాన్ని మనం ఒక్కసారి ఆలోచించాలి మహిళలు ప్రతి పనిని తన భుజస్కందాల మీద వేసుకొని,తలకు మించిన భారాలని తలకెత్తుకుంటూ ఉంటారు. ఇది అంత అవసరమా? అన్ని పనులు నేనే చేస్తున్నాను అని అనిపించుకోవడం అవసరమా? మనకంటూ ఒక సమయాన్ని కేటాయించుకోవాలి. నలుగురిని కలుసుకోవడానికి స్నేహ బాంధవ్యాలు పెంచుకోవడానికి ఒక నిర్దిష్టమైన సమయాన్ని పెట్టుకోవాలి. అలాగే కుటుంబం కోసం కూడా మనం సమయాన్ని కేటాయించాలి. దీన్ని సరిగ్గా సక్రమంగా నిర్వర్తించాలి అని అంటే ప్రణాళిక ఎంతో అవసరం. రోజువారి క్రమంలో రాత్రి పడుకునే ముందు మర్నాడు చేయాల్సిన పనులు ఏమున్నాయి అనేది ఒకసారి ఆలోచించుకొని దానికి తగినట్టుగా సమయానికి మనల్ని మనం నడిపించుకుంటూ, మనం అవసరమైన పనులకు ప్రాధాన్యత ఇస్తూ, అనవసరమైన పనులకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.కుటుంబ బాధ్యతలు ఉన్నప్పుడు మనము చంటి పిల్లలకి ,చిన్న పిల్లలకు ప్రాధాన్యత ఇచ్చి వారిని చూసుకోవటం ముఖ్యమా? లేదా స్నేహితులను కలవటము, పార్టీలకు వెళ్ళటం ముఖ్యమా ?అనేది ఒకసారి నిర్ణయించుకోవాలి. ఏది ముఖ్యమో ఆలోచించుకొని అందుకు అనుగుణంగా మన సమయాన్ని కేటాయించుకోవాలి .కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత చాలా కాలం మనం వాటి మీదనే గడిపేస్తున్నాం .అలా కాకుండా పొద్దున 10 గంటలకు ఒకసారి మధ్యాహ్నం భోజన టైంలో ఒక ఐదు పది నిమిషాల, రాత్రికి ఒకసారి మెయిల్స్ చూసుకోవడానికి, కవాట్సప్ చూసుకోవడానికి కానీ ఒక నిర్ణీత సమయాన్ని కేటాయించుకుంటే, గంట, గంటకి మొబైల్ చూసుకునే బదులు ఇలా మనము రోజుకు రెండు మూడు సార్లు తక్కువ సమయంలో చూసుకునేటట్లయితే సమయం ఎంతో మిగులుతుంది .బడికి వెళ్లే పిల్లలకి మర్నాడు చేయవలసిన బ్రేక్ ఫాస్ట్,లంచ్ ఏం పెట్టాలి అని నిర్ణయించుకుని, రాత్రి పూట తరిగి పెట్టుకుంటే కొంత సమయం కలిసొస్తుంది, పిల్లల యూనిఫాంలు ,వాళ్ళ స్కూల్ బ్యాగులు , షూస్ మొదలైనవి రాత్రిపూటే సిద్ధం చేసి పెట్టుకుంటే, కూడా కొంత సమయం మీకు కలిసి వస్తుంది. ఒకవేళ మీరు ఉద్యోగస్తురాలు అయ్యుంటే మర్నాడు ఆఫీస్ కి వేసుకు వెళ్లాల్సిన బట్టలు తీసి పెట్టుకొని లేదా ఐరన్ చేసి పెట్టుకొని, హ్యాండ్ బ్యాగ్ లో మీకు అవసరమైనవన్నీ ఉన్నాయా లేవా అని ఒకసారి చెక్ చేసుకుంటే మర్నాడు మీకు వెతుక్కోవాల్సిన అవసరం అనేది ఉండదు. మహిళలు ఈ పనులన్నీతో పాటుగా తన వ్యాయామం పట్ల కూడా కొంత శ్రద్ధ వహించాలి. దీనికి అనుగుణంగా ఇంట్లో ఉన్నప్పుడే కొంచెం గబగబా నడవడం, కొన్నిసార్లు మరీ అతివేగంగా కాక కొంచెం వేగంగా నడవడం, జాగ్రత్తగా మెట్లు దిగడం ,ఇంటి పనుల మధ్యలో నీరసంగా ఉండకుండా శక్తివంతులుగా ఉత్సాహంగా ఉంచుకోవడం ఎలాగ అనేది ఆలోచించుకొని ,తగిన ఆహారం తీసుకుంటే అన్ని విధాలుగా ఆరోగ్యానికి మేలు. సమయానికి తగిన ఆహారాన్ని తీసుకుంటూ కుటుంబ సభ్యులతో గడపటం అనేది కూడా ఎంతో అవసరం ఇక ఆదివారం వస్తే పిల్లలతో పెద్ద వాళ్లతో చర్చించి ఆ వారానికి సరిపడా ఏమేం చేయాలి అనేది ఒక ప్రణాళిక వేసుకోండి. సెలవుల్లో పిల్లల్ని ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లడం,వారి కోసం సమయాన్ని కేటాయించి ఆటలాడుకోవడం, వారికి ఇష్టమైన ప్రదేశానికి తీసుకొని వెళ్లటము చేసినట్లయితే వారికి మీకు అనుబంధం అనేది పెరుగుతుంది .ఇక ఫోన్ల విషయానికి వస్తే కొందరు సమయాన్ని తినేసేటువంటి వారు ఉంటారు.. ఫోన్ ఏ సమయంలో చేయాలి? ఎంతసేపు మాట్లాడాలి అనేది కూడా మనం ఆలోచించుకోవాలి .అత్యంత ఆప్తులు ముఖ్యమైన వారు కనుక అయితే మీరు ఏదైనా ముఖ్యమైన పనిలో ఉన్నట్లయితే కనుక టూకీగా విషయం తెలుసుకుని తర్వాత చేస్తాను అని చెప్పొచ్చు. ఎమర్జెన్సీ ఫోన్ కాల్స్ కొన్ని ఉంటాయి అటువంటి అప్పుడు విషయం కనుక్కోవాలి. కొన్ని కొన్ని విషయాల్లో ముఖ్యంగా ఫోన్ విషయంలోనే బంధువులతో కానీ స్నేహితులతో కానీ ఎక్కువసేపు మాట్లాడవలసిన వస్తే నిర్మొహమాటంగా సున్నితంగా చెప్పడం అనేది అలవాటు చేసుకోండి. నేను కొంచెం పనిలో ఉన్నాను ఇప్పుడు అంతా ముఖ్యమైన విషయాలు ఏమి లేవు కనుక తర్వాత మీతో మాట్లాడుతాను అని మీరు సున్నితంగా చెప్పి మీ సమయాన్ని వృధా కానివ్వకుండా చూసుకోవాలి. కొందరు ఏదో చెప్పాలి అని ఆతృతపడుతుంటారు అలాంటప్పుడు మిగతా విషయాలు పక్కన పెట్టేసి అసలు విషయం ఏమిటో సూటిగా చెప్పమని చెప్పాలి. ఎప్పుడూ కూడా ఆఫీసు పనిని ఇంటికి తీసుకురావద్దు. ఇంటి పనిని ఇంటి విషయాన్ని ఆఫీస్‌కి తీసుకొని వెళ్లొద్దు. అలాగే ఆఫీసు పని వంకతో ఇంటి పనులను వాయిదా వేసుకోవద్దు .మీకు డాక్టర్ల దగ్గర అపాయింట్మెంట్లో ఉన్న ,పిల్లలకి ఆరోగ్యాలు బాగా లేకుండా ఉన్న ముందు కచ్చితంగా వాటిని పాటించేలాగా చూసుకోవాలి. ఇలా ఎక్కడికక్కడ పనులు తేలికగా ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ పోతే వ్యక్తిగతంగా ఇష్టమైన పనులు చేసుకోవడానికి తీరిక తప్పకుండా ఉంటుంది .మీరు మీకోసం కొంత సమయాన్ని కేటాయించుకోగలుగుతారు. అలాగే బంధువులతో, స్నేహితులతో పిల్లలతో కూడా మీరు సమయాన్ని ఎంతో ఆనందంగా సంతోషంగా గడిపే అవకాశం ఉంటుంది. మరి ఈ విధంగా ప్రణాళిక చేసుకొని మీకు కొంత సమయాన్ని కేటాయించుకుంటారు కదూ..

**- పాలపర్తి సంధ్యా రాణి**

# ఐటియు బోర్డు డైరెక్టర్‌గా తెలుగు మహిళ

**శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళల సంఖ్య పెరుగుతున్నా.. నాయకత్వ స్థానాల్ని అందుకుంటున్న వారు మాత్రం అరుదే. ఈ జాబితాలో తెలుగు మహిళ రేవతి మన్నెపల్లి చేరారు. తాజాగా ఆమె అంతర్జాతీయ టెలి కామ్యూనికేషన్ యూనియన్ (ఐటియూ) రేడియో రెగ్యు లేషన్స్ బోర్డు డైరెక్టర్‌గా మన దేశం నుంచి నామినేట్ అయ్యారు. ఆమె గూర్చి తెలుసు కుందాం..**



ప్రపంచ రేడియో స్పెక్ట్రమ్, ఉపగ్రహ కక్ష్యలను దేశాలకు కేటాయించే ఐటియూ రేడియో రెగ్యులేషన్స్ బోర్డు డైరెక్టర్‌గా తెలుగు మహిళ రేవతిని కేంద్రప్రభుత్వం నామినేట్ చేసింది. ఐటియూ కేటాయింపులపై దేశాల మధ్య వివాదాలు చాలా సంక్లిష్టంగా ఉంటాయి. భౌగోళిక రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేస్తాయి. అందుకే ఈ పదవి అత్యంత కీలకం. ఈ స్థాయికి చేరుకోవడానికి ముందు ఆమె మరెన్నో కీలక బాధ్యతల్ని నిర్వర్తించారు. రేవతిది తిరుపతి జిల్లా కొందాపురం. తండ్రి వెంగమనాయుడు వ్యవసాయం చేసేవారు. తల్లి సుశీలమ్మ గృహిణి. వారికి నలుగురు సంతానం. అందులో ముగ్గురాడపిల్లల్లో రెండో అమ్మాయి రేవతి. వెంగమనాయుడు తన పిల్లలందరినీ బాగా చదివించాలని తపన పడేవారు. వాళ్ల ఊరికి దగ్గర్లోని శ్రీహరికోటలో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (ఎస్‌డిఎస్‌సి-షార్) ఉంటుంది. అలా చిన్నతనం నుంచే అంతరిక్ష సంబంధిత విషయాలపై ఎనలేని ఆసక్తి ఏర్పడి.. అందులో పనిచేయాలని కలలు కనేవారామె.

**అబ్బాయిని చూడటం కష్టమన్నారు...**

పదోతరగతివరకూ నాయుడుపేటలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు రేవతి. ఆపై నెల్లూరులోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా కోర్సులో చేరారు. అందులో స్టేట్ ఫస్ట్‌గా నిలిచి బంగారు పతకం అందుకున్నారు. తర్వాత హైదరాబాద్ జెఎన్‌టియులో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో చేరి బిటెక్ చేశారు. వాళ్ల ఊరిలో ఇంజనీరింగ్ పూర్తిచేసిన తొలి వ్యక్తి కూడా. తర్వాత గురుగ్రామ్‌లోని మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(ఎండిఐ)లో ఎంబిఎ, పారిస్‌లో సైన్స్ పిఒలో ఎంఎస్ పూర్తిచేశారు. కానీ, ఇదంతా అంత సులువుగా ఏమీ జరగలేదు. రేవతి ఉన్నత చదువులకు వెళ్తుంటే.. ఆడపిల్లలు బాగా చదివితే ఆ స్థాయికి తగ్గ అబ్బాయిని చూడటం కష్టం. భారీగా కట్నం ఇవ్వాలి అంటూ కొందరు వాళ్ల నాన్నకు చెప్పేవారట. కానీ ఆయన మాత్రం నచ్చింది చదవమని ప్రోత్సహించారు. బిటెక్ పూర్తవగానే షార్‌లో ఇంజినీర్‌గా చేరారు రేవతి. అక్కడ పనిచేసిన రెండేళ్లలో.. ఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగాల్లో భాగస్వామి అయ్యారట. కొన్నాళ్లు సార్క్ దేశాలకు అత్యవసర సేవలు అందించేందుకు బార్క్‌లో శాస్త్రవేత్తగానూ పనిచేశారు. ఆ తర్వాత డిపార్ట్‌మెట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్‌కి మారారు. ప్రస్తుతం ఇందులో జాయింట్ వైర్‌లెస్ అడ్వైజర్‌గా వ్యవహరిస్తున్నారు.

**అత్యధిక ఓట్లతో....**

2015 నుంచి ఆసియా ఫసిఫిక్ ప్రాంతంలో స్పేస్ స్పెక్ట్రమ్‌కు సంబంధించి ఫ్రీక్వెన్సీ ఎక్స్‌పర్ట్‌గా ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ శాటిలైట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్‌కు సలహాలు అందిస్తున్నారు. 2017లో భారత్ ప్రయోగించిన దక్షిణాసియా శాటిలైట్‌కు ఆర్బిటల్ హక్కులు సాధించడంలో కీలకపాత్ర పోషించారు. స్పెక్ట్రమ్‌కు సంబంధించిన టెక్నో రెగ్యులేటరీ విషయాల్లో 2018లో దిహేగ్‌లోని ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్‌కు మనదేశం తరపున ప్రాతినిధ్యం వహించారు. 6జీ, ఎన్‌జీఎస్‌ఓ, స్పెక్ట్రమ్ ఫ్యూచర్ పాలసీలపై మన దేశానికి సూచనలు అందించారు. 2022లో అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటియూ) రేడియో నియంత్రణ బోరునడ (ఆర్ఆర్‌బి)లో సభ్యురాలిగా అత్యధిక ఓట్లతో ఎన్నికయ్యారు. త్వరలో 2027-30 కాలానికిగానూ డైరెక్టర్ పదవికి ఎంపికైతే ఈ పోస్టుని అధిరోహించిన తొలిమహిళగా చరిత్ర సృష్టించనున్నారు.

# భళారే గొడుగు



వర్షాకాలం ఆకాషశాన్ని నమ్మలేం. ఎప్పుడు మబ్బుపడుతుందో, ఎక్కడ వాన కురుస్తుందో తెలీదు. కనుక గొడుగు చేతిలో ఉండటం మేలు. ఈ కాలానికి సంకేతం అన్నట్టుగా.. కేకుల్ని ఛత్రాల్లా మలిచారు. బాగున్నాయి కదూ! నచ్చితే మీరు కూడా ఇలాంటి అంబ్రెల్లాలు ప్రయత్నించి చూడండి !









# చినుకుల్లో ఇల్లు పొడిగా..

**వానలు పడుతున్నాయి. వారావరణంలో తేమ, ఎండ తగ్గడం ఇంట్లో ఫంగస్ చేరడం కాదు... మనం జనారోగ్యాల బారినపడటానికీ కారణాలే ఇలాంటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలేంటో తెలుసా!.**



- వానల కారణంగా తడి మెట్లు, ఫ్లోర్లు ప్రమాదకరంగా మారతాయి. జారిపడే ప్రమాదాన్ని వెంటనే నివారించేందుకు నీరు నిలవకుండా తుడవాలి. తడి గుడ్డలు, కార్పెట్లు.. తేమ పడకుండా చూసుకోవాలి. ఒకవేళ తడిస్తే గాలికైనా ఆరేయాలి లేదంటే ఫంగస్ చేరుతుంది.
- తేమ వల్ల చెక్క సామగ్రి డ్యామేజ్ అవుతుంది. వాటిపై వర్షపు నీరు పడకుండా చూడాలి. అవసరమైతే వాటిని మృదువైన క్రిమినాశినితో తుడవాలి.
- వర్షాకాలంలో దోమలు విస్తారంగా పెరుగుతాయి. బకెట్లలో నీరు నిల్వ కాకుండా. చూసుకోవాలి. విండోస్ స్క్రీన్లు, నెట్లలో రంధ్రాలు ఉంటే మరమ్మతులు చేయాలి. అప్పుడే. డెగ్యు, మలేరియా వంటి జ్వరాల బారిన పడకుండా ఉండగలం.

ఈ రోజుల్లో గాలి మార్పిడి తక్కువగా ఉంటుంది వాతావరణంలో తేమ పెరిగి, ఫంగస్ తయారయ్యే అవకాశం ఉంటుంది. రోజుకు కనీసం ఒకసారైనా తలుపులు, కిటికీలను తెరిచి గాలి వచ్చేటట్లు చేయాలి.,

- తేమ వల్ల వచ్చే చెడు వాసనను దూరం చేయటానికి సహజ ఎయిర్ ప్రెషనర్స్ లేదా అరోమా. అయిల్స్ వాడొచ్చు
- . వర్షాల్లో దుస్తులు చల్లగా, తేమగా ఉండటం వల్ల అది చెడు వాసన వస్తాయి. ఎండ లేకపోయినా, ఫ్యాన్ సమీపంలో అరబెట్టడం మంచిది. .. బయట నుంచి ఇంటికి తీసుకొచ్చే వస్తువులు (షూస్, బ్యాగ్స్), ఉల్లిపాయలు, కూరగాయలు) తడి వాతావరణం వల్ల త్వరగా పాడవుతాయి. వాటిని ఇంట్లోకి తీసుకురావడానికి ముందు. శుభ్రం చేయాలి.

**చెలి చిట్కా**

**★ మామూలు బట్టలు ఉతికనట్లు స్వెట్టర్లను ఉతికితే పనికిరాకుండా పోయే అవకాశం ఉంది.**
**★ డిటర్జెంట్లు అసలు వాడకూడదు. గోరువెచ్చని నీటిలో కొంచెంసేపు ఉంచి మామూలు సోపుతో సున్నితంగా పైన ఉండే ఊలుకు ఏ మాత్రం దెబ్బతగలకుండా బ్రష్ చేయాలి.**

# ముఖాన్ని మెరిపించే నీళ్లు

అనాసపండు ఆరోగ్యదాయకమని తెలుసు కదా! ఆ పండ్ల ముక్కలు వేసిన నీటిని తాగటమూ మంచిదే.

**పైనాపిల్ ఇన్ఫ్యూస్డ్ వాటర్ ఇలా:** చక్కగా పండి, మంచి వాసన వస్తున్న అనాసపండును ఎంచుకోవాలి. చెక్కు తీసి, ముక్కలు కోసి లీటరు నీళ్లలో వేశమంటే, గంట తర్వాత తాగొచ్చు. ఆ పండ్ల ముక్కల్ని కూడా తినొచ్చు. ఇందులో కొన్ని పుదీనా ఆకులు, కాస్త నిమ్మరసం కూడా జతచేయొచ్చు.

**ఈ నీటి వల్ల..:** మనకు అవసరమైన ప్రొటీన్లు, సోడియం, మాంగనీస్, పీచు, చక్కెర, సివిటమిన్ అందుతాయి. సాదా నీళ్లు తాగటం పెద్దగా ఇష్టపడే పిల్లలకి ఇలా పండ్ల ముక్కలు వేసి ఇస్తే ఇష్టంగా తాగుతారు. శక్తి కలిగి, నీరసం,



నిస్సత్తువ మాయమవుతుంది. అరుగుదల సాఫీగా ఉంటుంది, సమయానికి ఆకలి వేస్తుంది. శరీరం డీ హైడ్రేట్ అవ్వదు. రక్తసరఫరా క్రమబద్ధంగా ఉంటుంది. చర్మానికి నునుపు, ముఖానికి మెరుపు వస్తాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉత్సాహం, ఉత్తేజం కలుగుతాయి. శ్వాస ఇబ్బందులు తగ్గుతాయి. ఊబకాయం రాదు.. కంటిచూపు మెరుగుపడుతుంది.

# మహిళలకు జింక్ అవసరం

**మహిళలకు జింక్ అవసరంమహిళల ఆరోగ్యానికి అవసరమయ్యే కీలక పోషకాల్లో జింక్ ఒకటి.. మరి దీని వల్ల ప్రయోజనాలేంటి? ఇది ఎందులో దొరుకుతుంది? తెలుసుకుందామా..**



★ జింక్ గాయాల్నీ, వాపుల్నీ తగ్గిస్తుంది. ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. చర్మ కణాల పునరుద్ధరణకు సాయపడుతుంది. వ్యాధినిరోధక వ్యవస్థ బలంగా పనిచేసేలా చేస్తుంది. తెల్ల రక్తకణాలను ఉత్పత్తి చేయడంలోనూ ప్రధాన పాత్ర పోషిస్తుంది.

★ జింక్ ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్‌ల ఉత్పత్తిలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రోస్టా గ్రంథిని అడ్డుకుని గర్భాశయానికి రక్తసరఫరా సరిగ్గా జరిగేలా సాయపడుతుంది. ఫలితంగా నెలసరి సమయంలో వచ్చే నొప్పులు తగ్గుతాయి.

★ జింక్ అండాల పనితీరుని మెరుగుపరిచి పునరుత్పత్తి సామర్థ్యాన్నీ పెంచుతుంది. గర్భం దాల్చిన మహిళలో పాటు కడుపులోని పిండం ఆరోగ్యానికి రక్షణగా ఉంటుంది. మెదడు ఆరోగ్యాన్నీ, ఎముక బలాన్నీ పెంచుతుంది. రక్తంలో చక్కెర నిల్వల్ని సమన్వయపరుస్తుంది.

**ఎందులో దొరుకుతుంది.....**

చిక్కుళ్లు, వేరుశనగ, శనగలు, గుమ్మడి, పుచ్చ గింజలు, కాయ ధాన్యాలు, బీన్స్ మొదలైన వాటి నుంచి సరిపడా జింక్ లభిస్తుంది. రోజూ కొన్ని బాదం, జీడిపప్పుల్ని నానబెట్టుకుని తినడం వల్ల శరీరానికి ఈ పోషకం తగినంతగా అందుతుంది. అలానే పొద్దుతిరుగుడు విత్తనాలు, చికెన్, సోయా, పుట్టగొడుగులు, గుడ్డు, బంగాళాదుంప, క్యారెట్, బీట్‌రూట్, చిలగడదుంపలు..వంటి వాటిల్లోనూ పుష్కలంగా ఉంటుంది.

# ఎవరు ధర్మాత్ముడు ?

ఒకసారి 'గురువర్యా! ధర్మాత్ముడైన రాజు ఎవరో కాస్త తెలియజేయండి అంటే సూతమహర్షిని అడిగాడో ముని. అప్పుడు లోకంలో ఎందరు రాజులున్నా ధర్మాతుడైన రాజు మాత్రం జన మేజయుడు.

రాజు అన్ని పనులూ చేయనవసరం లేదు. కర్తవ్యాలను నిర్వర్తిసే చాలు. దేశరక్షణ మొదటిది. తాను కానీ, తన పరివారం కానీ ప్రజల కష్టాలు తీర్చడం రెండోది. వీటిని సమర్థంగా పోషించా డాయన. సంవత్సరం పొడవునా యజ్ఞయాగాదులు నిర్వహించి లోక శ్రేయస్సు కలిగించేవాడు. ఆయనోసారి సత్రయాగం తలపెట్టినప్పుడు ఆవరణను పరిచారకులు శుభ్రం చేయసాగారు. అప్పుడు సరమ దేవత కొడుకు సారమేయుడు శునక రూపం ధరించి అక్కడి ఏర్పాట్లు చూస్తున్నాడు. కుక్క యజ్ఞ భూమిలో ఉండటం అపశకునం కనుక దాన్ని రాజు సోదరులు శ్రుత, భీమ, ఉగ్రసేనులు గాయపరిచి తరిమేశారు. సరమకు విషమం తెలిసి రాజు వద్దకు వచ్చి 'ఏ తప్పు చేయాని నా బిడ్డ నీ తమ్ముళ్లు గాయపరిచారు కనుక నీకూ, నీ ప్రజలకూ, నీ సోదరులకూ పాపం కలుగుతుంది. దీనివల్ల ప్రకృతి వైపరీతానయలు కలుగుతాయి' అని శపించి వెళ్లింది. రాజు ఆలోచించాడు. అంటే వ్యాధులూ, వరదలూ, భూకంపాలూ రావచ్చు. అలాంటి ప్రమాదాలు సంభవించకుండా ప్రకృతిని ప్రసన్నం చేసుకోవాలను కున్నాడు. సోమశ్రవుడు అనే పురోహితుడి సాయంతో వైపరీత్యాల నుంచి కాపాడుకున్నాడు. అందుకే మహాభారత కథ జనమేజయుడు, అతణ్ణి ధర్మమార్గన నడిపించిన శునకంతో ఆరంభమైంది. అదే కుక్క యమ ధర్మరాజు రూపంలో పాండవులను ధర్మమార్గన నడిపి భారతానికి సమాప్తం పలికింది. ఈ కారణంగానే భారతం ధర్మంతో, శునకంతో మొదలై అవే అంశాలతో పరిసమాప్తమయ్యింది. అందువల్ల శక్తి ఉంది కదాని బలహీనులను అవమానించకూడదు. అదే ఈ కథలో సందేశం అంటూ వివరించాడు సేతమహర్షి.



**ఆధ్యాత్మికం**

# బాక్సింగ్‌లో నిశాంత్ క్లీన్ పంచ్‌లు

## మూడో ప్రొఫెషనల్ బౌట్ గెలుపు

**న్యూఢిల్లీ:** బాక్సింగ్‌లో టెక్నికల్ నాకౌట్ ద్వారా భారత్ బాక్సర్ నిశాంత్ దేవ్ మూడో ప్రొఫెషనల్ బౌట్‌ను గెలుచుకున్నాడు. టెక్సాస్‌లో అమెరికాకు చెందిన లాక్వాన్ ఎవాన్స్‌తో జరిగిన తన కెరీర్‌లోని మూడవ బౌట్‌లో విజయాన్ని నమోదు చేయడం ద్వారా నిశాంత్ తన ప్రొఫెషనల్ బాక్సింగ్ కెరీర్‌కు విజయ ప్రారంభాన్ని విస్తరించాడు. జెస్సీ రోడ్రిగ్జ్ ఫుమెలెలా కాఫు మధ్య జరిగిన పోరు నేపథ్యంలో, నిషాంత్ ప్రారంభం నుండే ఎవాన్స్‌పై ఆధిపత్యం చెలాయించాడు. 24 ఏళ్ల ఈ భారత ఆటగాడు బలంగా పంచ్‌లు ప్రారంభించాడు, ఇవాన్స్ పంచ్‌లను సులభంగా తప్పించుకుంటూనే, కొన్ని క్లీన్ షాట్‌లు కూడా కొట్టాడు. అతను తరచుగా తన ప్రత్యర్థిని రింగ్ యొక్క ఒక మూలకు నెట్టి క్లీన్ పంచ్‌లు వేయడంలో విజయం సాధించాడు. ఆరవ మరియు చివరి రౌండ్ ప్రారంభమైన ఒకటిన్నర నిమిషాలకు, నిషాంత్ నుండి వచ్చిన అప్పర్ కట్ అప్పటికే



అలసిపోయిన ఎవాన్స్‌ను ఆఫ్‌గార్డ్‌కు తాకింది. నిషాంత్ తన భయంకరమైన దెబ్బలతో కనికరం చూపకపోవడంతో అతను మూలలో పడిపోయాడు. బౌట్ ముగియడానికి ఇంకా 1 నిమిషం 2 సెకన్లు మిగిలి ఉండగా, రిఫరీ జోక్యం చేసుకుని నిషాంత్‌ను గిరీవీ ద్వారా విజేతగా ప్రకటించాల్సి వచ్చింది. బాక్సర్ ఏదైనా గాయం కారణంగా సురక్షితంగా పోరాటాన్ని కొనసాగించలేనప్పుడు లేదా ప్రత్యర్థుల నుండి తమను తాము సురక్షితంగా రక్షించుకోలేనప్పుడు రిఫరీ బాక్సింగ్‌లో గిరీవీ లేదా టెక్నికల్ నాకౌట్ అని పిలుస్తారు. కాగా ఈ ఏడాది జనవరిలో ప్రొఫెషనల్‌గా అరంగేట్రం చేసిన అతను తొలి రౌండ్‌లోనే తన ప్రత్యర్థి ఆల్టన్ విగ్గిన్స్‌ను ఓడించాడు. ఆ తర్వాత గత నెలలో జరిగిన తన రెండో బౌట్‌లో జోసు సిల్వాపై ఏకగ్రీవ నిర్ణయాత్మక విజయాన్ని నమోదు చేశాడు.

### ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్..

# క్వార్టర్ ఫైనల్స్‌కు భారత్

**న్యూఢిల్లీ:** గ్రూప్ డిలో వరుసగా రెండు విజయాలు సాధించిన తర్వాత, భారత్ హాంకాంగ్ చైనాతో అగ్రస్థానంలో తలపడింది. ఇండోనేషియాలో జరిగిన గ్రూప్ డి పోరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌పై 110-83 తేడాతో ఆధిపత్య విజయం సాధించిన తర్వాత భారత్ బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ మిక్స్‌డ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో క్వార్టర్ ఫైనల్స్‌లో స్థానం సంపాదించింది. శ్రీలంకపై భారత్ తన తొలి రోజు అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత రెండో రోజు ఈ విజయం సాధించింది, అక్కడ వారు 110-69 తేడాతో తమ ప్రచారాన్ని అద్భుతంగా ప్రారంభించారు. ఆ మ్యాచ్‌లో, విష్ణు కోడె మరియు రేషిక యుల మిక్స్‌డ్ డబుల్స్ కలయిక 11-5 విజయంతో భారతదేశం యొక్క ప్రస్థానం ప్రారంభించింది, ఆ తర్వాత గాయత్రి, మాన్సా రావత్ జూనియర్ ప్రపంచ నంబర్ 1 తన్వి శర్మల ప్రభావవంతమైన ప్రదర్శనలు లభించాయి. ఆ ఓపెనర్‌లో ఒక్క భారత ఆటగాడు కూడా ఓడిపోలేదు. హాంకాంగ్ చైనా కూడా రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు నమోదు చేయడంతో, రెండు జట్లు ఇప్పుడు నాకౌట్ దశకు చేరుకున్నాయని నిర్ధారించాయి. గ్రూప్ డి విజేతలను నిర్ణయించడానికి రెండు జట్లు నేడు పోటీపడతాయి. ఈ టోర్నమెంట్ రిలే స్కోరింగ్ ఫార్మాట్ కింద జరుగుతోంది, ఇక్కడ జట్లు 10 మ్యాచ్‌లలో 110 పాయింట్లకు పోటీపడతాయి. బాలికల సింగిల్స్ క్రీడాకారిణి రుజుల రాము 11-5 తేడాతో మైషా ఖాన్‌ను ఓడించడంతో భారతదేశం అద్భుతమైన ఆరంభాన్ని పొందింది, ఆ తర్వాత మిక్స్‌డ్ డబుల్స్‌లో సి లాల్రామ్‌సంగా మరియు తారిణి సూరి జోడీ ఆధిక్యాన్ని 22-11కి పెంచింది. కొన్ని మ్యాచ్‌ల్లో యుఎఇ నుండి తీవ్రమైన ప్రతిఘటన ఎదురైనప్పటికీ, పోటీ అంతటా భారతదేశం ఆధిక్యాన్ని కొనసాగించింది. ఆట సగం ముగిసే సమయానికి, స్కోరు బోర్డు 55-41తో భారతదేశం వైపు ఉంది. యుఎస్ ఓపెన్ ఫైనలిస్ట్ తన్వి శర్మ ఆ తర్వాత మధుమిత సుందరపాండ్యన్‌పై క్లినికల్ ప్రదర్శన ఇచ్చి ఆధిక్యాన్ని 66-46కి పెంచింది. లాల్రామ్‌సంగా తిరిగి కోర్టుకు చేరుకున్నాడు, ఈసారి రెండవ మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లో రేషికా యుతో జతకట్టాడు, అక్కడ వారు ఆదిత్య కిరణ్ మరియు మైషా ఖాన్‌లను 11-5 తేడాతో ఓడించి భారత్‌ను 77-51కి మరింత ముందుకు తీసుకెళ్లారు.



ఆట

# భారత్ మహిళా రెజ్లర్ల టీమ్‌కు టైటిల్

## 6 పతకాలతో అగ్రస్థానం

**న్యూఢిల్లీ:** హంగేరీ ర్యాంకింగ్ సిరీస్‌లో భారత మహిళా రెజ్లర్ల జట్టు టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. బుడాపెస్ట్‌లోని పాలియాక్ ఇమ్రే వర్గా జానోస్ మెమోరియల్-2025లో భారత మహిళల రెజ్లింగ్ బృందం జట్టు టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా విజయవంతమైన ప్రచారాన్ని ముగించింది, 130 పాయింట్లు మరియు, మొత్తం ఆరు పతకాలు, రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్యాలతో అగ్రస్థానంలో నిలిచింది. మహిళల పోటీ చివరి రోజున, ప్రియా మాలిక్ 76 కిలోల విభాగంలో బంగారు పతక పోరులో బ్రెజిల్‌కు చెందిన థమిరెస్ మార్టిన్స్ చేతిలో 3-4 తేడాతో ఓడిపోయి రజతం సాధించింది. ఈ ఫలితం జట్టు ర్యాంకుల్లో భారతదేశం బలమైన స్థానాన్ని సంపాదించడాన్ని నిర్ధారించింది.

అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో ఆసియా ఛాంపియన్ మనీషా భన్వాలా 62 కిలోల విభాగంలో కాంస్యం సాధించింది. ఆమె కాంస్య పతక పోరులో బెలారస్‌కు చెందిన క్రిస్టినా సజికినాను ఓడించి అంతర్జాతీయ పోడియంకు తిరిగి వచ్చింది. భారత మహిళల ప్రచారానికి ఒలింపియన్ యాంటిమ్ పంఘల్ నాయకత్వం వహించారు, ఆమె 53 కిలోల విభాగంలో రష్యాకు చెందిన నటాలియా మలిషేవాపై 7-4 తేడాతో స్వర్ణం సాధించింది.

గత నెలలో మంగోలియాలో జరిగిన ఉలాన్‌బాతర్ ఓపెన్‌లో టైటిల్ గెలుచుకున్న తర్వాత, యాంటిమ్ వరుసగా రెండవ ర్యాంకింగ్ సిరీస్ స్వర్ణం సాధించింది. 72 కిలోల విభాగంలో హర్షిత నాలుగుసార్లు ఆసియా ఛాంపియన్ కజకిస్తాన్‌కు చెందిన జామిలా బక్‌బెర్గెనోవాపై 100 తేడాతో ఆధిపత్య విజయం సాధించి భారత్‌కు రెండో బంగారు పతకాన్ని అందించింది.

# ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు

## భారత్‌కు ఫైనల్ టీం తలనొప్పి.. ప్లేయర్ల మార్పుపై సుదీర్ఘ కసరత్తు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టు భారత్‌కు తుది జట్టు కూర్పు పెద్ద తలనొప్పిగా మారింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 1-2 తేడాతో వెనుకబడి ఉంది. ఈ నెల 23 నుంచి మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టు మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 2-2తో సమం చేయాలని భారత్ భావిస్తోంది. అయితే ఇప్పుడు టీమ్‌ఇండియాకు తుది జట్టు కూర్పు ఓ సమస్యగా మారింది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడడని కొందరు, అయితే కీలక మ్యాచ్ కావడంతో బుమ్రాను ఖచ్చితంగా ఆడించాలని మరికొందరు భారత్ క్రికెట్ బోర్డులో భిన్నాభిప్రాయాలున్నాయి. అదే సమయంలో పిచ్ స్పిన్నర్లకు సహకరించే అవకాశం ఉంది. దీంతో స్పెషలిస్టు స్పిన్నర్ అయిన కుల్దీప్ యాదవ్‌ను భారత్ తుది జట్టులోకి తీసుకుంటుందా? లేదంటే వాషింగ్టన్ సుందర్, జడేజాతోనే ఆడుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్ పర్యటనకు ఏకైక స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ వచ్చాడు. అయితే భారత్ ఇప్పటి వరకు మూడు టెస్టులు ఆడినప్పటికి అతడికి తుది జట్టులో చోటు దక్కలేదు. ఆల్‌రౌండ్ కోటాలో రవీంద్ర జడేజాతో పాటు, వాషింగ్టన్ సుందర్ స్పిన్నర్‌గా ఉన్నాడు. లార్డ్స్ టెస్టులో వాషింగ్టన్ తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఇక విదేశాల్లో జడేజాను జట్టు నుంచి తప్పించడం అన్న ఆలోచనలే ఉండదు. ప్రస్తుత జట్టులో అత్యంత సీనియర్ ఆటగాడు కావడంతో పాటు లార్డ్స్‌లో జట్టును గెలిపించేందుకు జడ్డూ చేసిన పోరాటం అసమానం. కుల్దీప్‌కు జట్టులో చోటు ఇస్తే అతడి బౌలింగ్‌లో ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఇబ్బంది పడే అవకాశం ఉందని, అతడు వేసే బంతులు ఏది ఎలా టర్న్ అవుతుందో ఇంగ్లీష్ బ్యాటర్లు అంచనా వేయడం కష్టమని బోర్డు భావిస్తోంది. మాంచెస్టర్ పిచ్ మూడో రోజు నుంచి ఫ్లాట్‌గా



మారి స్పిన్నర్లకు అనుకూలం అనే అంచనాలు ఉన్నాయి. దీంతో కుల్దీప్ కీలక పాత్ర పోషించే ఛాన్స్ ఉంది. కుల్దీప్‌కు జట్టులో చోటు ఇస్తే సుందర్ పక్కన పెట్టాలా? లేదంటే బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దింపాలా అనేదానిపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఇక ఎనిమిదేళ్ల తరువాత జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. మూడు టెస్టుల్లో ఆరు ఇన్నింగ్స్‌లు ఆడి 131 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సిరీస్‌లో అతడి అత్యధిక స్కోరు 40 పరుగులు. దీంతో అతడిని తప్పించి సాయి సుదర్శన్‌ను తీసుకుంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు.

# లాంగ్ జంపర్ మురళీకి స్వర్ణం



**న్యూఢిల్లీ:** మీటింగ్ మైయా సిడాడ్ డో డెస్పోర్టోలో పురుషుల లాంగ్ జంప్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా భారత లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ అంతర్జాతీయ వేదికపై బలమైన పునరాగమనం చేశాడు. పోర్చుగల్‌లో చలి మరియు గాలులతో కూడిన పరిస్థితుల్లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ కాంస్య స్థాయి పోటీలో అతను 7.75 మీటర్ల అత్యుత్తమ జంప్‌ను నమోదు చేశాడు. 26 ఏళ్ల ఈ ఆటగాడు 7.63 మీటర్లతో ఆరంభించి రెండవ రౌండ్‌లో తన అత్యుత్తమ జంప్‌ను నమోదు చేశాడు. అతను 7.69 మీటర్లు, ఒక ఫౌల్ అటెంప్ట్, 6.12 మీటర్లు మరియు 7.58 మీటర్లు జంప్ చేసి టోర్నమెంట్‌ను అగ్రస్థానంలో ముగించాడు. పోలాండ్‌కు చెందిన పియోటర్ టార్కోవ్స్కి మరియు ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ మిత్రెవ్స్కి వరుసగా రెండు మరియు మూడవ స్థానాల్లో నిలిచారు. 2023లో ఆలస్యమైన హాంగ్‌జౌ ఆసియా క్రీడల తర్వాత శ్రీశంకర్ ఆడుతున్న తొలి అంతర్జాతీయ పోటీ పోర్చుగల్ మీట్. గత వారం, పూణేలో జరిగిన ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో శ్రీశంకర్ 8.05 మీటర్ల దూరం దూకి పోటీ లాంగ్ జంప్‌లోకి తిరిగి వచ్చాడు. గత ఏడాది ఏప్రిల్‌లో శిక్షణా సమయంలో శ్రీశంకర్ మోకాలిలోని పటెల్లార్ స్నాయువు పూర్తిగా చీలిపోయింది. దీని వల్ల అతను చాలా కాలం పాటు ఆటకు దూరంగా ఉన్నాడు. గాయం కారణంగా అతను 2024 పారిస్ ఒలింపిక్స్‌కు కూడా దూరమయ్యాడు. ఈ ఏడాది చివర్లో టోక్యోలో జరగనున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లతో, +6శ్రీశంకర్ రాబోయే మీట్‌లకు అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అతని వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన 8.41 మీటర్లు ఇప్పటికీ భారత అథ్లెటిక్స్ చరిత్రలో అత్యుత్తమ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచింది.

# కిలో వెండి రూ.1.15 లక్షలు!

**ముంబై, జూలై 20:** ఆర్నమెంట్ సెక్టార్‌లో పుత్తడికుండే ప్రయారిటీ ఎవర్‌గ్రీన్. కానీ.. ఇవాళారేపూ పసిడిమాతల్లి మధ్యతరగతికి దొరక్కుండా కొండెక్కి కూర్చుంది. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర బంగారం ధర 99 వేల 340 రూపాయలు. కొనబోతే కొరివిని తలపిస్తోంది. పర్వదినానికో కొనుక్కోవాలంటే వెండివైపే ఆశగా చూస్తున్నాడు సగటు కస్టమర్. కానీ.. ఆ వెండి కూడా అంత ఈజీగా దొరకనంటోంది. ఇప్పటికిప్పుడు వెండి కిలో అక్షరాలా లక్షా 15 వేల 136 రూపా



యలు. దేశీయ సానుకూల పరిస్థితుల కారణంగా లక్షా 14 వేల దగ్గర క్లోజైన వెండి.. తర్వాతి రోజు లక్షా పాతిక వేలను టచ్ చెయ్యడంతో బంగారమే బిత్తరచూపులు చూసింది. మళ్లీ దిగొచ్చి లక్షా పదహారు వేల దగ్గర నిలబడింది రజత మాయ. కానీ.. పెరుగుతున్న డిమాండ్‌తో పాటే ధరల్లో కూడా వెండి దూసుకుపోవడం ఖాయం. ఇదే దూకుడు కంటిన్యూ ఐతే, కిలో వెండి ధర లక్షా 40 వేల టచ్ చేసినా ఆశ్చర్యం లేదని, 2026 నాటికి కిలో వెండి రెండు లక్షలకు చేరుతుందని అంచనా కడుతోంది బులియన్ మార్కెట్. వెండి ధరలు ఈ స్థాయిలో పెరగడం చరిత్రలో ఇదే మొదటిసారి. గత ఏడాదితో పోల్చి చూస్తే వెండి ధర దాదాపు 30 నుంచి 40 శాతం పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి బంగారానికి దీటుగా వెండి ధరలు కూడా పైపైకే చూస్తున్నాయి. వెండికి ఆభరణాల మార్కెట్‌తో పాటు పారిశ్రామిక ఉత్పత్తిలో కూడా డిమాండెక్కువ. ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానల్స్, కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ లోనూ వెండిని వాడతారు. ఒక్క గ్రీన్ కార్ తయారవ్వాలంటే కనీసం 80 గ్రాములు వెండి కావాలి. మామూలు కారుకు 40 గ్రాముల సిల్వర్ అవసరం. పైగా వెండి ప్రొడక్షన్ తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణం. మొదట్లో వెండి మీద ఇన్వెస్ట్‌మెంట్ కోసం ఎగబడ్డారు. సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్గంలో డిజిటల్ పెట్టుబడులు కూడా వెల్లువెత్తాయి. వెండిని పెట్టుబడి మార్గంగా భావించని కొందరైతే ప్లాన్‌బీ వైపు చూస్తున్నారు. లాంగ్‌రన్‌లో లాభాలొస్తాయన్న గ్యారంటీ లేకపోవడంతో వెండివైపు చూడ్డం లేదు. అటు డొమెస్టిక్ యూజర్లు ఇంట్లో ఉండే పాత వెండిని బైటికి తీస్తున్నారు. వెండి చెంబులు, గిన్నెలు, కంచాలు, పూజా సామాగ్రి.. దేన్నీ ఉపేక్షించడం లేదు. 80 శాతం ధర వచ్చినా చాలంటూ తెగనమ్ముకోడానికి సిద్ధమోతున్నారుకన్జ్యూమర్లు. మరీముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి పాత వెండి అమ్మకం చక్కటి ఆప్షన్ అవుతోంది. గుర్తింపు పొందిన జువెలరీ షాపుల్లో అమ్మడానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.

# పసిడి 6 నెలల్లో 26% జంప్

**ముంబై, జూలై 20:** ఈ యేడాది మొదటి అర్ధభాగంలో బంగారంపై పెట్టు బడి పెట్టిన వారు హ్యాపీగా ఉండి ఉంటారు. ఎందుకంటే ఈ ఆరు నెలల్లో బంగారం ధర 26శాతం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ గత సంవత్సరంలో 40 కొత్త రికార్డులను బద్దలు కొట్టిన తర్వాత మొదటి ఆరు నెలల్లో 26 కొత్త ఆల్-టైమ్ గరిష్టాలను నమోదు చేసింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజిసి) ప్రకారం, బలహీన మైన యుఎస్ డాలర్ల, రేంజ్‌బౌండ్ రేట్లు, అత్యంత అనిశ్చిత భౌగోళిక -ఆర్థిక వాతావరణం కలయిక బల మైన పెట్టుబడి డిమాండ్‌కు దారి తీసింది.'ఆర్థికవేత్తలు, మార్కెట్ భాగ స్వాములు తమ స్థూల అంచనాలలో సరైనవారైతే, బంగారం ధర ఇంకొంచెం పెరుగుతుందని మా విశ్లేషణ సూచి స్తుంది. రెండవ అర్ధభాగంలో అద నంగా 0-5శాతం పెరుగుతుంది' అని డబ్ల్యూజిసి ఒక నివేదికలో తెలి పింది. ఆర్థిక పరిస్థితులు క్షీణించి, ద్రవ్యో ల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక ఆర్థిక ఉద్రికత్తలు తీవ్ర తరం అయితే బంగారానికి డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుత ధరకు 10-15 శాతం పెరుగుతుంది. మరోవైపు విస్తృతమైన, స్థిరమైన సంఘర్షణ పరిష్కారం-ప్రస్తుత వాతావరణం లో అసంభవంగా కనిపించేది-బంగారం ఈ సంవత్సరం లాభాలలో 12-17 శాతం తిరిగి ఇస్తుంది అని నివేదిక తెలిపింది. నిపుణులు పోర్ట్ ఫోలియోలో వెండితోపాటు బంగారంపై కొద్ది భాగాన్ని మాత్రమే కేటాయించాలని సిఫార్సు చేస్తున్నారు. లిస్టెడ్ ఎస్‌జిబి లు, 2015 నుంచి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 67 సావరిన్ గోల్డ్ బాండ్స్ ట్రాన్చెస్‌లను ప్రారంభిం చింది. 14.7కోట్ల యూనిట్లను జారీచేసింది. అవి బిఎస్ఇ, ఎన్ఎస్ఇనగదు విభాగంలో లిస్ట్‌అయ్యాయి. రిటైల్ పెట్టుబడిదారులు వాటిని డీమ్యాట్ ఖాతాల ద్వారా కొను గోలు చేయవచ్చు. విక్రయించవచ్చు. సావరిన్ గోల్డ్ బాండ్లు అనువైనవి కానీ కొత్త బాండ్లు జారీ కావడం లేదు. ఎస్‌జిబిలు అనేవి ఎనిమిది సంవ త్సరాల సాధనాలు, ఇవి ఐదు సంవత్సరాల లాక్-ఇక్ కాలం కలిగి ఉంటాయి. అవి స్టాక్ ఎక్ఛేంజీలలో జాబితా చేయబడినప్ప టికీ, చాలా వరకు తక్కువగా వర్తకం చేయ బడతాయి. అయితే ఆర్‌బిఐ ఐదవ, ఆరవ, ఏడవ సంవత్సరాల ముగింపులో బైబ్యాక్ సౌకర్యాన్ని అందిస్తుంది.



# ఇప్పుడు 9 క్యారెట్ల బంగారంపై కూడా హాల్‌మార్క్..

**ముంబై, జూలై 20:** బంగానికి మన దేశంలో మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తుం టారు. అయితే బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే ముందు హాల్‌మార్క్‌ను గమనించడం తప్పనిసరి. ఇప్పుడు 9 క్యారెట్ల బంగారం కూడా హాల్‌మార్కింగ్ పరిధిలోకి వచ్చింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) జులై 2025నుంచి తప్పనిసరి హాల్‌మార్కింగ్ జాబితాలో 9 క్యారెట్లు అంటే 375 పాయింట్ల చక్కని బంగారాన్ని చేర్చింది. ఇది వినియోగ దారులకు మరింత పారదర్శకతను ఇస్తుంది. చౌకైన ఎంపిక లలో కూడా నాణ్యతకు హామీ ఇస్తుంది.



ఇప్పటి వరకు 24కెఎఫ్, 24కెఎస్, 23కె, 22కె, 18కె, 14కె గ్రేడ్‌ల వరకు బంగారంపై హాల్‌మార్కింగ్ వర్తించేది. బిఐఎస్ సవరణ తర్వాత ఈ జాబితాలో 9కె కూడా చేర్చింది. 9 క్యారెట్ల హాల్‌మార్కింగ్ నిర్ణయం వినియోగదారులకు చౌకగా, అధునాతన డిజైన్‌లను అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇది వజ్రం, రత్నాల ఆభరణాలను మరింత సరసమైనదిగా చేస్తుంది. భారతదేశ ఎగుమతులను కూడా పెంచు తుంది. బంగారు గడియారాలు, పెన్నులు ఇకపై కళాఖండాలు వర్గంలోకి రావని బిఐఎస్ సవరణ స్పష్టం చేస్తుంది. అదే సమయంలో 24కెఎఫ్ లేదా 24కెఎస్ బంగారు నాణేలను మింట్, రిఫైనరీ నుంచి మాత్రమే జారీ చేయవచ్చు.

# వాణిజ్యం

# సేవింగ్స్ అకౌంట్‌కి ఎఫ్‌డి లింక్ చేస్తే అధిక వడ్డీ..

**న్యూఢిల్లీ, జూన్ 20:** కొన్ని బ్యాంకులు అందుబాటులోకి తెచ్చిన ఆ ఫీచర్ వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. మన సేవింగ్ అకౌంట్‌లోని మిగులు డబ్బును అలా వదిలేయటం వల్ల ఎలాంటి వడ్డీ రాదు. అలాగని ఎఫ్‌డి చేద్దామా అంటే, ఎప్పుడు ఏ అవసరం పడుతుందో తెలీదు. తీరా ఎఫ్‌డి చేశాక, ఏదైనా ఎమర్జెన్సీ వస్తే.. ఎఫ్‌డి రద్దు చేయాలి. దీనివల్ల వడ్డీ నష్టపోతున్నామనే బాధ తప్పదు. అందుకే.. సేవింగ్ అకౌంట్‌ను ఎఫ్‌డితో అనుసంధానం చేస్తూ.. ఆర్బీఐ.. స్వీప్ ఇన్ ఎఫ్‌డి అనే ఆప్షన్‌ను అంది స్తోంది. దీనివల్ల సాధారణ పొదుపు ఖాతాతో పోలిస్తే మీకు మెరుగైన వడ్డీ రావటమే గాక.. అత్యవసర అవసరాలకు అవసరమైన డబ్బును సేవింగ్ అకౌంట్ లోకి మళ్లించుకుని వాడుకోవచ్చు. సేవింగ్స్ ఖాతా ఉన్న బ్యాంకు బ్రాంచ్ లోనే స్వీప్‌ఇన్ ఎఫ్‌డిని చేసుకోవచ్చు. స్వీప్‌ఇన్ ఎఫ్‌డి కాలపరిమితి ఒక సంవత్సరం నుండి 5 ఆర్థిక సంవత్సరాల వరకు ఉంటుంది. సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ మీద వచ్చే దాని కంటే ఎక్కువ వడ్డీ రేటు వస్తుంది. మీ డిపాజిట్లు గడువు ముగిసినప్పుడు, బ్యాంక్ ఆటోమెటిక్‌గా అసలు మొత్తాన్ని, పెరిగిన వడ్డీని మీకు అందిస్తుంది. మీకు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే, మీరు ఈ ఎఫ్‌డి నుంచి డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు, తర్వాత దాన్ని తిరిగి ఫిల్ చేయవచ్చు. నిర్ణీత గడువులోగా ఆ డబ్బును తిరిగి డిపాజిట్ చేయాలి. దీనివల్ల మీకు ఎలాంటి ఫైన్ పడదు. ఉదాహరణకి మీరు మీ సేవింగ్ అకౌంట్‌లో ఇప్పుడు ఒక లక్షరూపాయలున్నాయి. అయితే, మీ నెల వారీ ఖర్చుకు రూ.50 వేలుంటే చాలు అనుకుంటే.. ఆ మిగిలిన 50 వేలు స్వీప్‌ఇన్ ఎఫ్‌డిలో మార్చుకోవచ్చు. ఇప్పుడు.. సేవింగ్ ఖాతాలోని 50 వేల మీద



మీకు 2.5 శాతం నుంచి 2.75 శాతం వడ్డీ, స్వీప్‌ఇన్ ఎఫ్‌డిలోని 50 వేల మీద 5.5 శాతం నుంచి 7.75 శాతం వరకు వడ్డీ లభిస్తుంది. ఒకవేళ.. మీరు ఏదైనా అవసరమై.. సేవింగ్ ఖాతాలోని 50 వేలలో ఓ 30 వేలు తీసి వాడుకున్నారని అనుకుందాం. అప్పుడు.. ఆటోమేటిక్‌గా మీ స్వీప్‌ఇన్ ఎఫ్‌డిలో నుంచి రూ. 20 వేలు సేవింగ్‌లోకి మారతాయి. దీనివల్ల మీ కుటుంబ అవసరాలకి తగిన మినిమం ఎమోంట్ సేవింగ్స్‌లో రెడీ గా ఉంటుంది. ఒకవేళ.. ఏదైనా ఆదాయం వచ్చి.. మీరు బ్యాంకులో మరో 50 వేలు డిపాజిట్ చేస్తే.. వెంటనే ఆటోమేటిక్‌గా మీ సేవింగ్స్ నుంచి రూ. 50వేలకు పైన ఉన్న మొత్తమంతా స్వీప్‌ఇన్ ఎఫ్‌డిలోకి వెళ్లి ఎక్కువ వడ్డీ వస్తుంది.

# రియాల్టీ మార్కెట్‌పై కెకెఆర్ నజర్

**న్యూఢిల్లీ, జూలై 20:** గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ కెకెఆర్ అండ్ కో ఇంక్ భారతదేశ రియల్ ఎస్టేట్ రంగంపై దృష్టిసారించింది. అభివృద్ధి చెందుతున్న ఈ మార్కెట్లో భారత్‌ను వ్యూహాత్మక పెట్టుబడికి గమ్యస్థానంగా గుర్తించినట్లు కెకెఆర్ తెలిపింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న స్థిరాస్తి రంగంలో పెరుగుతున్న ఆసక్తిని ఇది హైలైట్ చేస్తుంది. ప్రస్తుత అస్థిరతల మధ్య కూడా దేశ ఆర్థిక అభివృద్ధి, విధానాలు, వినియోగదారుల ఆసక్తి మెరుగ్గా ఉందని ఎత్తిచూపుతూ, ఎమర్జింగ్ మార్కెట్లలో భారత్ వ్యూహాత్మకంగా నిలుస్తుందని సంస్థ పేర్కొంది. రూపాయిలో స్వల్ప క్షీణతను కెకెఆర్ అంచనా వేసినప్పటికీ, దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపింది. మార్చి 2025 నాటికి ప్రపంచ వ్యాప్తంగా కెకెఆర్ 664 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను నిర్వహిస్తోంది. రియాల్టీ పరంగా చైనాలో కల్లోల పరిస్థితులున్నాయని, యూరప్‌లోని కొన్ని ప్రాంతాల్లో స్తబ్దత నెలకొందని కంపెనీ చెప్పింది. భారత్‌లో పరిస్థితులు అందు కు భిన్నంగా ఉన్నాయని తెలిపింది. భారత దేశం, జపాన్, ఆగ్నేయాసియాతో సహా ఆసియా రియల్ ఎస్టేట్ మార్కెట్లలో అభివృద్ధికి అవకాశాలను చూస్తున్నామని కెకెఆర్ తాజా సమీక్షలో పేర్కొంది. నిర్మాణాత్మక వృద్ధి, మార్కెట్ ఒడుదు దుకులు కలిసే ఆసియా రియల్ ఎస్టేట్‌ను అధిక రాబడికి అవకాశంగా చూస్తున్నట్లు తెలిపింది. ఇ-కామర్స్ వృద్ధి, డేటా సెంటర్ల విస్తరణ, సప్లై చెయిన్ ఆధునీకరణ వంటి విస్తృత అంశాలకు అనుగుణంగా లాజిస్టిక్స్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను భారత్‌లో ఆకర్షణీయ విభాగాలుగా గుర్తించినట్లు కూడా పేర్కొంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.